సాహితి గత వారం... పుస్తకాలపై విమర్శలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
4-11-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 276 పేజీలు: 14 వెల: 6.50

**వయనాడ్ ప్రజల్లో పోరాట పటిమ ఎక్కువ : ప్రియాంక**

**ఇరాన్‌పై చర్యకు అమెరికా భారీ యుద్ధ విమానాలు**


5లో

# ఆధార్, రేషన్‌కార్డు ఉంటేనే ఉచిత గ్యాస్

## రెండు మూడు కనెక్షన్లు ఉన్నా రాయితీ ఒక్కదానికే

### కనెక్షన్లకు, కార్డుల మధ్య పొంతన లేదు: సిఎం చంద్రబాబు

### కెవైసి తప్పనిసరి అంటున్న డీలర్లు



**విజయవాడ నవంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** అర్హులైన ప్రతి లబ్దిదారు కుటుంబానికి దీపం 2.0 కింద ఉచిత సిలిండర్ అందచేస్తామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.ఇప్పటికే పథకాన్ని ప్రారంభించామన్నారు.ఈ పథకానికి ఆధార్, రేషన్ కార్డు తప్పనిసరి అన్నారు.ఈ దిశలో లబ్దిదారులకు అవగాహన కలిగిస్తున్నట్లు వివరించారు.ఒక క్రమ పద్ధతిలో గత నెలలో బుకింగ్ ప్రారంభించామన్నారు.గత నెల 31వ తేదీనుంచి సిలిండర్లా అందించే ప్రక్రియను ప్రారంభించారు.ప్రతి నాలుగు నెలలకు ఒక పర్యాయం ఒకటి చొప్పున గ్యాస్ సిలెండర్లు ఇస్తామన్నారు.ఇందుకు సంబంధించి 'ఎక్స్' వేదికగా సిఎం చంద్రబాబు కీలక సమాచారం అందించారు. దీపం- పథకానికి సంబంధించి సంబంధిత అధికారులు ప్రజలకు అవగాహన కలిగిస్తున్నారన్నారు. ఈపథకానికి తాము అర్హత,.అనర్హతకు సంబంధించి అనుమానాలు నివృత్తి చేస్తున్నారనారు, రాష్ట్రంలోని మొత్తం రేషన్ కార్డులతో పోలిస్తే అర్హుల సంఖ్య తక్కువగా ఉంది. ఆధార్, రేషన్ కార్డు, గ్యాస్ కనెక్షన్ అధారంగా రాయితీ వర్తింపజేస్తున్నామని వాటి వివరాలు లేకపోవడంతోనే అర్హుల సంఖ్య తగ్గిందని అధికారులు వివరిస్తున్నారు. రాష్ట్రంలో 1.54 కోట్ల గృహ వినియోగ వంటగ్యాస్ కనెక్షన్లు ఉంటే. తాత్కాలిక అంచనా ప్రకారం ఉచిత సిలిండర్‌కు 1.08 కోట్ల కనెక్షన్లు అర్హత పొందాయి. కానీ, రేషన్ కార్డులు 1.48 కోట్లు ఉన్నాయి. కొంత మందికి గ్యాస్ కనెక్షన్ రేషన్ కార్డులున్నా ఆధార్ ఇవ్వకపోవడంతో అర్హత పొందలేకపోయారు. వీరంతా ఆధార్ అనుసంధానించుకుంటే దీపం 2.0 పథక అర్హుల సంఖ్య పెరుగుతుంది. వంటగ్యాస్ రాయితీ పొందాలంటే రేషన్ కార్డు ఆధార్ గ్యాస్ కనెక్షన్ తప్పనిసరి. కుటుంబ సభ్యులలో ఎవరి పేరుమీద కనెక్షన్ ఉందో ఆ వ్యక్తి పేరు రేషన్ కార్డులో ఉంటే రాయితీ వస్తుంది. భార్య పేరుతో రేషన్ కార్డు భర్తపేరుతో గ్యాస్ కనెక్షన్ ఉన్నా అర్హులే. ఒక రేషన్ కార్డులోని సభ్యుల పేర్లతో రెండు/మూడు కనెక్షన్లున్నా రాయితీ ఒక్క కనెక్షన్‌కే వర్తిస్తుంది. టిడిపఇఇ హయాంలో ఇచ్చిన దీపం కనెక్షన్లకూ దీపం 2.0పథకం వర్తిస్తుంది. గ్యాస్ రాయితీ జమకావాలంటే ఈ కెవైసి పూర్తి చేసుకోవాలి. సిలిండర్ అందాక 48 గంటల్లో ఇంధన సంస్థలే రాయితీ సొమ్మును లబ్దిదారుల ఖాతాలో జమ చేస్తాయి. సమస్యలుంటే 1967 నంబరుకు ఫోన్ చేయొచ్చు. గ్రామ/వార్డు సచివా లయాల్లో తహసీల్దారు కార్యాలయాల్లో పౌర సరఫరాల అధికారుల్ని సంప్రదించవచ్చు. వంట గ్యాస్ రాయితీ పొందేందుకు కెవైసి తప్పనిసరి అని ఇంధన సంస్థల డీలర్లు స్పష్టం చేస్తున్నారు. దీంతో లబ్దిదారులు పెద్దఎత్తున గ్యాస్ డీలర్ల వద్దకు వెళ్తుండటంతో రద్దీ తలెత్తుతోంది. ప్రభుత్వం దీనిపై దృష్టి సారించాలి. గతంలో గ్యాస్ సిలిండర్ డెలివరీ సమయంలో ఈ కెవైసి తీసుకోవాలనే ప్రతిపాదన వచ్చింది. తర్వాత దాన్ని అమలు చేయలేదు. ఇప్పటికైనా ఆ విధానం అమలయ్యేలా చూడాలి. గ్రామ/వార్డు సచివాలయ సిబ్బందితో అయినా ఈ కెవైసి తీసుకోవాలి.



### ముహూర్తం సమీపిస్తున్నవేళ

# మొగ్గు హ్యారిస్‌కే!

### అమెరికాలో ట్రంప్, హ్యారిస్ పోటాపోటీ

**వాషింగ్టన్, నవంబరు 3:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోలింగ్‌కు తేదీ సమీపిస్తున్నకొద్దీ అటు రిపబ్లికన్లు, ఇటు డెమొక్రాట్లలోప్రచారం హోరాహోరీ సాగుతోంది. రెండుసార్లు హత్యాయత్నంతో ట్రంప్‌కు సానుభూతి పెరిగిందని భావించినా ఆయన చేసిన వివాదాస్పద ప్రకటనలు కొంత ఆయనకు అవరోధం అయ్యాయి. పైగా డెమొక్రాట్లనుంచి రెండోసారి పోటీనుంచి బైడెన్ తనంతతాను తప్పుకుని ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్‌ను ఎండార్స్ చేసినప్పటినుంచీ కూడా ట్రంప్‌కు ప్రచారంలోను, >>2



ఆదివారం చిన్నారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న హోంమంత్రి అనిత

### చిన్నారిపై హత్యాచారం

# అత్యంత బాధాకరం

### హత్యాచారానికి గురైన పాప తల్లిదండ్రులకు రూ. 10 లక్షల పరిహారం చెక్కు అందించిన హోంమంత్రి అనిత

**వడమాలపేట, నవంబరు 3 ప్రభాతవార్త:** చిన్నారిపై జరిగిన సంఘటన దురదృష్టకరమని బాధిత తల్లి దండ్రులను క్షమాపణ అడిగానని హోంమంత్రిగా వంగలపూడి అనిత పేర్కొన్నారు. ఆదివారం వడమాలపేట మండలం ఏఎం పురం ఎస్టీ కాలనీకి వెళ్లి చిన్నారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా చిన్నారి తల్లిదండ్రులకు రూ.10 లక్షలు చెక్కును అందజేశారు. జరిగిన సంఘటన దురదృష్టకరమని బిడ్డను తీసుకురాలేకపోయినా మీ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. హంతకుడికి కచ్చితంగా రెండు, మూడు నెలలలోనే శిక్ష పడుతుందని ధైర్యం చెప్పారు. పది వరకు చదువుకున్న పాప తండ్రి మధు ఏదైనా చిన్నఉద్యోగం ఇప్పించామనికోరగా ఎంపీ డి.ప్రసాద రావు హామీ ఇచ్చారు. అలాగే ఎస్టీ కాలనీ ఇల్లు మంజూరు చేయిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం హోంమంత్రి మీడియాతో మట్లాడుతూ ముఖ్యమంత్రి ఇలాంటి హత్యాచారాలపై ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. గత ప్రభుత్వంలో అనేక హత్యా >>2

### ఇరిగేషన్.. ఇండస్ట్రీ

# ఇదే మా నినాదం

- భోగాపురం-మూలపేట మధ్య కోస్టల్ కారిడార్
- జిల్లాలో టైటానియం కాంప్లెక్స్ ఏర్పాటుకు సన్నాహాలు
- వలసల నివారణే లక్ష్యం
- కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు



ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**శ్రీకాకుళం, నవంబరు 3 ప్రభాతవార్త:** వలసలను నివారించడమే ధ్యేయంగా శ్రీకాకుళం జిల్లా సమగ్రాభివృద్ధికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు స్పష్టం చేశారు. భోగాపురం ఎయిర్‌పోర్టు, మూలపేట పోర్టులను అనుసంధానిస్తూ కోస్టల్ కారిడార్ నిర్మాణానికి డిపిఆర్‌లు రూపొందిస్తున్నామని అన్నారు. తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇరిగేషన్, ఇండస్ట్రీ ఈ రెండు మా ప్రాధాన్యతలని అన్నారు. జిల్లాలో నాలుగు ప్రధాన నదులున్నాయని వీటిపై గడచిన ఐదేళ్లలో ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని అన్నారు.

వంశధార ఫేజ్ 2, స్టేజ్ 2 పనులను జూన్ 2025 నాటికి పూర్తి చేయడమే లక్ష్యమని అన్నారు. పలాస మండలంలో కేదారిపురం వద్ద మూడు కిలోమీటర్ల పైపులైన్ వేసి పలాస కాశీబుగ్గ జంట పట్టణాలకు మంచినీటి అందిస్తామని, బాహుదానిపై పలు కీలక పనులు కోసం రూ.30 కోట్లు అవసరమని, ఈదుపురంలో ఎత్తిపోతల పథకం, 11 ఓపెన్ హెడ్ ఛానెళ్లు, పైడిగాం ప్రాజెక్ట్ అభివృద్ధికి ఈ నిధులు వెచ్చిస్తామని అన్నారు. మూలపోర్టు సమీపంలో పదివేల ఎకరాల ల్యాండ్ బ్యాంక్ ఉందని, 20 వేల కోట్ల టర్నోవర్ జరిగేలా బీచ్ సాండ్ ప్రాజెక్టులు అభివృద్ధి చేస్తామని అన్నారు. ఇసుక నుంచి ముఖ్య ఖనిజాలను వేరుచేసే టైటానియం కాంప్లెక్స్‌ను ఇక్కడ స్థాపిస్తామని అన్నారు. మూలపేట సమీపంలో ఎయిర్‌పోర్టు నిర్మాణానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. నరసన్నపేట జమ్ముజంక్షన్‌నుంచి ఇచ్ఛాపురంవరకు జాతీయ రహదా >>2



### 11 నుంచి

# అసెంబ్లీ

### అదే రోజున బడ్జెట్

**విజయవాడ నవంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 11 నుంచి ప్రారంభం కానున్నాయి. అదే రోజు ఉదయం 10 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టనుంది. ఇప్పటివరకూ ఉన్న ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఈ నెలాఖరులతో ముగియనుంది. ఈ నేపథ్యంలో పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు.

కనీసం పదిరోజుల పాటు సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. బడ్జెట్‌తో పాటు ఇతర బిల్లులను సభ ముందుకు తీసుకురానుంది. ఇప్పటికే అసెంబ్లీలో చర్చించే అనేకంశాలు,బిల్లులకు సంబంధించి మంత్రి మండలి ఆమోదం తెలిపింది. అసెంబ్లీ సమావేశాలకు ముందు ఈ నెల8న మంత్రి మండలి సమావేశమయ్యే అవకాశం ఉంది.

### అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్ భూసేకరణకు

# కన్సల్టెన్సీ

**విజయవాడ నవంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూసేకరణ రూపొందించే కీలక బాధ్యతను సీఆర్డీయే ఫైనాన్షియల్ కన్సల్టెంట్‌కి అప్పగించనున్నట్లు ఆ సంస్థ అధివర్గాల సమాచారం ఆసక్తిగల సంస్థల నుంచి బిడ్‌లు ఆహ్వానిస్తూ శనివారం నోటిఫికేషన్ జారీచేసింది. బిడ్‌ల దాఖలుకు ఈ నెల 28 వరకు గడువు వచ్చింది. 2018లో నోటిపై చేసిన ఎలైన్‌మెంట్ ప్రకారం ఐర్ఆర్ నిర్మాణానికి అవసరమైన భూమి కోసం భూసేకరణ విధానాల్లో దేన్ని అనుసరిస్తే మంచిదన్న విషయాన్ని కన్సల్టెన్సీ >>2

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### - మంత్రి జనార్ధన్‌రెడ్డి

**రాయచోటి, నవంబరు 3, ప్రభాతవార్త:** అన్నమయ్య జిల్లా రాయచోటి కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ఆదివారం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆధ్వర్యంలో రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖామంత్రి మరియు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి అధ్యక్షతన ప్రారంభమైన జిల్లా అభివృద్ధి సమీక్షా కమిటటీ సమావేశంలో ఆయన ప్రసంగించారు. రెవెన్యూ, పిజిఆర్ఎస్, సామాజిక పింఛన్లు, పౌరసరఫరాలు, దీపం-2, అన్నా క్యాంటీన్లు, ఉచిత ఇసుక విధానం అమలు, రోడ్లు భవనాలు, రవాణా, వ్యవసాయ అనుబంధ శాఖలు, వైద్య ఆరోగ్యం, ఎడ్యుకేషన్, పంచాయతీరాజ్, ఎంజిఎన్ ఆర్ఇజిఎస్, ఆర్‌డబ్ల్యూఎస్, స్కిల్ డెవలప్‌మెంట్, గ్రామ వార్డు సచివాలయాలు, సంక్షేమం తదితర అంశాలపై చర్చించారు. సిఎం నారా చంద్రబాబు నాయుడు అన్నమయ్య జిల్లాకు నన్ను ఇన్‌ఛార్జి మంత్రిగా నియమించడం జరిగింది. అన్నమయ్య జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 4 స్థానాల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధించి అధికారాన్ని కైవసం చేసుకోవడంలో అన్నమయ్య జిల్లా >>2

### ద్రవిడ వర్సిటీ ఔట్‌సోర్స్ ఉద్యోగుల

# భవిష్యత్తు డోలాయమానం!

### అనుమతులు పొందిన పోస్టుల కంటే అధికంగా ఉద్యోగులు

### కాంగ్రెస్..వైకాపా పాలనలో ఇష్టారాజ్యంగా ఉద్యోగాల కల్పన!

### ప్రభుత్వానికి నివేదిక అందించనున్న విచారణ కమిటీ

### ప్రభుత్వం పైనే ఉద్యోగుల ఆశలు!



**కుప్పం, నవంబరు 3 ప్రభాతవార్త:** ద్రవిడ భాషలు, సంస్కృతి పరిరక్షణ కోసం ఏర్పాటైన ద్రవిడ విశ్వవిద్యాలయంలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వంపై పూర్తి నమ్మకాన్ని పెట్టుకున్నారు. 27 సంవత్సరాల చరిత్ర గల ద్రవిడ వర్సిటీలో గత కొన్నేళ్లుగా ఔట్ సోర్సింగ్ విధానంలో చిత్తూరుకు చెందిన గౌసియా ఏజెన్సీ కింద 254మంది పనిచేస్తున్నారు. వీరిలో పలువురు అటెండర్లు, వాచ్‌మెన్లు, గార్డెనర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, సెక్యూరిటీ గార్డులుగా ఉన్నారు. ప్రస్తుతం సుమారు 15-16 ఏళ్లగా పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగులు కూడా ఉన్నారు. 2004-14 మధ్యకాలంలో కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రంలో అధికారంలో వచ్చింది.

ఆ పదేళ్ల కాలంలో వర్సిటీలో అప్పటి నేతల పలుకుబడులు ఉపయోగించి అత్యధిక సంఖ్యలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ద్రవిడ వర్సిటీలో చేరిపోయారు. ఒదశలో ద్రవిడ వర్సిటీలో విద్యార్థులు తక్కువ, ఉద్యోగులు ఎక్కువగా ఉన్నారనే చర్చ సైతం జరిగింది. అప్పట్లో ద్రవిడ వర్సిటీకి దూర విద్యా విధానం (డిస్టెన్స్ ఎడ్యుకేషన్) కాసుల పంట కురిపించేది. ఈ నేపథ్యంలో దూర విద్య విభాగంకు వచ్చిన నిధులతోనే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు చెల్లిస్తూ వచ్చేవారు. ద్రవిడ వర్సిటీ దూరవిద్యా విధానంలో చేపట్టిన పిహెచ్‌డి ప్రవేశాలు, పట్టాల ప్రదానం గతంలో వర్సిటీ ప్రతిష్టను దేశవ్యాప్తంగా దిగజార్చాయి. ద్రవిడ వర్సిటీ సర్టిఫికెట్లు అంటేనే పలు రాష్ట్రాల్లో అప్పట్లో ప్రవేశాలు లభించడం కష్టంగా మారింది. ఈ నేపథ్యంలో దూరవిద్య విధానంలో ప్రవేశాలు తగ్గడంతో ఆదాయం కూడా గణనీయంగా తగ్గిపోయింది. తదనంతరం అధికారంలో వచ్చిన తెలుగుదేశం పార్టీ హయాంలో కూడా >>2

### నిర్బంధ సెలవుపై

# గనుల అధికారులు!

**విజయవాడ నవంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** గనుల శాఖలో పలువురు అధికారులను సెలవుపై పంపే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది.ఆ దిశలో ఉత్తర్వులు సిద్ధమవుతున్నాయి, గత ప్రభుత్వ హయంలో ఏకపక్షంగా వ్యవహరించారనే ఆరోపణలు పలువురు అధికారులపై తలెత్తాయి. వారి కొందరిపై ఇప్పటికే ప్రభుత్వం శాఖాపరంగా చర్యలు తీసుకుంది.కొందరు అధికారులు కేసులను ఎదుర్కొంటున్నారు. 12 మంది అధికారులను గత వారం సెలవులోపంపారు. ఇదే కోవలో మరి కొంత మంది అధికారులపై చర్యలు తీసుకునే దిశలో తాజాగా మరో జాబితాను సిద్ధం చేసినట్లు కీలక సమాచారం. వీరంతా గత ప్రభుత్వంలో ఆనాటి అధికార పార్టీ నేతలతో అత్యంత >>2

# ఇసుక అక్రమ రవాణాపై కొరడా

### మాఫియా వెనుక ఎవరున్నా చర్యలు: అధికారులకు సిఎం కీలక ఆదేశాలు

**విజయవాడ నవంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** ఇసుక పాలసీని ఓ ప్రహసనంగా మార్చే దిశలో వ్యవహరిస్తున్న కొందరు నాయకులు, ప్రజా ప్రతినిధులు తమ వైఖరిని మార్చు కోవాలని సిఎం నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు.ఇసుక లభ్యత అధికంగా ఉండే ఎన్టీఆర్ జిల్లాలో ప్రభుత్వ విధానాలను పరిహాసం చేసే దిశలో కొందరు ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు వైఖరి ఉందని ఆయన మండిపడ్డారు. ఆయన ఆ మేరకు ఇసుక మాఫియాను ప్రోత్సహిస్తున్నట్లు అభియోగాలు ఎదుర్కొంటున్న టిడిపి నేతలను,వారికి అండగా నిలుస్తున్నారనే విమర్శలున్న ప్రజా ప్రతినిధులను నేరుగా హెచ్చరించినట్లు కీలక సమాచారం.ఇసుక విధానంలో ఏపీలో నూతన ప్రభుత్వం పూర్తి మార్పులు చేసింది.సినరేజీలేకుండా ఇసుకను ప్రభుత్వం అందిస్తోంది.తవ్వకాలకు సంబంధించి వాహనాలు ఇతర అంశాల్లో కొన్ని మార్గదర్శకాలను విధించింది.అయితే ఇందుకు భిన్నంగా ఇసుక తవ్వకాలు, అక్రమ రవాణా జరుగుతుంది.

ఈ వ్యవహారంపై అధికార పార్టీ నేతలపై వస్తున్న విమర్శలు నేపథ్యంలో సిఎం చంద్రబాబు ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటుచేసి, వారిని హెచ్చరించారు. అటువంటి వారిపై చర్యలుంటాయని స్పష్టం చేసారు.ఇసుక అక్రమ నిల్వలు.రవాణాకు పాల్పడే వారెవ్వరైనా చర్యలు తీసుకోవాలని,వారిపై కేసులు నమోదు చేయాలని సంబంధిత అధికార యంత్రాంగాన్ని హెచ్చరించారు.ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ జిల్లాలో ఇసుక అక్రమ రవాణాపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేసారు.ఆయన ఆదేశాలను అనుసరించి ఎపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనాలు అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. అక్రమంగా ఇసుక నిల్వ ఉంచిన రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు చేపట్టాలని పోలీసులకు జారీ చేసిన ఆదేశాల్లో స్పష్టం చేసారు. ఈ క్రమంలో టెక్నాలజీ సాయంతో పటిష్టమైన నిఘా పెట్టాలని ఆదేశించింది.

అనధికారిక ఇసుక డంప్‌లను నిల్వ ఉంచిన, అక్రమంగా తరలించిన వారిపై కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలను సిపి రాజశేఖర్ బాబు ఆదేశించారు. మైలవరం, నందిగామ, జగ్గయ్యపేటలో ఇసుక మాఫియా ఆగడాలపై వరుస ఫిర్యాదుల నేప థ్యంలో సిపి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశారు. ఇసుక అక్రమ రవాణా అడ్డుకొనేందుకు టాస్క్ ఫోర్స్, లా అండ్ ఆర్డర్ పోలీసులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. ఇసుక రవాణాచేసే టిప్పర్లకు ఉన్న జీపీఎస్‌లను కమాండ్ కంట్రోల్‌కు అనుసం ధానం చేసి పర్యవేక్షణ చేయాలని అధికారులకు సీపీ ఆదేశాలు జారీ చేశారు. సీఎం చంద్రబాబు ఇసుక అక్రమ రవాణా అంశానికి సంబంధించి కొందరు శాసనసభ్యులకు,ఒక మంత్రికి ఇసుక వ్యవహారాల్లో తలదూరుస్తున్న వారిని దూరంగా పెట్టాలని నేరుగా ఆదేశించినట్లు సమాచారం.



ఆదివారం వయనాడ్‌లో నిర్వహించిన బహిరంగ సభకు హాజరైన ప్రియాంక గాంధీ

## దాతలను మరింత ప్రోత్సహించేందుకు

# టిటిడి కార్యాచరణ!

## అన్ని ట్రస్ట్‌లు, పథకాలకు విరాళాల సేకరణ

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రపంచ ప్రసిద్ధి గాంచిన హిందూ ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం దాతలను ప్రోత్సహించే దిశగా కార్యాచరణ సిద్ధంచేస్తున్నట్లు తెలుస్తోంది. భక్తులకు సేవలందించడమేగాక ప్రజలకు అవసరమైన వైద్యం, విద్య పరంగా మెరుగైన సేవలందించేందుకు టిటిడి ఇప్పటికే పలు రకాల ట్రస్టులు, పథకాలను దాతల విరాళాలతోనే నిర్వహిస్తున్నారు. ఇందుకోసం తిరుమల తిరుపతి దేవస్థానం అమలుచేస్తున్న పలు రకాల ట్రస్టులు, పథకాలను దాతల విరాళాలతోనే నిర్వహిస్తున్నారు.

ఎస్వీఅన్నప్రసాదం, ఎస్వీ ప్రాణదానం, విద్యా దానం, గోసంరక్షణట్రస్ట్, వేదపరిరక్షణ ట్రస్ట్, ఎస్వీ సర్వశ్రేయట్రస్ట్, బాలాజీ ఆరోగ్యవర ప్రసాదిని ట్రస్ట్, కాటేజీ దాతల పథకం వంటి అనేక రకాల పథకాలు టిటిడి నిర్వహిస్తోంది. ఈ విభాగాలన్నిటికీ ఒక డిప్యూటీ ఇఒను నియమించి పర్యవేక్షిస్తోంది. వీటిల్లో ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు ఇప్పటికే దేశవిదేశాల్లోని కోటీశ్వరులైన, ధనవంతులైన భక్తులు దాదాపు వేలకోట్లరూపాయలు విరాళంగా ఇచ్చారు. ప్రాణదానం ట్రస్టుకు విరాళాలు అందుతున్నాయి. ఇదివరకు టిటిడి దాతల నుంచి నగదు రూపంలో (డిడిలు, చెక్కులరూపంలో)మాత్రమే విరాళాలు సేకరిస్తోంది. ఇలా పెద్దమొత్తంలో విరాళాలిచ్చిన దాతలకు టిటిడి పలు రకాల ప్రయోజనాలను కల్పిస్తోంది. తిరుమలకు వచ్చిన దాతలకు ఏడాదిలో వసతి, శ్రీవారి దర్శనంలో ప్రత్యేక సౌకర్యాలు కేటాయిస్తుంది. ఇప్పుడు టిటిడి అధికారులు ఎంతో ప్రతిష్టాత్మకంగా తిరుపతిలో శ్రీపద్మావతి చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని సుమారు 300కోట్ల రూపాయల అంచనాతో నిర్మిస్తోంది. ఇప్పటికే తిరుపతిలోని బర్డ్ ఆస్పత్రి ప్రాంగణంలో పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం ఏర్పాటుచేసి సుమారు వెయ్యిమందికి పైగా చిన్నపిల్లలకు ఉచితంగా గుండె శస్త్రచికిత్సలు నిర్వహించారు. ఇప్పుడు నిర్మించనున్న పద్మావతి మల్టీ సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణంలో భాగంగా అవసరమైన వైద్యపరికరాలు విరాళంగా అందించే వీలుగా ఆ దాతలకు ప్రయోజనాలు అందించేలా ప్రణాళికలు గత పాలకమండలినే రూపొందించింది. వస్తురూపంలోకూడా విరాళాలిచ్చిన దాతలకు అన్ని రకాల ప్రయోజనాలు వర్తింపజేసేలా నిర్ణయించారు.

ఇప్పటికే పలురకాల ట్రస్ట్‌లు, పథకాలకు లక్షల మంది దాతలు ఉన్నారు. ఈ దాతలను మరింతగా ప్రోత్సహించి గోసంరక్షణతోపాటు ప్రాణదానట్రస్ట్‌కు, ఆరోగ్యవరప్రసాదినిని మరింత బలోపేతం చేసి పటిష్టంగా అమలుచేయడానికి చూస్తున్నారు. ఇప్పటికే టిటిడి తిరుమల వెంకన్నకు గోఆధారిత వ్యవసాయంతో పండించిన పంటల ఆహారపదార్థాలతో తయారుచేసిన నైవేద్యం సమర్పిస్తోంది. ఈ నైవేద్యం భక్తులకు పంపిణీచేస్తున్నారు. దాతలు తమ విరాళాలను ఈ హుండీ ద్వారా,ఆన్‌లైన్‌లో, తమతమ బ్యాంకు అకౌంట్ల నుంచి కూడా పంపే సౌలభ్యం తీసుకువచ్చారు.

# మొగ్గు హ్యారిస్‌కే!

>> పాపులారిటీలో కూడా కొంత వెనుకబాటు తనమే కనిపిస్తోంది మరో 48 గంటల్లోపోలింగ్‌కు వస్తున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఇప్పుడు స్వింగ్‌స్టేట్స్ పాపులారిటీ కీలకంగా మారుతోంది. చివరి రెండురోజుల్లోను ఇద్దరు అభ్యర్థులమధ్య ముఖాముఖీ పోటీ అత్యంత వతాహస్థాయికి చేరినట్లు తెలుస్తోంది. పెన్సిల్వేనియాలో ట్రంప్‌కు ఒకటిశాతం పెరిగి 49శాతం ఉంటే కమలా హ్యారిస్‌కు 48శాతం విజయావకాశాలు పెరిగాయి. అలాగే ఎగ్జిట్‌పోల్స్‌లో జార్జియా రాష్ట్రంలో డొనాల్డ్ ట్రంప్‌కు 50శాతం ఓట్లు పోల్ అవుతాయని అంచనావేస్తే కమలా హ్యారిస్ రెండుశాతం వెనుకబడి 48శాతం ఓట్లు సాధించగలరన్న అంచనాలు వస్తున్నాయి. ఇక నార్త్‌కరోలినా ప్రాంతంలో ఆటురిపబ్లికన్ ట్రంప్, ఇటు డెమొక్రాట్ అభ్యర్థి కమలా హ్యారిస్ ఇరువురు కూడా పోటాపోటీగా ఉన్నారు. 48శాతం ఇరువురికీ ఓట్లు పోల్ అవుతాయని పరిశీలకులు అంచనా. అయితే నార్త్‌కరోలినాలో మరికొన్ని గంటలు గడిచేసరికి హ్యారిస్ ఒకటిశాతం పాపులారిటీ పెంచుకుని 49శాతం ఓట్లు సాధించుకోగలరని చెపుతున్నారు. ఇక అరిజోనా రాష్ట్రం పరంగాచూస్తే అరిజోనాలో ట్రంప్ ముందంజలో ఉన్నట్లు తెలుస్తోంది. అదే డెమొక్రాట్ అభ్యర్థి కమలా హ్యారిస్ విస్కాన్సిన్‌లో విజయావకాశాల్లో ముందంజలో ఉన్నట్లు ఎగ్జిట్ పోల్ సర్వేలు వెల్లడిస్తున్నాయి. అలాగే నెవాడా, నెబ్రాస్కా, న్యూయార్క్, కాలిఫోర్నియా, ఫ్లోరిడాల్లో కూడా ట్రంప్, హ్యారిస్ హోరాహోరీగా కొనసాగుతున్నారు. ఎన్నడూలేని విధంగా అధ్యక్ష ఎన్నికలపై రోజువారీ అప్‌డేట్స్ వస్తుండటంతో ప్రపంచ దేశాలుసైతం అమెరికా అధ్యక్ష ఎన్నికలపై ఎంతో ఉత్కంఠతో ఎదురుచూస్తున్నాయి. 5వ తేదీ మంగళవారం పోలింగ్ జరుగుతుంది. ఇప్పటికే సుమారు ఎనిమిది కోట్లమంది ముందస్తుగా ఓటు హక్కు వినియోగించుకోవడంతో ఇక మిగిలిన వారికోసం అమెరికా పోల్ యంత్రాంగం విస్తృత ఏర్పాట్లుచేస్తోంది. గతనెల 27వ తేదీ మాడిసన్ స్క్వేర్‌లోజరిగిన సభలో ఒకరిపబ్లికన్‌వక్త ప్యూర్టోరికోను చెత్తతోపోల్చడంతోట్రంప్‌కు మైనస్ అయింది. ట్రంప్ మద్దతుదారులందరినీ బైడెన్ చెత్తతో పోల్చడం కూడా మరింత వివాదాలకు దారితీసింది. దీనిపట్ల ప్యూర్టోరికో వాస్తవ్యులు హ్యారిస్‌కే ప్లస్ అయింది. అతేకాకుండా గతనెల 29న శ్వేతసౌధం వద్ద ఉన్న నేషనల్‌మాల్‌వద్ద జరిగిన పబ్లిక్‌మీటింగ్‌లో హ్యారిస్ సభకు వేలాదిగా హాజరుకావడం కూడా రిపబ్లికన్లకు ఆందోళన పెంచుతోంది. నవంబరు ఐదో తేదీ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు వచ్చే ఏడాది జనవరిలోనే ప్రమాణ స్వీకారంచేస్తారు. విజయం సాధించిన 11 వారాల తర్వాతనే వారు ప్రమాణస్వీకారంచేయాల్సి ఉంటుంది.

తొలుత నవంబరులో ఎన్నికయిన అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం మార్చి 4వ తేదీ జరిగేది. ఇందుకోసం సుమారు నాలుగు నెలల సమయం పడుతూ ఉండేది. అమెరికాలోగ్రేట్ డిప్రెషన్ సందర్భంగా ఎదురయిన అనుభవాలు పరిగణనలోనికితీసుకుని ఎన్నికనుంచి ప్రమాణ స్వీకారానికిమధ్యలో ఉన్న గ్యాప్‌ను మూడునెలలకు కుదించారు. ఇందుకోసం 1933లో సవరణచేశారు. ఆ సవరణ ప్రకారం నవంబరులో ఎన్నికైన అధ్యక్షుడు జనవరి 20వ తేదీ ప్రమాణస్వీకారంచేస్తారు.


## పనిచేయాలి

>> కీలకపాత్ర పోషించిందన్నారు. అందుకు అన్నమయ్య జిల్లా ప్రజలందరికీ ఎన్డిఎ ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలిపారు. అందరూ కలిసి కట్టుగా జిల్లా అభివృద్ధికి కృషి చేద్దామని ఆయన పేర్కొన్నారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఈ 4 నెలల కాలంలోనే ఏపిలో ప్రజలకు అందాల్సిన మరియు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని పంద రోజుల్లో ఐది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంతో వాడవాడలో ప్రజలు ప్రభుత్వానికి నీరాజనాలు పలికారని తెలిపారు. లోకేష్‌బాబు నేతృత్వంలో విద్య ఐటీ రంగాల అభివృద్ధికి చెందడంతో పాటు రాయలసీమను సస్యశ్యామలం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

## త్వరలో తెలంగాణ డిప్యూటీ సిఎం

# భట్టి విక్రమార్క బస్సు యాత్ర

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, నవంబరు3:** త్వరలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బస్సు యాత్ర చేపట్టనున్నారు. డిసెంబర్ లేదా జనవరిలో తెలంగాణలోని 36 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ బస్సు యాత్ర చేయనున్నట్లు తెలిసింది. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన నేపథ్యంలో.. ఎన్నికలకు ముందు 2023లో చేసిన పాదయాత్రలో తాను పర్యటించిన ప్రదేశాలను సందర్శించనున్నారు. ప్రజలు ఎదుర్కొన్న సమస్యలు అధికారం వచ్చాక పరిష్కార మయ్యాయో లేదో వారిని అడిగి తెలుసుకోనున్నారు.



కేదార్‌నాథ్ ఆలయం మూసివేస్తున్న సందర్భంగా ఆదివారం పోటెత్తిన భక్తులు

# అత్యంత బాధాకరం

>> చారాలు జరిగాయి. అప్పుడు రాని వారు అందరూ నేడు ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు రాజకీయ లబ్ధి కోసం పాకులాడడం సరైనది కాదని దేవుడు కూడా ఇలాంటి వారిని క్షమించడన్నారు. గత ప్రభుత్వ హయాంలో సీసీ కెమెరాలు నిర్వీర్యం చేసి గంజాయి, నకిలీ మద్యం విచ్చల విడిగా యువతకు అలవాటు అయ్యేలా చేశారని దాని పర్యవశానమే ఇలాంటి ఘటనలు అన్నారు. గత ప్రభుత్వ హయాంలో పోలీసు శాఖను నిర్వీర్యం చేశారని విమర్శించారు. మా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధి గల ప్రభుత్వమని బాధితుల పక్షాన నిలబడడమే కాదు, ఎలాంటి సంఘటనలు జరగకుండా మహిళలకు అండగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**వైఎస్సార్సీ హయాంలో పోలీసు వ్యవస నిర్వీర్యం**

పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేసింది గత వైసీపీ ప్రభుత్వం అని రాష్ట్ర హోంశాఖ మంత్రి అనిత అన్నారు. తిరుపతి జిల్లా వడమాలపేట మండలం అలివేలు మంగాపురం ఎస్టీ కాలనీలో గత రెండు రోజుల క్రితం అత్యాచారానికి గురై హత్య కావింపబడిన మూడేళ్ల బాలిక కుటుంబ సభ్యులను పరామర్శించి రాష్ట్ర ప్రభుత్వం తరపున పది లక్షల రూపాయల నష్ట పరిహారం అందించడానికి ఆదివారం రేణిగుంట విమానాశ్రయానికి వచ్చిన రాష్ట్ర హోంమంత్రి అనిత విమానాశ్రయ పోర్టికోలో విలేకరులతో మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేసిందన్నారు. ఆడ పిల్లల రక్షణ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిత్తశుద్ధితో పని చేస్తున్నారన్నారు. సంఘటనలు జరిగిన 24 నుంచి 48 గంటల లోపు నిందితులను సరైన ఆధారాలతో పట్టుకుని రిమాండ్‌కు పంపుతున్నామన్నారు. అంతేకాకుండా అలాంటి వారికి త్వరితగతిన శిక్షలు పడడానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టు, ఫోక్సో యాక్టు అమల్లో ఉన్నాయన్నారు. ప్రత్యేక కోర్టు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి హై కోర్టును కోరినట్టు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో చిన్న పిల్లలు కూడా గంజాయి వ్యసనానికి బానిసలు అయ్యారన్నారు. ఎన్‌డీఏ ప్రభుత్వం వచ్చిన తరువాత గంజాయిని పూర్తిగా నియంత్రించగలిగామన్నారు. మహిళల రక్షణ శాంతిభద్రతల విషయంలో రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు చేపడుతున్న విధానం ప్రజా రంజకంగా ఉందన్నారు. విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా దిశ యాప్ ఎక్కడుంది అంటూ విలేకరులనే ప్రశ్నించారు. దిశ యాప్ గతంలో ఫ్రెంట్ లైన్ అనే పేరుతో ఉండేదని ఆ యాప్‌ని దిశ యాప్‌గా వైసీపీ ప్రభుత్వం మార్పు చేసిందన్నారు.

## భూసేకరణకు కన్సల్టెన్సీ

>> సూచిస్తుంది. భూమి సేకరించాలంటే ఎంత ఖర్చవుతుంది? భూ సమీకరణ విధానాన్ని అనుసరిస్తే రైతులకు తిరిగి ప్లాట్లు ఇవ్వాలి కాబట్టి ఎంత భూమి తీసుకోవాలి? ఈ రెండు విధానాల్లోని సానుకూలప్రతికూలాంశా లేంటన్న విషయాన్ని అధ్యయనంచేసి కన్సల్టెన్సీ సంస్థ సిఫారసులు చేస్తుంది.

THE GOVERNMENT OF BODOLAND

Results of 03/11/2024

M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:18
1st Prize Rs.100000/- 951641
2nd Prize Rs.7000/- 42686
3rd Prize Rs.3500/-
10096 21528 45898 57334 60358
70964 75940 83968 96998 98113
4th Prize Rs.200/-
0374 1579 4131 4505 5730
5822 6762 7533 7775 9658
5th Prize Rs.100/-
2607 3677 4127 4687 5918
7848 8722 9178 9476 9649
6th Prize Rs.50/-
0097 1522 3294 4735 7124 9153
0351 1558 3314 4964 7125 9193
0359 1623 3459 5030 7127 9351
0378 1645 3487 5320 7232 9369
0383 1707 3543 5434 7317 9371
0454 1836 3563 5562 7383 9390
0804 2069 3621 5729 7409 9394
0844 2110 3642 5804 7565 9418
0879 2410 3753 5975 7612 9475
0880 2452 3785 6143 8198 9596
0895 2561 3794 6254 8580 9623
0898 2650 3938 6509 8627 9626
0969 2802 3954 6511 8736 9681
1034 2857 4094 6780 8846 9878
1335 2987 4276 6854 8945 9963
1386 3109 4491 6951 9007
1437 3222 4606 6963 9016

SINGAM SERIES Dr No:18
1st Prize Rs.100000/- 199652
2nd Prize Rs.7000/- 49428
3rd Prize Rs.3500/-
24138 28001 34663 44518 64282
65970 74510 80127 84664 95219
4th Prize Rs.200/-
1133 3874 5359 5476 6227
6406 6946 7705 9683 9808
5th Prize Rs.100/-
0277 0649 1128 1203 1749
1812 4470 8264 9689 9950
6th Prize Rs.50/-
0019 1658 3093 5211 7179 8627
0027 1802 3183 5304 7265 8639
0230 1831 3263 5316 7373 8696
0353 1910 3534 5340 7374 8709
0374 2052 3635 5736 7422 8819
0545 2094 3684 5795 7536 8830
0556 2109 3925 5944 7657 8884
0733 2287 3965 6130 7712 8961
1091 2365 4037 6242 7912 8998
1172 2375 4260 6374 7919 9339
1179 2414 4398 6472 8019 9415
1256 2576 4533 6945 8022 9419
1297 2630 4660 6982 8093 9648
1383 2847 4678 7082 8209 9775
1449 2876 4715 7097 8229 9877
1496 3020 5053 7113 8333
1645 3077 5209 7129 8485

THE GOVERNMENT OF BODOLAND

Results of 03/11/2024

M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:18
1st Prize Rs.100000/- 926371
2nd Prize Rs.7000/- 87499
3rd Prize Rs.3500/-
05237 38122 44193 48814 55643
59654 61807 67132 72065 82507
4th Prize Rs.200/-
1195 1708 1824 3188 4636
4846 6185 6719 6782 8556
5th Prize Rs.100/-
1947 3297 3577 4824 6022
6425 6903 8098 8469 8517
6th Prize Rs.50/-
0102 1986 3723 5182 7549 8605
0278 2037 3979 5380 7656 8616
0279 2048 4049 5451 7699 8648
0340 2241 4102 5505 7734 8690
0487 2373 4174 6088 7827 8805
0597 2630 4224 6130 7866 8834
0941 2756 4282 6153 8002 8846
0958 2806 4422 6307 8031 8952
1232 2978 4453 6431 8135 9252
1371 3053 4537 6455 8248 9351
1440 3203 4571 6863 8316 9386
1536 3229 4643 6907 8381 9596
1559 3302 4736 6987 8395 9664
1640 3321 4797 7015 8487 9771
1649 3351 4877 7078 8512 9814
1883 3393 5014 7238 8516
1896 3506 5127 7290 8573

THANGAM SERIES Dr No:18
1st Prize Rs.100000/- 614989
2nd Prize Rs.7000/- 73227
3rd Prize Rs.3500/-
22046 25346 27585 34889 41079
49231 62583 80299 83241 96840
4th Prize Rs.200/-
0580 1495 1864 2433 4257
4574 5131 7103 8170 8441
5th Prize Rs.100/-
2262 2553 2910 4031 4282
5251 5852 5870 7812 8264
6th Prize Rs.50/-
0036 1380 2839 4832 7192 8847
0044 1417 3021 4882 7422 8934
0101 1501 3039 4938 7456 8946
0145 1582 3223 5025 7570 9019
0187 1604 3253 5028 7593 9057
0261 1649 3293 5148 7598 9098
0347 1700 3300 5224 7684 9192
0376 1720 3379 5466 7725 9202
0454 1780 3459 5678 7778 9253
0635 1903 3530 5719 7973 9384
0636 1965 3616 5996 8012 9406
0903 1974 3774 6012 8073 9603
1006 2329 4049 6050 8185 9606
1047 2360 4057 6695 8350 9662
1049 2547 4215 6729 8364 9897
1116 2605 4687 6871 8712
1303 2823 4692 7113 8776

KUIL SERIES Dr No:18
1st Prize Rs.100000/- 112961
2nd Prize Rs.7000/- 24549
3rd Prize Rs.3500/-
03595 07396 32888 33399 36205
50211 65936 73729 89938 94112
4th Prize Rs.200/-
0606 2010 3204 3243 4245
5363 6133 7110 8734 9021
5th Prize Rs.100/-
0335 2162 3498 3876 4688
4714 6423 9441 9507 9935
6th Prize Rs.50/-
0024 1387 3753 5328 6718 8135
0086 1419 3809 5361 6775 8254
0110 1503 3814 5457 6807 8623
0135 1529 3842 5532 6946 8634
0154 1619 4114 5705 6959 8677
0205 1892 4173 5715 6999 8779
0248 1960 4251 5822 7018 8844
0527 2160 4502 5887 7200 9074
0539 2282 4707 6069 7250 9226
0595 2563 4792 6123 7588 9363
0814 2808 4851 6225 7707 9377
0828 2958 4873 6299 7726 9398
0947 2997 5070 6520 7745 9695
1068 3116 5074 6540 7774 9702
1080 3680 5093 6577 8026 9817
1150 3683 5183 6620 8071
1289 3735 5290 6717 8114

ROSA SERIES Dr No:18
1st Prize Rs.100000/- 157486
2nd Prize Rs.7000/- 76485
3rd Prize Rs.3500/-
13903 15776 25307 43549 49252
56279 60832 66168 66185 90075
4th Prize Rs.200/-
0611 0738 3400 3418 3568
3842 6093 8927 9113 9517
5th Prize Rs.100/-
0878 1894 2818 3664 5473
6119 7528 7743 9100 9413
6th Prize Rs.50/-
0148 1939 3380 4958 6439 8202
0166 1964 3646 5069 6440 8211
0320 2148 3753 5142 6467 8361
0366 2177 3779 5191 6524 8493
0412 2310 3920 5479 6528 8498
0435 2374 3987 5601 6554 8589
0583 2436 3994 5629 6618 8693
0734 2480 4018 5633 6768 8807
0780 2677 4021 5663 7057 9125
0824 2797 4041 5672 7321 9390
0850 2810 4043 5718 7344 9560
0949 2913 4175 5814 7445 9631
1018 3005 4207 5917 7498 9842
1103 3028 4210 5922 7624 9855
1315 3067 4413 6135 7707 9970
1566 3097 4818 6141 7812
1575 3107 4951 6320 7919

ABBLE SERIES Dr No:18
1st Prize Rs.100000/- 738718
2nd Prize Rs.7000/- 82446
3rd Prize Rs.3500/-
15696 25672 28993 29545 41795
47822 51299 75392 80005 83428
4th Prize Rs.200/-
2497 3691 4163 4816 6804
8852 8965 9203 9411 9717
5th Prize Rs.100/-
3198 3899 4397 4452 4508
5835 7503 7660 8981 9949
6th Prize Rs.50/-
0003 1322 3062 4573 6828 8300
0050 1638 3077 4619 6985 8368
0073 1694 3205 4720 7043 8674
0198 1945 3290 4991 7103 8740
0286 1948 3363 5204 7138 8901
0354 2035 3489 5277 7147 9048
0461 2070 3495 5637 7401 9191
0480 2225 3605 5802 7439 9237
0581 2368 3624 5981 7449 9470
0637 2381 3675 6077 7547 9673
0787 2384 3988 6101 7624 9675
1044 2480 4053 6149 7677 9764
1127 2623 4262 6176 7776 9839
1154 2670 4270 6345 7817 9944
1257 2769 4277 6458 7866 9968
1272 2959 4438 6489 8038
1294 3032 4455 6572 8041

NALLANERAM SERIES Dr No:18
1st Prize Rs.100000/- 274147
2nd Prize Rs.7000/- 16175
3rd Prize Rs.3500/-
08670 09110 25415 49609 71524
77920 82150 83273 86307 87723
4th Prize Rs.200/-
1803 2739 4314 4481 4689
6488 7670 7810 7842 9871
5th Prize Rs.100/-
0397 0747 0813 0914 1395
3360 4476 7133 7696 9780
6th Prize Rs.50/-
0232 2149 3247 5742 7137 8681
0392 2194 3252 5773 7203 8682
0421 2290 3326 5817 7337 9123
0630 2296 3418 5821 7462 9151
0844 2346 3499 5852 7481 9204
0919 2449 3546 6010 7530 9215
1039 2499 3622 6120 7534 9223
1144 2502 3831 6344 7685 9247
1254 2558 4296 6407 7757 9388
1339 2837 4369 6520 7800 9608
1711 2889 4455 6533 7846 9631
1797 2919 4524 6697 7875 9717
1807 2938 4623 6821 8275 9799
1896 2968 4664 6927 8457 9856
1936 2998 4849 6973 8532 9946
2073 3067 4854 6988 8556
2107 3095 5545 6996 8623

FUTURE SERIES Dr No:18
1st Prize Rs.100000/- 951641
2nd Prize Rs.7000/- 42686
3rd Prize Rs.3500/-
10096 21528 45898 57334 60358
70964 75940 83968 96998 98113
4th Prize Rs.200/-
0374 1579 4131 4505 5730
5822 6762 7533 7775 9658
5th Prize Rs.100/-
2607 3677 4127 4687 5918
7848 8722 9178 9476 9649
6th Prize Rs.50/-
0097 1522 3294 4735 7124 9153
0351 1558 3314 4964 7125 9193
0359 1623 3459 5030 7127 9351
0378 1645 3487 5320 7232 9369
0383 1707 3543 5434 7317 9371
0454 1836 3563 5562 7383 9390
0804 2069 3621 5729 7409 9394
0844 2110 3642 5804 7565 9418
0879 2410 3753 5975 7612 9475
0880 2452 3785 6143 8198 9596
0895 2561 3794 6254 8580 9623
0898 2650 3938 6509 8627 9626
0969 2802 3954 6511 8736 9681
1034 2857 4094 6780 8846 9878
1335 2987 4276 6854 8945 9963
1386 3109 4491 6951 9007
1437 3222 4606 6963 9016

SINGAM SERIES Dr No:18
1st Prize Rs.100000/- 199652
2nd Prize Rs.7000/- 49428
3rd Prize Rs.3500/-
24138 28001 34663 44518 64282
65970 74510 80127 84664 95219
4th Prize Rs.200/-
1133 3874 5359 5476 6227
6406 6946 7705 9683 9808
5th Prize Rs.100/-
0277 0649 1128 1203 1749
1812 4470 8264 9689 9950
6th Prize Rs.50/-
0019 1658 3093 5211 7179 8627
0027 1802 3183 5304 7265 8639
0230 1831 3263 5316 7373 8696
0353 1910 3534 5340 7374 8709
0374 2052 3635 5736 7422 8819
0545 2094 3684 5795 7536 8830
0556 2109 3925 5944 7657 8884
0733 2287 3965 6130 7712 8961
1091 2365 4037 6242 7912 8998
1172 2375 4260 6374 7919 9339
1179 2414 4398 6472 8019 9415
1256 2576 4533 6945 8022 9419
1297 2630 4660 6982 8093 9648
1383 2847 4678 7082 8209 9775
1449 2876 4715 7097 8229 9877
1496 3020 5053 7113 8333
1645 3077 5209 7129 8485

KUIL SERIES Dr No:18
1st Prize Rs.100000/- 112961
2nd Prize Rs.7000/- 24549
3rd Prize Rs.3500/-
03595 07396 32888 33399 36205
50211 65936 73729 89938 94112
4th Prize Rs.200/-
0606 2010 3204 3243 4245
5363 6133 7110 8734 9021
5th Prize Rs.100/-
0335 2162 3498 3876 4688
4714 6423 9441 9507 9935
6th Prize Rs.50/-
0024 1387 3753 5328 6718 8135
0086 1419 3809 5361 6775 8254
0110 1503 3814 5457 6807 8623
0135 1529 3842 5532 6946 8634
0154 1619 4114 5705 6959 8677
0205 1892 4173 5715 6999 8779
0248 1960 4251 5822 7018 8844
0527 2160 4502 5887 7200 9074
0539 2282 4707 6069 7250 9226
0595 2563 4792 6123 7588 9363
0814 2808 4851 6225 7707 9377
0828 2958 4873 6299 7726 9398
0947 2997 5070 6520 7745 9695
1068 3116 5074 6540 7774 9702
1080 3680 5093 6577 8026 9817
1150 3683 5183 6620 8071
1289 3735 5290 6717 8114

ROSA SERIES Dr No:18
1st Prize Rs.100000/- 157486
2nd Prize Rs.7000/- 76485
3rd Prize Rs.3500/-
13903 15776 25307 43549 49252
56279 60832 66168 66185 90075
4th Prize Rs.200/-
0611 0738 3400 3418 3568
3842 6093 8927 9113 9517
5th Prize Rs.100/-
0878 1894 2818 3664 5473
6119 7528 7743 9100 9413
6th Prize Rs.50/-
0148 1939 3380 4958 6439 8202
0166 1964 3646 5069 6440 8211
0320 2148 3753 5142 6467 8361
0366 2177 3779 5191 6524 8493
0412 2310 3920 5479 6528 8498
0435 2374 3987 5601 6554 8589
0583 2436 3994 5629 6618 8693
0734 2480 4018 5633 6768 8807
0780 2677 4021 5663 7057 9125
0824 2797 4041 5672 7321 9390
0850 2810 4043 5718 7344 9560
0949 2913 4175 5814 7445 9631
1018 3005 4207 5917 7498 9842
1103 3028 4210 5922 7624 9855
1315 3067 4413 6135 7707 9970
1566 3097 4818 6141 7812
1575 3107 4951 6320 7919

# ఇదే మా నినాదం

>> రిని ఆరు లైన్లుగా రూపొందిస్తామని, కళింగపట్నం-పార్వతీపురం రోడ్డు, అలాగే బత్తిలి-అలికాం రోడ్డు జాతీయ రహదారుల సంస్థ పరిధిలోకి వెళ్లేలా ప్రయత్నాస్తామని అన్నారు డోల-పోలాకి-నౌపడ రోడ్డు అభివృద్ధికి జాతీయ రహదారి సంస్థకు నిధులు అడిగామని, శ్రీకాకుళం నగరం చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు ప్రతిపాదన కూడా చేశామని అన్నారు. ప్రసాదం అనే కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టు ద్వారా జిల్లాలో అరసవిల్లి, శ్రీకూర్మం దేవాలయాలను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రపంచ ప్రసిద్ధ దేవాలయానికి ప్రసాదం పథకం ద్వారా నిధులు తెస్తామని టెంపుల్ సర్క్యూట్ టూరిజం అభివృద్ధి చేయాలి. కోడి రామ్మూర్తి స్టేడియం త్వరగా పూర్తి చేస్తాం. పాత్రునివలసలో 33 ఎకరాల్లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నాం. ఖేలో ఇండియా పథకంలో ప్రతిపాదనలు పూర్తి చేశాం. నాలుగు ప్రత్యేక సింథటిక్ స్పోర్ట్స్ మైదానాలు నిర్మిస్తున్నాం. మన జిల్లాకు చెందిన అంతర్జాతీయ క్రీడాకారిణి కరణం మల్లేశ్వరి సహాయాన్ని కోరాము. జిల్లాలో క్రీడాభివృద్ధికి ఆమె సమయాన్ని వెచ్చిస్తామన్నారు. అంతకు ముందు శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రం చుట్టూరింగ్ రోడ్డు ప్రతిపాదన సిద్ధమవుతుందని చెప్పారు. ఆముదాలవలస-శ్రీకాకుళం రోడ్డు నిర్మాణం కోసం ఇటీవల రూ.5.5 కోట్లు విడుదల చేశామని, ఇంకా రూ.10 కోట్లు విడుదల చేస్తామని, రోడ్డు నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయనున్నట్లు చెప్పారు. కోడి రామ్మూర్తి స్టేడియం, కరకట్టలు, వమరవెల్లి లిఫ్ట్ ఇరిగేషన్, జిల్లా కేంద్రంలోని ప్రధాన ముఖ ద్వారాలు, ప్రధాన కూడళ్లు, అరసవిల్లి, శ్రీకూర్మం దేవాలయాల అభివృద్ధిని వచ్చే రెండేళ్లలో పూర్తి చేసి చూపిస్తామని చెప్పారు.

# భవిష్యత్తు డోలాయమానం!

>> వచ్చిన నిధులతో వర్సిటీ అధికారులు తాత్కాలిక ఉద్యోగులకు వేతనాలు సర్దుబాటు చేసేవారు. గత వైఎస్సార్సీ పాలనలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కష్టాలు అధికమయ్యాయి. నెలల తరబడి వేతనాలు అందకపోవడంతో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు వర్సిటీలో సమ్మె చేపట్టారు. ఓసారి ఆర్నెల్ల వేతనాలకు, మరోమారు ఏడాది కాలం వేతనాలకు తాత్కాలిక ఉద్యోగులు విధులు నిర్వహిస్తూనే సమ్మెను కొనసాగించారు. కాగా వేతనాలు అందక సుమారు ముప్పై మంది ఉద్యోగులు సెలవుపెట్టారు. ఈ నేపథ్యంలో మరలా సిఎం చంద్రబాబునాయుడు బాధ్యతలు చేపట్టగానే ఇచ్చిన హామీ మేరకు తాత్కాలిక ఉద్యోగులకు 2.86కోట్లమేర నిధులను వేతనాల రూపంలో మంజూరు చేశారు. అయితే వర్సిటీలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాల సమస్యపై ఉన్నతాధికారులు నియమించిన కమిటీ ఇక్కడ పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఖ్య చూసి ఆశ్చర్యం వ్యక్తం చేసింది. కర్నూలు ఉర్దూ యూనివర్సిటీ విసి ఆచార్య షావలిఖాన్, తిరుపతి ఎస్వీయు మాజీ డిఆర్ వరదరాజులు శనివారం వర్సిటీలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధించి వర్సిటీ ఉపకుల పతి ఆచార్య దొరస్వామి, రిజిస్ట్రార్ ఆచార్య కిరణ్‌కుమార్‌లతో చర్చించారు. కాగా వర్సిటీలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలకు సంబంధించి ప్రభుత్వం గతంలోనే కేవలం 28మందికి మాత్రమే అనుమతులు ఇచ్చిందనే విషయం వెలుగుచూసింది.

అయితే ప్రస్తుతం 224మంది పనిచేస్తున్న నేపథ్యంలో వీరిలో ఇంకా ఎంతమంది ఉద్యోగులు వర్సిటీకి అవసరం అనే అంశంపై కమిటీ ప్రభుత్వానికి నివేదిక అందించనుంది. ఈ నేపథ్యంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల్లో ఎంత మందిని కొనసాగిస్తారనే ఉత్కంఠత నెలకొంది. అయితే మున్ముందు రాష్ట్ర ప్రభుత్వం ద్రవిడ వర్సిటీకి అనుగుణంగా ఇంజనీరింగ్ కాలేజ్ ఏర్పాటుతో పాటు వెటర్నరీ, అగ్రికల్చర్ కోర్సులు ప్రారంభించే అవకాశాలు మెండుగా ఉండడంతో పాటు వర్సిటీకి అనుబంధంగా కొన్ని కళాశాలలను గుర్తించనున్న నేపథ్యంలో మిగతా తాత్కాలిక ఉద్యోగులకు కూడా అక్కడే అవకాశం ఉంటుందని ఈనేపథ్యంలో ప్రభుత్వం తమను కూడా యథావిధిగా కొనసాగించి న్యాయం చేస్తుందని తాత్కాలిక ఉద్యోగులు భావిస్తున్నారు.

# అధికారులు!

>> సన్నిహితంగా ఉండి, వారు చెప్పినట్లు చేసి, లీజుదారులు క్వారీల యజమానులను ఇబ్బందులకు గురిచేసిన అధికారులు ఉన్నట్లు శాఖ పరమైన విచారణలో ప్రభుత్వం గుర్తించింది. ఇప్పుడు వీరినీ సెలవులో పంపాలని భావిస్తున్నారు. రెండోవిడత పంపేవారిలో కొందరు అసిస్టెంట్ డైరెక్టర్లు, అసిస్టెంట్ జియాలజిస్టులు, రాయల్టీ ఇన్‌స్పెక్టర్లు ఎక్కువగా గనులశాలఖ సర్వేయర్లు ఉంటారంటున్నారు. గతంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాల్లో పనిచేసిన ఏడి ఒకరు అప్పటి అధికార పార్టీనేతలకు పూర్తి స్థాయిలో సహకరించినట్లు ఆరోపణలున్నాయి. ప్రస్తుతం ఆయన ఉమ్మడిగుంటూరు జిల్లాలో ఏడీగాఉన్నారు. ఆయన్ను సెలవుపై పంపుతారని సమాచారం. గతం ప్రభుత్వంలోని గనుల మంత్రి కోటరీలో వ్యక్తిగా పేరున్న ఓ కీలక అధికారిపై చర్యలు తీసుకోవాలని ఒత్తిళ్లు ఉన్నట్లు తెలిసింది.

## వారం - వర్జ్యం

తేది : 04-11-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
తదియ రా.11.25
అనూరాధ, ఉ.8.03
వర్జ్యం మ.2.03-3.45
దు.మ.12.22-1.08 2) మ.2.40-3.26
శుభసమయం : ఉ.6.00-7.00,
సా.3.50-4.30
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. ఆర్థిక పరిస్థితి కొంతవరకు అనుకూలం.

**వృషభం :** బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. మీలోని ప్రతిభా పాటవాలు వెలుగులోకి వస్తాయి.

**మిథునం:** రుణవత్తిడులు ఎదురై చికాకులు పెడతాయి, కొంతవరకు తీరుస్తారు. సన్నిహితుల కలయిక.

**కర్కాటకం :** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**సింహం:** కుటుంబ సభ్యుల నుండి ధనలాభం పొందుతారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్పలాభాలు పొందుతారు.

**కన్య :** సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. సంతానం అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు.

**తుల :** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తిచేస్తారు. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుండును.

**వృశ్చికం:** రుణవత్తిడుల నుండి బయట పడతారు. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**ధనుస్సు:** ఆరోగ్యం, వాహనాల విషయాలలో కాస్త మెలకువ అవసరం. కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మకరం:** ఉద్యోగాలలో స్థానమార్పులు పొందుతారు. శ్రమానంతరం ఫలితం దక్కుతుంది. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**కుంభం:** గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా సాగుతాయి. అనుకోని అవకాశాలు పొందుతారు.

**మీనం :** శత్రువులు సైతం మిత్రులుగా మారి సాయం అందిస్తారు.నూతన వస్తు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

4-11Pg3FVS.qxdo/p:4-11Pg3FVS.qxd 1/1/02 8:31 AM Page 1





## బిసి విద్యార్థి మృతిపై మంత్రి సవిత దిగ్భ్రాంతి

**విజయవాడ, నవంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయనగరం బీసీ హాస్టల్ విద్యార్థి ఆకస్మిక మృతిపై రాష్ట్ర బీసీ ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విద్యార్థి మృతకి గల కారణాలను తక్షణమే అందజే యాలని బీసీ సంక్షేమ శాఖాధికారులను మంత్రి ఆదేశించారు. ఈ మేరకు ఆదివారం ఆమో ఒక ప్రకటన విడుదల చేశారు. విజయ నగరం పట్టణంలో ఉన్న బీసీ హాస్టల్‌లో ఏడో తరగతి చదువుతున్న శ్రీకాకుళం జిల్లా రణస్థలానికి చెందిన కొణతాల శ్యామలరావు ఎప్పటిలాగే ఆదివారం ఉదయం బ్రేక్‌ఫాస్ట్ తిన్నాడన్నారు. కొద్ద సేపతి తరువాత కళ్లు తిరుగుతున్నాయని తోటి విద్యార్థులతో చెప్పి కుప్పకూలిపోయాడన్నారు. ఈ విషయం హాస్టల్ సిబ్బందికి విద్యా ర్థులు తెలపగానే స్థానిక మహారాజా ఆసుపత్రికి తరలించారన్నారు. శ్యామలరావును పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు తెలిపారన్నారు. గుండెపోటుతో మృతిచెంది ఉండొచ్చుననే అనుమా నాలు వైద్యులు వ్యక్తం చేశా రన్నారు. పోస్టుమార్టం తరువాత పూర్తి విషయాలు వెల్లడవుతాయని తెలపారు. శ్యామలరావు మృతిపై విద్యార్థి తండ్రికి హాస్టల్ సిబ్బంది ఫోన్ ద్వారా సమాచారమిచ్చినట్లు మంత్రి తెలిపారు. ఎంతో భవిష్యత్తు కలిగిన విద్యార్థి శ్యామలరావు మృతి బాధాకరమైన విషయమన్నారు. ఘటనపై పూర్తి స్థాయి వివరాలివ్వాలని తక్షణమే అందజేయాలని విజయనగరం జిల్లా బీసీ సంక్షేమ శాఖా ధికారులను ఆదేశించామన్నారు. విద్యార్థి కుటుం బానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి సవిత ఆ ప్రకటనలో తెలిపారు.

## రోడ్ల మరమ్మతులకు ఎస్‌డీఎంఎఫ్ నుంచి రూ.361 కోట్లు

**విజయవాడ నవంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో రోడ్లు అభివృద్ధి ఏపీ ప్రభుత్వం ఒక కార్యచరణతో ముందుకు వెళ్తుంది.అందులో భాగంగా భారీగా నిధులు మంజూరు చేసింది. తక్షణం పనుల ప్రారంభానికి ఆదేశాలు జారీ చేసింది.ఈ క్రమంలో రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ సిసోదియా కీలక ఉత్తర్వులు జారీ ఇచ్చారు.ఈ ఉత్తర్వుల్లో రాష్ట్రంలో ఆర్‌అండ్‌బీ శాఖ పరిధిలో దెబ్బతిన్న రహదారుల శాశ్వత పునరుద్ధరణతోపాటు జిల్లా ప్రధాన రోడ్లు, రాష్ట్ర హైవేల పనులకు ప్రభుత్వం రూ.360.76 కోట్లు మంజూరు చేసింది. రాష్ట్ర జిల్లా ప్రధాన రహదారులకు రూ.140 కోట్లు ఆర్‌అండ్‌బీ రహదారుల పునరుద్ధరణకు రూ. 220.76 కోట్ల చొప్పున రాష్ట్ర విపత్తు ఉపశమన నిధి నుంచి మంజూరు చేస్తూ రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ సిసోదియా శనివారం ఉత్తర్వులు జారీ ఇచ్చారు. రోడ్ల మరమ్మతులు , కంప తొలగింపునకు రూ.210 కోట్లకు పరిపాలన అనుమతులు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## తల్లి, కూతుళ్లపై దాడి.. నగలు, నగదు చోరీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 3, ప్రభాతవార్త:** తల్లి కూతుళ్ళపై గుర్తు తెలియని దుండగులు దాడి చేసి బంగారు వెండి నగలతో పాటు నగదు దోచుకుపోయిన ఘటన మండలంలోని, సాగిపాడులో జరిగింది. గోపాలపురం ఎస్సై సతీష్ తెలిపిన వివరాలు ప్రకా రం శనివారం రాత్రి సాగిపాడు గ్రామానికి చెందిన బమిడిపాటి శ్రీనివాస్ తన కుమార్తె సాయి సుప్రజాను హైదరాబాద్ బస్ ఎక్కించేందుకు కొయ్యలగూడెం తీసుకెళ్ళాడు. ఆ సమయంలో తన భార్య శారద, ఆమె తల్లి సూర్యకాంతం మాత్రమే ఇంట్లో ఉన్నారు. పథకం ప్రకారం ఇదే అదునుగా భావించిన దుండగులిద్దరు ఫేస్ మాస్కులు ధరిం, టోపీలు పెట్టుకుని ఆ ఇంట్లోకి చొరబడి ఆ తల్లి కూతుళ్ళిద్దరిపై దాడి చేశారు. ఇనుప రాడ్లతో వారిద్దర్ని బలంగా కొట్టారు. దీంతో తీవ్ర రక్తస్రావమై రక్తపు మడుగులో వారు కొట్టుమిట్టాడుతున్న సమయంలో బీరువాలోని 30 కాసుల బంగారు వస్తువులు, వెండి వస్తువులతో పాటు సుమారు రూ.6 లక్షల నగదును దోచుకుపోయారని ఎస్సై తెలిపారు. ఆ పరిస్థితుల్లో తీవ్రంగా దెబ్బలుతిన్న తల్లికూతుళ్ళు.. గావు కేకలు పెట్టడంతో స్థానికులు విని పరుగున వచ్చి తీవ్ర గాయాలతో ఉన్న వారిని వైద్యం అందించేందుకు రాజమండ్రి ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి హుటాహుటీన వెళ్లి పరిశీలించారు. వెంటనే వేలిముద్ర నిపుణులను, పోలీస్ జాగిలాలను రప్పించి ఇంటిని, పరిసరాలను పరిశీలించారు. బాధితురాలు శ్రీనివాస్ భార్య శారద ఇచ్చిన ఫిర్యాదుపై దేవరపల్లి సిఐ నాయక్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సతీష్ వెల్లడించారు. కేసు దర్యాప్తుకు దేవరపల్లి ఎస్సై సుబ్రహ్మణ్యం కూడా సహకరించారు. ఈ ఘటనతో ప్రశాంతంగా ఉన్న ఈప్రాంతప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.

# రూ.44లక్షల విరాళంతో ఒకరోజు అన్నప్రసాదం వితరణ

### దాతపేరున,స్వయంగా వడ్డించే అవకాశం

**తిరుమల,నవంబరు 3ప్రభాతవార్తప్రతినిధి:** ఏడకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం దేశవిదేశాల నుండి వస్తున్న భక్తులకు తిరుమల,తిరుపతిలో కలపి రోజుకు సరాసరి 2.50లక్షలమంది భక్తులు అన్నప్రసాదాలను స్వీకరిస్తున్నారు. లక్షలాదిమంది భక్తులకు రుచిగా,శుచిగా నాణ్యతతో కూడిన పదార్థాలతో అన్నప్రసాదాలను తిరుమల తిరుపతి దేవస్థానం అందిస్తోంది. భక్తుల రద్దీ,అన్నప్రసాదాలు స్వీకరిస్తున్న భక్తుల సంఖ్య కూడా పెరగడంతో అవసరమైన మేరకు దాతలైన భక్తుల కోరిక మేరకు అన్నప్రసాదం ట్రస్ట్‌కు ఒకరోజు విరాళ పథకం ప్రారంభించిన విషయం విదితమే.

**అన్నప్రసాద వితరణకు విరాళాల వివరాలు:** శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనార్థమ్ తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు రుచిగా, శుచిగా అన్నప్రసాదాలు వడ్డించేందుకు దాతలు ముందుకు వస్తున్నారు. అంతేగాక పుట్టినరోజు, వివాహవార్షికోత్సవం, ఇతరత్రా ప్రాధాన్యత రోజుల్లో దాతలైన భక్తులు తమ పేరున భక్తులకు అన్నప్రసాద వితరణ చేసే అవకాశం కల్పించారు. ఇందుకు ఒకరోజు పూర్తిగా 44లక్షలు రూపాయలు విరాళం అందించాల్సి ఉంటుంది. ఉదయం అల్పాహారం కోసం 10లక్షలు రూపాయలు, మధ్యాహ్నం భోజనం కోసం 17లక్షలు, రాత్రి భోజనం కోసం 17లక్షలు అందించి దాతలు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించవచ్చు. విరాళం అందించిన దాత పేరును మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో ప్రదర్శిస్తారు. దాతలు కోరిక మేరకు వారే స్వయంగా ఒకరోజు ఇక్కడ అన్నప్రసాద వితరణ చేయొచ్చు. తిరుమలకొండకు వచ్చిన భక్తులు ఆకలి అనేది తెలియకుండా అక్షయ పాత్రలా వచ్చిన ప్రతి ఒక్క భక్తుడికి రుచిగా అన్నప్రసాదాలు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలోనేగాక మరికొన్ని ప్రాంతాల్లో అన్నప్రసాదాలు అందిస్తున్నారు.



**తిరుమలలో అన్నప్రసాదాలు ప్రాంతాలు:** దేశవిదేశాల నుండి ఏడుకొండలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు తిరుమలలో రుచిగా, శుచిగా పలు ప్రాంతాల్లో అన్నప్రసాదాల కౌంటర్లు ఏర్పాటుచేసి పంపిణీ చేస్తున్నారు. మాతృశ్రీ వెంగమాంబ అన్నప్రసాద భవనం, వైకుంఠం క్యూకాంప్లెక్స్ 1,2,లోని కంపార్టుమెంట్లు, వృద్ధులు,దివ్యాంగులు వేచి వుండే కాంప్లెక్స్, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన కంపార్టుమెంట్లు, ప్రదాన కల్యాణకట్టలో టీ,కాఫీ, పాలు అందిస్తున్నారు. అన్నప్రసాద భవనంలో ఉదయం 8.30గంటల నుండి 10.30గంటల వరకు చట్నీతో కలిపి ఉప్మా, పొంగళి, సేమ్యా ఉప్మా అందిస్తారు. ఉదయం 10.30గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ,తిరిగి సాయంత్రం 5గంటల నుండి రాత్రి 10.30గంటల వరకు చక్కెరపొంగలి, చట్నీ,అన్నం, కూర,సాంబారు,రసం ,మజ్జిగతో భక్తులకు వడ్డిస్తున్నారు. అన్నప్రసపాదాల తయారీకి రోజుకు 14నుండి 16.5టన్నుల బియ్యం, 6.5టన్నుల నుండి 7.5టన్నుల కూరగాయలు వినియోగిస్తున్నారు.తిరుపతిలో గోవింద రాజస్వామి ఆలయం, శ్రీనివాసం వసతిసముదాయం, విష్ణునివాసం కాంప్లెక్స్‌లు,రుయా ఆస్పత్రి, స్విమ్స్, ప్రసూతి ఆస్పత్రి,బర్డ్, ఎస్వీయూ ఆయుర్వేద ఆస్పత్రి, తిరుచానూరులోని అన్నప్రసాద భవనంలో భక్తులకు ఉచితంగా అన్నప్రసాదాలు అందిస్తున్నారు.

## నెల్లూరు జిల్లా సమీక్షా సమావేశంలో అలిగి వెళ్లిపోయిన ఎంపి వేమిరెడ్డి

**నెల్లూరు అర్బన్, నవంబరు 3, ప్రభాతవార్త:** నెల్లూరు నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా రివ్యూ మీటింగ్‌లో నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ఘోర అవమానం జరిగింది.అధికారుల తప్పిదంతో ఖంగుతిన్న మంత్రులు,జిల్లా పరిషత్ కార్యాలయంలో రివ్యూ మీటింగ్‌లో హోస్ట్‌గా వ్యవహరించిన నెల్లూరు రూరల్ ఆర్డీవో మంత్రులకు స్వాగతం పలికే కార్యక్రమంలో భాగంగా బొక్కేలు సమర్పించి వేమిరెడ్డి పేరును విస్మరించడంతో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి స్టేజి మీద నుండి అలిగి వెళ్లిపోవడం జరిగింది. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని సముదాయించేందుకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రిపొంగూరు నారాయణ స్టేజి మీద నుండి స్వయంగా వెళ్లినా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మంత్రులను పట్టించుకోకుండా జిల్లా పరిషత్ కార్యాలయం నుండి బయటకు వెళ్లిపోయారు.





ఆదివారం జరిగిన నెల్లూరుజిల్లా సమీక్షా సమావేశం నుంచి అలిగి వెళ్లిపోతున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సముదాయిస్తున్న మంత్రి రామనారాయణ రెడ్డి

# డిసెంబరు 16న రైల్వే పెన్షన్ అదాలత్

### పెన్షనర్లు రేపటిలోగా వినతులు సమర్పించాలి

**గుంతకల్లు రైల్వే,నవంబరు 3,ప్రభాతవార్త:** దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న రైల్వే పెన్షనర్ల సమస్యలను పరిష్కరించేందుకై డిసెంబరు 16న రైల్వే పెన్షన్ అదాలత్-2024ను నిర్వహిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు సీనియర్ డిపిఓ జయశంకర్ చౌహాన్,సీనియర్ డిఎఫ్ఎం పగడాల వి రామిరెడ్డి,అఖిల భారత రిటైర్డ్ రైల్వేమెన్స్ ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్/గుంతకల్లు డివిజనల్ కార్యదర్శి డాక్టర్ వి సుంకప్ప, కోశాధికారి డాక్టర్ జి వీరన్నలు తెలిపారు. రైల్వేలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసినవారు,వారికి రావలసిన సెటిల్‌మెంట్ బకాయిలు,పెన్షన్‌కు సంబంధించిన సమస్యలు,వైద్య చికిత్సలకై రైల్వే ఆసుపత్రులలో ఆర్ఇఎల్‌హెచ్ఎస్ పథకంలో సమస్యలున్న వారు, ఉమ్మీద్ కార్డుల సమస్యలను ఎదుర్కొంటున్న వారు, మరణించిన ఉద్యోగిపై ఆధారపడిన వారు,తమ తమ సమస్యలను నిర్ణీత దరఖాస్తులో వివరించి ఈ నెల 5లోపు సంబంధిత ఆధార పత్రాలను జతచేసి,తెలుగు రాష్ట్రాల రైల్వే జోనల్ ప్రధాన కేంద్రంలో పనిచేసిన వారు తమ దరఖాస్తులను ప్రిన్సిపల్ చీఫ్‌పర్సనల్ ఆఫీసర్,దక్షిణ మధ్య రైల్వే,సికింద్రబాద్ వారికి అలాగే జోన్ పరిధిలోని హైదరాబాద్,సికింద్రాబాద్, విజయవాడ, గుంతకల్లు,గుంటూరు,నాందేడ్ పనిచేసిన వారు ఆయా డివిజన్‌ల సీనియర్ డిపిఓలకు తిరుపతిలోని సిఆర్ఎస్,గుంటుపల్లి,లాలాగూడ వర్క్‌షాప్‌లలో పనిచేసే సిబ్బంది తమ తమ వర్క్‌షాప్ పర్సనల్ ఆఫీ సర్‌లకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఈ దరఖాస్తులను పర్స నల్, అకౌంట్స్,ఆయా విభాగాలకు చెందిన సం బంధిత ఉన్నతాధికారులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సెక్షన్ సిబ్బంది పెన్షనర్లకు న్యాయం చేసేందుకు సమ న్వయం తో పనిచేసి న్యాయం చేసేందుకు సాయశక్తులు కృషి చేస్తామని తెలిపారు.

## టిడిపి శాశ్వత సభ్యత్వం తీసుకున్న తెలుగు యువత ఉపాధ్యక్షుడు వాసీం బేగ్



**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్త:** జిల్లా టిడిపి కార్యాలయం లో రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు హాసీం బేగ్ టిడిపి పార్టీ శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్నారు. రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, కృష్ణా జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షులు,ఏపీఎస్ఆర్టీసి చైర్మన్ కొనకళ్ళ నారాయణల అధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ లక్ష రూపాయల శాశ్వత సభ్యత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు డాక్టర్ హాసీం బేగ్‌తో పాటు గొర్రెపాటి శ్రీనివాస్ చంద్,కొల్లు రవీంద్ర కుటుంబ సభ్యులు టిడిపి పార్టీ లక్ష రూపాయల శాశ్వత సభ్యత్వాన్ని సభ్యుల కరతాల ధ్వనుల మధ్య తీసుకున్నారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఆటవిక..అరాచకపాలన నడుస్తోంది

### 2027లో జమిలి ఎన్నికలు వస్తే విజయం మనదే

### ప్రభుత్వ మాజీ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి

### రెడ్‌బుక్ చూసి మా కుక్క కూడా భయపడదు: అంబటి

### అట్టహాసంగా భూమన ప్రమాణస్వీకారం



ఆదివారం ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్సార్సీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరిస్తున్న భూమన కరుణాకర్ రెడ్డి

**తిరుపతిరూరల్, నవంబరు 3 ప్రభాతవార్త:** రాష్ట్రంలో అటవిక...అరాచకపాలన కొనసాగుతుందని...కూటమి అధికారంలోకి వచ్చిన ఐదు నెలలు కాలంలో ప్రతిపక్ష పార్టీ నాయకులపై దాడులు, దౌర్జన్యాలు ఎక్కువైపోయాయని ప్రభుత్వ మాజీ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. ఆదివారం తిరుపతిలో ఉమ్మడి చిత్తూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా భూమన కరుణాకర్‌రెడ్డి ప్రమాణస్వీకారం అట్టహాసంగా జరిగింది. ప్రమాణస్వీకారానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసమే వైసిపి ఆవిర్భవించిందని, జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ దిశగా అడుగులు వేసారని గుర్తు చేసారు. రాష్ట్రంలో విద్య, వైద్యం కోసం వినూత్న దిశగా జగన్మోహన్‌రెడ్డి అడుగులు వేసారని, పార్టీలకు, కులాలకు మతాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు నెలలు కాలంలో దాదాపు 130 హత్యా చారాలు, హత్యలు జరిగాయని, రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయన్నారు. కోట్ల మంది హిందువుల మనోభావాలు దెబ్బతినేలా తిరుమల శ్రీవారి లడ్డులో కల్తీ జరిగిందని చెప్పడం చంద్రబాబు నాయుడు అబద్దపు ప్రచారానికి నిదర్శనమని పేర్కొన్నారు. తిరుపతిరూప రేఖలు మార్చిన ఘనత కూడా భూమనదే అన్నారు. రాష్ట్రంలో రాజకీయాలు భ్రష్టుపట్టాయని, చంద్ర బాబునాయుడు అమలు గాని హామీలు ఇచ్చి, మోసపూరిత హామీలతో కూటమి అధికారంలోకి వచ్చిందని యం.వి.సతీష్‌రెడ్డి దుయ్యబట్టారు. రిషికొండ పరిసర ప్రాంతంలోరూ.400కోట్ల రుపాయాలతో అద్భుత కట్టడం కట్టారని, తమకోసం కాదని, ప్రభుత్వ అవసరాల మేరకే భవనాలు నిర్మించారని విషయాన్ని చంద్రబాబు గుర్తు చేసుకోవాలన్నారు. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఓడించటానికి పులివర్తి నాని అంగబలం, ఆర్థిక బలం కలిగిన 25మంది ఏకమై సర్వశక్తులు ఒడ్డారన్నారు. జమిలి ఎన్నికలు వస్తే విజయం వైసిపిదే అని మాజీ ఎంపి విజయసాయిరెడ్డి అన్నారు.భూమన కరుణాకర్‌రెడ్డి ఎమ్మెల్యేగా, టిటిడి చైర్మెన్‌గా విస్తృతమైన సేవలు అందించారన్నారు. రెడ్‌బుక్ చూసి మా ఇంట్లో కుక్క కూడా భయపడదని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఎద్దేవ చేసారు.అమాయక ప్రజల మానప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేసారు. చిన్న బిడ్డల నుండి పెద్దవారి వరకు మహిళలపై అఘాయిత్యాలు జరుగుతుంటే ప్రశ్నించే పవన్ కళ్యాణ్ ఎక్కడ దాక్కున్నారని ప్రశ్నించారు. మాజీ మంత్రి రోజా మాట్లాడుతూ ఈవిఎం ప్రొడక్షన్స్‌తో కూటమి సర్కార్ ఏర్పడిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఆడ బిడ్డలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేసారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసిపి అధ్యక్షుడు భూమన కరు ణాకర్‌రెడ్డి మాట్లాడుతూ చిత్తూరు, తిరుపతి జిల్లాలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకురావటానికి కృషి చేస్తానని తెలిపారు. పార్టీ కార్యకర్తలు, నాయకుల సమన్వయంతో పార్టీ బలలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. మాజీ మంత్రి నారాయణస్వామి మాట్లాడుతూ సర్వేలతో కాలం వెల్లబుచ్చకుండా పార్టీ క్యాడర్‌ను బలపరిచేలా ప్రణాళికలను సిద్దం చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో తిరుపతి ఎంపి గురుమూర్తి, మేయర్ డాక్టర్‌శిరీష, మాజీ ఎమ్మెల్యేలు కొరముట్ల శ్రీని వాసులు, బియ్యపుమధుసూదన్‌రెడ్డి, వైసిపినేత నూకతోటి రాజేష్, విజయానందరెడ్డి, భూమన అభినయ్‌రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

## తిరుమల సమాచారం



## కొండనిండితే భక్తులకు కష్టాలే

### వరుస సెలవులతో వెంకన్న దర్శనానికి పడిగాపులు

**తిరుమల,నవంబరు 3 ప్రభాతవార్తప్రతినిధి:** వరుససెలవులు,వారాంతం కలసి రావడంతో కలియుగవైకుంఠం తిరుమల కొండపై భక్తులు దర్శన కష్టాలు తప్పడంలేదు. ఆదివారం కూడా కొండపై 1.30లక్షలమంది భక్తులు ఉన్నారు. కొండ పూర్తిగా భక్తజనసంద్రంగా మారింది. గత మూడురోజులుగా వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లలోని 32 కంపార్టుమెంట్లు నిండిపోయి భక్తులు వెలుపల క్యూలైన్లలో బారులుతీరారు. కిలోమీటర్లు క్యూలలలో, గంటలతరబడి నిరీక్షణ తప్పడంలేదు. స్వామివారి సర్వదర్శనానికి ఆదివారం మధ్యాహ్నానికి 20గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశ దర్శనానికి ఆరుగంటలపైగానే భక్తులు నిరీక్షిస్తున్నారు. ఆదివారం సాయంత్రం వరకు 49వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. ఇంకా 20వేలమంది భక్తులు అర్ధరాత్రివరకు దర్శనం చేసుకునే వీలుందని టిటిడి వర్గాలు తెలిపాయి.



## ప్రజలు సంతోషంగా ఉండాలి

### మంత్రి నాదెండ్ల మనోహార్

**తిరుమల,నవంబరు 3ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తెలుగురాష్ట్రాల ప్రజలకు మంచి జరగాలని, అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు రాష్ట్రమంత్రి నాదెండ్ల మనోహార్ తెలిపారు. రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధిచెందేలా శ్రీవారి ఆశీస్సులివ్వమని వేడుకున్నానన్నారు. కటుంబంతో కలసి ఆదివారం ఉదయం విఐపి బ్రేక్‌లో వెంకన్నను దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి డిప్యూటీ ఇఒలు లోకనాథం, భాస్కర్ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## కపిలేశ్వర ఆలయంలో వేదోక్తంగా గణపతిహోమం

**తిరుమల,నవంబరు 3 ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా తిరుపతిలోని కపిలేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ఉదయం వేదోక్తంగా గణపతిహోమం ప్రారంభమైంది. కార్తీకమాసంతో ఆలయంలో నెలరోజులపాటు హోమమహోత్సవాలు నిర్వహిస్తారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన యాగశాలలో వినాయకస్వామి ప్రతిమకు విశేష అలంకరణలు చేశారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు అర్చక బృందం పూజ,జపం, గణపతిహోమం, లఘుపూర్ణాహుతి, నివేదన నిర్వహించారు. వినాయకునికి ప్రీతికరమైన కుడుములు, నెయ్యి అన్నం, అటుకులు, బెల్లం, అరటిపండ్లు తది తర అష్టద్రవ్యాలతో హోమం చేపట్టారు. 16 నామాలతో గణపతిని స్తుతించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ డిప్యూటీ ఇఒ దేవంద్రబాబు, ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.



ఆలయంలో లడ్డు తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఇఓ బాపిరెడ్డి

## శ్రీకాళహస్తీశ్వరాలయం ఇఒగా బాధ్యతలు స్వీకరించిన బాపిరెడ్డి

### ప్రసాదాల తయారీ కేంద్రం పరిశీలన

**శ్రీకాళహస్తి, నవంబరు 3 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం ఆలయ కార్యనిర్వహణాధికారిగా రెవెన్యూశాఖకు చెందిన టి.బాపిరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు బాధ్యతలు అప్పగించే కార్యక్రమాలను తిరుపతి ఆర్‌జెసి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డికి అప్పగించారు. ఆదివారం ఉదయం కుటుంబసభ్యులతో వచ్చిన ఆయనకు దక్షిణ గోపురం వద్ద స్వాగతం ఏర్పాటు చేసారు.స్వామి అమ్మవార్ల ఆలయంలో దర్శనం చేసుకున్న ఆయనకు గురు దక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించిన స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలను అందించారు. **నిత్యాన్నదాన పథకంలో భోజనం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇఒగా బాధ్యతలు స్వీకరించిన పాపిరెడ్డి దంపతులు మొదట కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించినట్లు సంతకాలు చేసారు. ఆయనకు వేదపండితులు సాదరంగా ఆశీర్వదించారు. కార్యాలయంలో స్వామి అమ్మవార్ల చిత్రపటాలకు పూజలు జరిపారు. ఆలయ కార్యాలయ ఉద్యోగులు ఇఒకు స్వాగతం పలికారు. ఆయనను దుశ్శాలువలతో ముంచెత్తారు. బాధ్యతలు స్వీకరించిన ఆయన మధ్యాహ్నం సామాన్యభక్తుల వలె నిత్యాన్నదాన పథకంలో భోజనం చేసారు. తరువాత భోజనం తయారి కేంద్రాన్ని పరిశీలించారు.పోటు సిబ్బందికి నాణ్యతలో రాజీ పడవద్దని భక్తులకు మంచి భోజనం అందించాలని సూచించారు.

EASTERN POWER DISTRIBUTION COMPANY OF A.P. LTD
Corporate Office, P&T Colony, Seethammadhara, Visakhapatnam-13.

**e-Tender Notice**

The APEPDCL invites e-Tender for the work of setting up of Grid Connected Solar Rooftop Systems for 166 Nos SC/ST residential consumers in Vadisaleru Village of Rangampeta Mandal in East Godavari district under Sub RESCO mode under PM Surya Ghar Yojana Scheme. Further details can be viewed in **www.apeprocurement.gov.in**. Contact Phone No: **0891 - 2582507/125/130/766**.

Advt-41 **Chief General Manager/EC & Solar Energy**

4-11Pg6exHMNWJQE.qxdo/p:4-11Pg6exHMNWJQE.qxd 1/1/02 8:31 AM Page 1



## త్వరలోనే మాతృశాఖకు కె.వి.వి.సత్యనారాయణ

**విజయవాడ నవంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆర్థికశాఖ ప్రత్యేక కార్యదర్శిగా గత హయంలో పనిచేసిన కె.వి.వి సత్యనారాయణ తిరిగి తమ మాతృసంస్థకు వెళ్లనున్నారు. రైల్వేశాఖ ఎకౌంట్స్ విభాగం అధికారిగా ఉన్న ఆయన డిప్యుటేషన్‌పై రాష్ట్రానికి వచ్చారు. వైకాంగ్రెస్ పార్టీ పభుత్వంలో అయిదేళ్లు ఆర్థిక శాఖలో కీలకంగా వ్యవహరించారు. పలు విమర్శలను ఎదుర్కొన్నారు. డిప్యుటేషన్ పూర్తికావడంతో తిరిగి మాతృశాఖకు వచ్చి చేరాలని ఆయనకు ఆదేశాలు వచ్చాయి. దీంతో ఆయన సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ వద్ద తనను రిలీవ్ చేయాలంటూ దరఖాస్తు చేసుకున్నారు. దీనికి ప్రస్తుతం సుముఖతను వ్యక్తం చేసింది.. ప్రస్తుతం ఆయన ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్‌కు ఓఎస్డీగా విధులు నిర్వహిస్తున్నారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో శివయ్య దర్శనం కోసం క్యూలైన్లలో నిరీక్షిస్తున్న భక్తజనం

### శివయ్య సేవకు పెరుగుతున్న భక్తులు

## 30వేల మంది దర్శనం

**అభిషేకాలకు పెరుగుతున్న ఆదరణ**

**శ్రీకాళహస్తి, నవంబరు 3 ప్రభాతవార్త:** దక్షిణ భారత దేశంలో పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఆదివారం ఆలయం భక్తులతో కిట కిట లాడింది. వరుస సెలవులు, కార్తీక మాసం కావటంతో భక్తులు పోటెత్తారు. వచ్చిన భక్తులకు సత్వర, సుదర్శనం కోసం గతంలో ఇక్కడ పనని చేసిన తిరుపతి ఆర్‌జెసి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ పకడ్బందీగా ఏర్పాట్లు చేసారు. వ్యవస్థను రూపుదిద్దారు. ఐదేళ్ళ పాటు గాడితప్పిన ఆలయ పాలనను ఆయన 40రోజుల పాలనలో ఓ కొలిక్కి తెచ్చారు. దళారుల ఆటకట్టించారు. పలు సంస్కరణలు చేపట్టారు. మ్యానువల్ టిక్కెట్ల వ్యవహారానికి స్వస్తి చెప్పారు. ప్రతిదీ పారదర్శకత అంటూ కంప్యూటరైజ్ చేసారు. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పూజల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు .దాంతో రద్దీ చోటు చేసుకుంది. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం ఇక్కడ నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజల కోసం భక్తులు నిరీక్షించారు. ఉదయం నుంచి ఆలయంలోనూ, పట్టణంలో భక్తుల రద్దీ చోటు చేసుకుంది. ఆదివారం ఉదయం నుంచి భక్తులు రద్దీగా కనబడ్డారు. ఆదివారం కొత్తగా ఇఓగా బాధ్యతలు స్వీకరించిన టి.బాపిరెడ్డి ఇక్కడ భక్తులు, దర్శనాలు, అభిషేకాలు, సేవలకు సంబంధించి క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యంగా ఆలయంలో నిర్వహించే అభిషేకాలకు రద్దీ చోటు చేసుకుంది. ప్రత్యేకదర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించిన వారు 6వేలమంది కాగా రాహుకేతు దోష నివారణ పూజలు నాలుగు వేల ఐదు వందల మంది జరిపించుకున్నారు. అభిషేకాలకు రద్దీ ఏర్పడింది. రికార్డు స్థాయిలో 137 మంది అభిషేకాలు జరిపించుకోగా మహా న్యాస పూర్వక ఏకాదశ రుద్రభిషేకాలు 40 జరిగాయి. అర్చనలు 162, గోపూజలకు 35 మంది, శనీశ్వరాభిషేకాలు 87 జరిగినట్లు అధికారులు వివరించారు.

**రాహుకేతు పూజలకు నిరీక్షణ:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలకు విశేష స్పందన లభిస్తుంది. దేశ విదేశాల నుంచి వేల సంఖ్యలో భక్తులు వస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల సమస్యలు వచ్చిన తరువాత కానీ అర్థం కావటం లేదు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే సామన్య భక్తులు బస కోసం పడుతున్న తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడ రద్దీ రోజుల్లో గదులు వేలరూపాయలు పలుకుతుంటే వచ్చిన సామన్య భక్తులు ఏం చేయాలో దిక్కుతోచని స్థితి చోటు చేసుకుంటుంది.

## గాజుల అలంకరణతో దుర్గమ్మ అనుగ్రహం

### ఆగమోక్తంగా కార్తీకమాస పూజలు

### నేటి సాయంత్రం 2500మందికి అన్నప్రసాద వితరణ



**ఇంద్రకీలాద్రి, నవంబరు 3, ప్రభాతవార్త:** అమ్మల గన్నమ్మ బెజవాడ దుర్గమ్మ వారు ఆదివారం నాడు గాజుల అలంకరణలో భక్తులను అనుగ్ర హించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణ మంతా గాజులతో ముచ్చటగా అలంకరించారు. గాజుల అలంకరణతో శోభిస్తున్న దుర్గమ్మవారిని దర్శించుకోడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఇఓ కెఎస్ రామారావు ఏర్పాట్లు పర్యవేక్షించారు. దుర్గమ్మ వారి ఆలయంలోని ఉపాలయాలైన శ్రీ కామధేను మాత, శ్రీ నటరాజస్వామివారి ఆలయ ప్రాంగణంలో కూడా చూడముచ్చటగా గాజుల అలంకరించారు.

**శ్రీమల్లేశ్వరునికి కార్తీకమాస పూజలు:** దుర్గమ్మవారి ఆలయంలో పవిత్ర కార్తీకమాస పూజలు ఆదివారం ఆగమోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని ఇఓ వెలిగించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారా యణ, శివపంచాక్షరి, లక్ష్మిగణపతి జపములు, ప్రతిరోజూ ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊంజల్‌సేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ ఈనెల 5న నాగుల చవితి సందర్భంగా శ్రీ వల్లీదేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ స్వామివార్లకు పంచామృతాభిషేకం, భక్తులచే ప్రతిరోజూ సాయంత్రం 6.30గంలకు ఆర్జితసేవగా దీపోత్సవం, ఈనెల 15న కార్తీకపూర్ణిమ పర్వదినాన కోటి దీపోత్సవం, జ్వాలాతోరణం, పూర్ణిమసందర్భంగా గిరిప్రదక్షణ, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయంలో కృత్తికా దీపోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. ఈనెల 4, 11, 12, 15, 18, 25, 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చన్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు అని ఇఓ కెఎస్ రామారావు ప్రకటించారు.

**నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదానపథకానికి రు.1లక్ష విరాళాన్ని విజయవాడకు చెందిన రెడ్డి మేఘన తమ కుటుంబసభ్యులతో కలిసి ఆదివారం ఆలయ ఇఓ కెఎస్ రామారావుకు అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసిన తరువాత వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు. వేదపండి తులు వేదాశీర్వచనాలు పలికారు.

**దుర్గమ్మవారి సేవలో సిపి దంపతులు:** దుర్గమ్మను ఆదివారం పోలీస్ కమీషనర్ ఎస్‌వి రాజశేఖర్ బాబు దంపతులు దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు. వేదపండితులువేదాశీర్వచనాలు పలికారు.

**దుర్గమ్మను దర్శించుకున్న సిఎం ఛీఫ్ సెక్రటరీ:** దుర్గమ్మను ఆదివారం ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర దంపతులు దర్శించుకున్నారు. వారికి ఇఓ కెఎస్ రామారావు దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**దుర్గమ్మవారి సేవలో ఐఆర్‌ఎస్ అధికారి :** దుర్గమ్మను ఆదివారం ఐఆర్‌ఎస్ అధికారి, దుర్గమ్మ ఆలయ మాజీ ఇఓ వి కోటేశ్వరమ్మ దర్శించుకున్నారు. వారికి ఇఓ కెఎస్ రామారావు దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**దుర్గమ్మకు నృత్యనీరాజనం:** దుర్గమ్మ ఆలయంలో ఆదివారం సాయంత్రం కళావేదికపై రాజమహేంద్రవరంకు చెందిన శ్రీ గాయత్రి నృత్య కళానికేతన్ కళాకారులు భరతనాట్య నీరాజనం మరియు గుంటూరుకు చెందిన మహదేవ్ కూచిపూడి నాట్య క్షేత్రం కళాకారులు కూచిపూడి నృత్యనీరాజనం సమర్పించారు. అద్భుతంగా సాగిన ఈ నృత్యప్రదర్శనలను ముఖ్యమంత్రి ఛీఫ్ సెక్రటరీ ముద్దాడ రవిచంద్రన్ దంపతులు తిలకించి కళాకారులను అభినందించారు. **నేడు అన్నప్రసాద వితరణ:** దుర్గమ్మవారి ఆలయంలో పవిత్రకార్తీకమాసం మొదటి సోమవారం నవంబర్ 4న సాయంత్రం 7 గంటలకు శ్రీమల్లేశ్వర స్వామివార్ల ఆలయ ప్రాంగణంలో 2,500 మందికి అన్నప్రసాద వితరణ జరుగుతుందని ఇఓ రామారావు ప్రకటించారు.



ఆదివారం దుర్గమ్మను దర్శించుకున్న సిపి దంపతులు, ఐఆర్‌ఎస్ ఆఫీసర్ వి కోటేశ్వరమ్మ, సిఎస్ ముద్దాడ రవిచంద్ర దంపతులకు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఇఓ కెఎస్ రామారావు



## క్రీడల ఖిల్లా సిక్కోలు జిల్లా

### క్రీడాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

### రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలు ప్రారంభం

### కేంద్ర విమానయాన శాఖమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, స్పోర్ట్స్ అథారిటీస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ అనిమిని రావినాయుడు, ఎమ్మెల్యే గొండు శంకర్

**శ్రీకాకుళం, నవంబరు 3 ప్రభాతవార్త:** సిక్కోలు జిల్లా క్రీడలు ఖిల్లా అని కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, స్పోర్ట్స్ అథారిటీస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ అనిమిని రావినాయుడు, ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని కోడి రామ్మూర్తి స్టేడియంలో ఆదివారం 68వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ కోడి రామ్మూర్తి స్టేడియం త్వరలో పూర్తి చేస్తామన్నారు. పాత్రునివలసలో 33 ఎకరాలలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నామన్నారు. ఖేల్ ఇండియా పథకంలో ప్రతిపాదనలు పూర్తి చేశామని వివరించారు. నాలుగు ప్రత్యేక సింథటిక్ స్పోర్ట్స్ మైదానాలు నిర్మిస్తున్నామన్నారు. క్రీడా వికాస ప్రాంగణాలు పూర్తి చేస్తామని, మన జిల్లాకు చెందిన అంతర్జాతీయ క్రీడాకారిణి కరణం మల్లేశ్వరి సహాయాన్ని కోరామని పేర్కొన్నారు. జిల్లాలో క్రీడాభివృద్ధికి ఆమె సమయాన్ని వెచ్చిస్తామన్నారని తెలిపారు. క్రీడాకారులు క్రమశిక్షణతో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడల్లో రాణించిన వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. స్పోర్ట్స్ అథారిటీస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ అనిమిని రావినాయుడు మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థులను క్రీడల వైపు వెళ్లేలా ప్రోత్సహిం చాలని సూచించారు. క్రీడలతో శారీరక మానసిక ఉల్లాసం కలుగుతుందని పేర్కొన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులను తరగతి గదులకే పరిమితం చేసి వారిని మానసికంగా తీవ్ర ఇబ్బం దులకు గుర్తి చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం పోటీలకు సంబంధించిన క్రీడాజ్యోతిని వెలిగించారు. అనంతపురం, చిత్తూరు, ఈస్ట్ గోదావరి, గుం టూరు, కడప, కృష్ణ, కర్నూలు, నెల్లూరు, ప్రకాశం, విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం, వెస్ట్ గోదావరి జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొని చేసిన మార్చ్‌ఫాస్ట్ చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి తిరుమల చైతన్య, డీఎస్‌డిఓ శ్రీధర్, కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.




ఆదివారం రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ప్రారంభ సమావేశంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

## పకడ్బందీగా దూరవిద్య పరీక్షలు

### దూరవిద్య డైరెక్టర్ ఆచార్య వి.వెంకటేశ్వర్లు వెల్లడి

### ఆదివారం పలు పరీక్షా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబరు 3, ప్రభాతవార్త :** వర్సిటీలో నిర్వహిస్తున్న దూరవిద్య పరీక్షలు పకడ్బందీగా జరుగుతున్నాయని దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వెంకటేశ్వర్లు వెల్లడించారు. అక్టోబర్ 27నుంచి దూరవిద్య కేంద్రం పరీక్షలు రాష్ట్రవ్యాప్తంగా 114కేంద్రాల్లో జరుగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక బృందాలు ఆయా పరీక్షా కేంద్రాలను తనిఖీ చేస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగానే డైరెక్టర్ గా తాను తాడికొండలోని బిఎస్ ఎస్‌బి కళాశాల, యూనివరి ్సటీ ఎదురుగా ఉన్న ప్రబల లక్ష్మీ నారాయణ మెమోరియల్ డిగ్రీ కళాశాల్లో జరుగుతున్నపరీక్షా కేంద్రాలను తనిఖీ చేసినట్లు పేర్కొన్నారు. కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ రామచంద్రన్ మాట్లాడుతూ పరీక్షల్లో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే సంబందిత పరీక్షా కేంద్రాలను వెంటనే రద్దు చేస్తామని దూరవిద్య కేంద్రం పరీక్షల కోఆర్డినేటర్ ప్రొఫెసర్ రామచంద్రన్ హెచ్చరించారు. కరూ ్నలు జిల్లాలో జరుగుతున్న పరీక్షలపై వస్తున్న ఫిర్యాదులను దృష్టిలో పెట్టుకొని విశ్వవిద్యాలయం నుండి ప్రత్యేక స్క్వాడ్ లను ఆదివారం హుటాహుటిన సంబంధిత పరీక్షా కేంద్రాలకు పంపించామన్నారు. అలాగే రీజనల్ కోఆర్డినేటర్లు అబ ్జర్వర్ల సాయంతో పరిశీలించి, పరీక్షలను సజావుగా నిర్వహించాలని ఎగ్జామ్ సెం టర్ అధికారులను హెచ్చరించారు.



పరీక్షా కేంద్రాలను తనిఖీ చేస్తున్న డైరెక్టర్ ఆచార్య వి.వేంకటేశ్వర్లు

## నేడు తెలంగాణలో వర్షాలు, పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 3:** తెలుగు రాష్ట్రాలకు వానలు వీడటం లేదు. ఈ క్రమంలో ఉపరితల ఆవర్తనం కారణంగా తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల భారీ వర్షాలు కురిసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ అధికారులు మరోసారి తెలంగాణ ప్రజలకు రెయిన్ అలర్ట్ జారీ చేశారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో సోమవారం వర్షాలు పడతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యపేట, మహబూబాబాద్, మహ బూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారా యణపేట, గద్వాల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మిగతాచోట్ల మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ క్రమంలో రైతులు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు.

## రేవంత్‌రెడ్డి మోడీని తిట్టినా బిజెపి నేతలు మౌనం

### ఒవైసీని ముస్లిం సోదరులే పట్టించుకోరు: మాజీమంత్రి జగదీష్‌రెడ్డి



ఆదివారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న మాజీమంత్రి జగదీష్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 3:** తెలంగాణలో రైతాంగం పరిస్థితి రోజురోజుకు దిగజారుతోంది. దొంగ లెక్కలతో రుణమాఫీ చేశామని ప్రభుత్వం అంటోందని మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. రుణమాఫీని దేశం మొత్తం చెప్పుకునే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తోందని, రైతు భరోసా ఇవ్వమని రైతులు మొత్తుకుంటున్నా పట్టించుకోవడం లేదన్నారు. రైతులు పండించిన పత్తిని ప్రభుత్వం కొనడం లేదని, వరి ధాన్యం కేంద్రాలు లేకపోవడంతో రైతులు ధాన్యం కల్లాల్లో ఆరబోసు కుంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటి వరకు మిల్లర్లతో చర్చలు చేయలేదువరి ధాన్యం, పత్తి కొనుగోళ్లపై సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటి వరకు సమీక్ష చేయలేదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో దొడ్డు వడ్లకు బోనస్ ఇవ్వాలని రైతులు కోరుతున్నారని, రైతులు రోడ్లపై వరి ధాన్యం ఆరబెడుతున్నారని పేర్కొన్నారు. పత్తి రైతులకు కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ద్రోహం చేశాయని, ప్రభుత్వం సీసీఐ నుండి కిలో పత్తి ఇప్పటి వరకు కొనలేద న్నారు. సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు మాత్రం ఇతర రాష్ట్రాల్లో ఎంజాయ్ చేస్తున్నారని, పక్క రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ పత్తి పంటకు కేంద్రం 7,000 మద్దతు ధర ప్రకటించిందని, గుజరాత్ లో పత్తి పంటకు 8,000 మద్దతు ధర ఇస్తున్నారన్నారు. ఫోర్త్ సిటీ, ఫిఫ్త్ సిటీ అంటూ కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి మోదీని తిట్టినా బీజేపీ నేతలు సైలెంట్‌గా వున్నారని, రేవంత్ రెడ్డిని విమర్శించే మొగోడు బీజేపీలో లేడని వ్యాఖ్యానించారు. రైతు రుణమాఫీ అందరికీ కాలేదని వ్యవసాయ శాఖ మంత్రి అంటుంటే, రెండు లక్షల మందికి రుణ మాఫీ అయిందని సీఎం రేవంత్ రెడ్డి దబాయిస్తున్నారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి తప్పులను సోషల్ మీడియా ఎత్తిచూపుతోందని, ప్రజల గొంతు మీడియా మారుతోందని, రేవంత్ రెడ్డికి ముందుంది ముసళ్ళ పండుగ అని పేర్కొన్నారు. పరిపాలనలో రేవంత్ రెడ్డి నైజం బయట పడిందని, ఢీల్లికి మూటలు పంపడంలో రేవంత్ రెడ్డి, మంత్రులు పోటీ పడుతున్నారని వ్యాఖ్యానించారు. విద్యుత్ కమీషన్ చైర్మన్ మదన్ బీ లోకూర్ విచారణ చేయకుండా నివేదిక ఎట్లా ఇస్తారు? విద్యుత్ కమీషన్ విచారణ పూర్తి చేసినట్లు ప్రభుత్వం అధికారికంగా చెప్పిందని, మా వివరణ చైర్మన్ తీసుకోలేదన్నారు. కమీషన్ వేస్తున్నట్లు సీఎం అసెంబ్లీలో ప్రకటించారుకమీషన్ విచారణ పూర్తి అయితే అసెంబ్లీలో వివరాలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ముందు చిల్లర వేషాలు వేయలేరుదొంగతనంగా ఎందుకు లీకులు ఇస్తున్నారని ప్రశ్నించారు. మమ్మల్ని జైల్లో వేసే ఆలోచన వస్తే ఆలస్యం ఎందుకు? మమ్మల్ని జైల్లో పెట్టడానికి భయపడుతున్నారా అని ప్రశ్నించారు. కేసీఆర్ 24 గంటల కరెంటు ఇచ్చినందుకు జైల్లో పెడతారా? నివేదికలో ఏముందదని ముందే లీకులు ఇస్తున్నారుఅని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఏడాది సంబరాల్లో రాహుల్ గాంధీ పోలీసులు లేకుండా అశోక్ నగర్‌లో నిరుద్యోగుల వద్దకు, రైతుల వద్దకు రావాలి అని సూచించారు. కాంగ్రెస్‌ప్రభుత్వానికి ప్రజలు తిథి పెట్టడానికి రెడీగా ఉన్నారని పేర్కొన్నారు. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసిని ముస్లిం సోదరులే పట్టిచుకోరని, ఆయన గురించి మాట్లాడటం వేస్ట్ అని ఒక ప్రశ్నకు సమాధానం అన్నారు.

## ఆందోళన బాటలో హోంగార్డులు



### జిల్లాల వారీగా బుజ్జగిస్తున్న అధికారులు

### హెచ్‌ఆర్‌ఎంఎస్, ఎస్‌పిఎ అమలుకు, ఆర్డర్లీ వ్యవస్థ రద్దుకు హోంగార్డుల డిమాండ్

### రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు సన్నాహాలు


**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో హోంగార్డులు మరో సారి ఆందోళన బాట పట్టేందుకు సిద్దమవుతున్నారు. ఎనిమిదేళ్ల క్రితం రాష్ట్రవ్యాప్తంగా హోంగార్డులు తమను పర్మనెంట్ చేయాలని ఆందోళ నకు దిగడం, ఉద్యోగాలకు దూరంగా వుండడం తెలిసిందే. ఆ తరువాత సర్కారు దిగివచ్చి వేతనాలు పెంచడంతో పాటు కొన్ని సమస్యలను పరిష్కరించేందుకు హామీ ఇవ్వడంతో ఈ హోంగార్డులు తమ ఆందోళనను విరమించారు. అయితే అప్పట్లో ఇచ్చిన హామీలు ఇప్పటికీ నెరవేరక పోవ డంతో హోంగార్డులు మరోమారు ఆందోళన బాట పట్టేందుకు రెడీ అవుతున్నారు. హోంగార్డుల ప్రధాన డిమాండ్ హ్యూమన్ రిసర్చ్ మేనేజ్‌మెంట్ సిస్టం (హెచ్‌ఆర్‌ఎంఎ స్), స్పెషల్ పోలీసు అసిస్టెంట్ (ఎస్‌పిఎ)ను వెంటనే అమలు చేయడంతో పాటు ఆర్డర్లీ వ్యవస్థను పూర్తిగా రద్దు చేయడం. ఇదే విషయమై నెల రోజులుగా రాష్ట్ర వ్యాప్తం గా హోంగార్డులు అన్ని జిల్లాలలో అంతర్గతంగా నిరసనలు చేబట్టగా అక్కడి అధికారులు వీరిని బుజ్జగించసాగారు. అయితే ఈ బుజ్జగింపులో ఎలాంటి ప్రయోజనం లే క పోవడంతో శనివారం నాడు హోంగార్డుల తరపున వారి భార్యలు ధర్నా చౌక్ వద్ద నిరసనకు దిగి సర్కారుకు షాక్ ఇచ్చారు. తమ డిమాండ్లు వెంటనే పరిష్కరించకుంటే హోంగార్డులు బెటాలియన్ సిబ్బంది తరహాలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు దిగేందుకు సిద్దమవుతున్నారని తెలిసింది. రాష్ట్రంలో హోంగార్డుల సమస్యలు నానా టికి తీసికట్టు అన్న చందాన మారింది. బిఆర్‌ఎస్ హయాంలో హోంగార్డులకు వేతనం పెరగడం మినహాయించి ఇతరత్రా డిమాండ్లు ఏవి పరిష్కరిం చబడలేదు. హోంగార్డులు మొదటి నుంచి కోరుతున్నది హెచ్‌ఆర్‌ఎంఎస్ విధానాన్ని. ఈ విధానం అమలయితే రాష్ట్రంలో వున్న హోంగార్డు లు ఎంత మంది...? అనేది తేలడంతో పాటు ఎవరు ఎక్కడ పనిచేస్తున్నారనేది తెలిసి పోతుందని హోంగార్డుల వాదన. కానీ ఉన్నతాధికారులు హెచ్‌ఆర్‌ఎంఎస్ అమ లుకు అయిష్టంగా వున్నారని హోంగార్డులు చెబుతున్నారు. ఈ విధానం అమలయితే ఉన్నతాధికారులు, విశ్రాంత అధికారుల ఇళ్లలో ఆర్డర్లీగా పనిచేస్తున్న హోంగార్డుల వివరాలు బయటకు వస్తాయని, అందుకే దీనిని వారు అమలు చేయడం లేదని హోంగార్డులు అంటున్నారు, రాష్ట్రంలో పోలీసు శాఖలో ఆర్డర్లీ వ్యవస్థను సర్కారు చా లా కాలం క్రితమే రద్దు చేసినా అనధికారికంగా అమల్లో వుందని హోంగార్డులు చెబుతున్నారు. ఒక్కో ఉన్నతాధికారి వద్ద ఐదుగురు నుంచి 10 మంది అంతకు పైగా హోంగార్డులు అనేక రకాల పనులు చేస్తున్నారని శనివారం నాడు ధర్నాచౌక్ వద్ద ఆందోళన చేసిన హోంగార్డుల భార్యలు తెలిపారు. ఉన్నతాధికారుల ఇళ్లలో తమ భర్త లు పాచీ పనులు కూడా చేయాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. హెచ్‌ఆర్‌ఎంఎస్ విధానం ఇలావుంటే ఎస్‌పిఎ విధానం అమలుకు 2017లో అప్పటి హో ం శాఖ ముఖ్య కార్యదర్శి రాజీవ్ త్రివేది ఒక ఫైల్‌ను సిద్ధం చేశారని, అయితే ఏ కారణం చేతనో దీనిని సర్కారు ఇంతవరకు అమలు చేయలేదని వారంటున్నారు. ఈ విధానం అమలు చేయడం వల్ల సీనియారిటీ, మంచి నడవడిక కలిగిన హోంగార్డులను స్పెషల్ పోలీసు అసిస్టంట్లుగా పోలీసు శాఖలో నాలుగవ తరగతి ఉద్యోగులుగా నియమితులయ్యే వీలుందని హోంగార్డులంటున్నారు. ఈ విధానం అమలుకు ఒక దశలో సర్కారు కూడా అంగీకరించిందని, అయితే కొందరు ఉన్నతాధికారుల అయిష్టం కారణంగా ఇది అమలు కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రధాన డిమాండ్లు హెచ్‌ఆర్‌ఎంఎస్, ఎస్‌పిఎ అమలుకు సర్కారు వెంటనే చొరవ తీసు కోవాలని వారు కోరుతున్నారు. బెంగాల్, ఎపి, మిజోరం, అండమాన్ నికోబార్‌లో ఎస్‌పిఎ విధానం అమల్లో వుందని హోంగార్డులు చెబుతున్నారు. ఏడాది క్రితం సై దాబాద్‌లో హోంగార్డు రవీందర్ ఆత్మహత్య చేసుకున్న సమయంలో నాటి పిసిసి అధ్యక్షుడు ప్రస్తుత సిఎం రేవంత్ రెడ్డి రవీందర్ కు టుంబాన్ని పరామర్శించిన సమ యంలో తమ డిమాండ్లకు మద్దతు ఇచ్చారని హోంగార్డులు గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిపెస్టోలో హోంగార్డుల డిమాండ్లు కూడా వున్నాయని, అయితే రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చి ఏడాది కావస్తున్నా తమ సమస్యలకు మోక్షం లభించలేదని వారు వాపోయారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత 650 మం ది వరకు హోంగార్డులు చనిపోతే వారి కుటుంబీలకు కారుణ్య నియామకాన్ని వర్తింప చేయలేదని, ఎపి సహ దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో హోంగార్డులు చనిపోతే వారి కుటుంబాల్లో ఒకరికి కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇస్తుండగా తెలంగాణలో 2016 నుంచి ఇవ్వడం లేదని వారంటున్నారు. 2020లో హోంగార్డుల వే తనాన్ని పెంచిన తరువాత ప్రతీ ఏడాది వెయ్యి రూపాయల ఇంక్రిమెంట్ ఇస్తానని ఇచ్చిన హామీ నెరవేరలేదని, 30 శాతం పిఆర్‌సి అమలు చేస్తున్నామని సర్కారు చెబుతుందని హోంగార్డులు అంటున్నారు. దీనివల్ల తమకు కొంత వేతనం పెరిగినా చేస్తున్న పనికి ఇది చాలా తక్కువగా వుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. హోంగార్డులకు చాలాచోట్ల ఐడి కార్డులు ఇవ్వడం లేదని అధికారుల నుంచి నిత్యం వేధింపులు తప్పడం లేదని వారు వాపోయారు. విధి నిర్వహణలో ఎవరైనా హోంగార్డులు చనిపోతే ఎలాంటి నష్ట పరిహారం ఇవ్వడం లేదని వారు చెబుతున్నారు. సర్కారు కొత్తగా ప్రకటించిన యంగ్ ఇండియా పోలీసు స్కూల్‌లో హోంగార్డుల పిల్లలకు రిజర్వేషన్లు ఇస్తామని సర్కారు ప్రకటించినా జిఓలో మాత్రం ఈ విషయాన్ని వెల్లడించలేదని వారు ఆవేదన చెందారు. తమ డిమాండ్ల సాధనకుత్వరలో రాష్ట్ర వ్యాప్తంగా శాంతియుతంగా ఆందోళన చేబట్టనున్నట్లు వారు తెలిపారు.

4-11Pg5.qxd:4-11Pg5.qxd 1/1/02 8:03 AM Page 1



# అక్రమ చొరబాటుదారులను తరిమికొడతాం

## జార్ఖండ్‌లో బిజెపి మేనిఫెస్టో విడుదలచేసిన హోంమంత్రి అమిత్‌షా



**రాంచి, నవంబరు 3:** జార్ఖండ్‌లోకి చట్టవ్యతిరేకంగా వస్తున్న చొరబాటుదారులను తరిమి కొడతామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. హేమంత్‌సోరెన్ పాలనలో అక్రమ వలసదారులు పెరుగుతున్నారని, అందువల్ల సంతాల్ పరగణాలో గిరిజన జనాభా తగ్గిపోతున్నదని ఆందోళన వ్యక్తంచేసారు. బిజెపి అధికారంలోకి వస్తే రాష్ట్రంలో చొరబాటుదారులు ఆక్రమించుకున్న భూమిని తిరిగి స్వాధీనంచేసుకోడానికి చట్టం తెస్తుందని హామీ ఇచ్చారు. అక్రమార్కులు జార్ఖండ్‌లోకి వచ్చి ఆడబిడ్డలను ప్రలోభపెట్టి పెళ్ళిళ్లు చేసుకునిభూములు ఆక్రమించుకుంటున్నారని షా ఆగ్రహం వ్యక్తంచేసారు. దీన్ని అరికట్టకపోతే రాష్ట్ర సంస్కృతికి ఉపాధికి ఆడబిడ్డలకు భద్రత ఉండదని అన్నారు. రాష్ట్రంలో ఉమ్మడి పౌర స్మృతి ప్రవేశపెడతామని అయితే గిరిజనులను ఆబిల్లుకు దూరంగా ఉంచుతామన్నారు. రాంచీలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న అమిత్‌షా సంకల్ప్‌పత్ర పేరిట బిజెపి ఎన్నికల మేనిఫెస్టె విడుదలచేసారు. అన్ని రాజకీయ పార్టీలకు భిన్నంగా బిజెపి సంక్షేమపథకాలు అమలు చేస్తోందని, బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలుచేస్తున్నామనరి అన్నారు. పేపర్ లీక్‌లకు పాల్పడుతున్నవారిపై సిబిఐ, సిట్ సోదాలు నిర్వహించి దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అధికారంలో ఉన్న జార్ఖండ్‌ముక్తి మోర్చా ప్రభుత్వం చొరబాటు దారులను ప్రోత్సహిస్తోందని ఆగ్రహం వ్యక్తంచేసారు. ప్రజలకు భద్రత కల్పించడంలో ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ విఫలం అయ్యారని మండి పడ్డారు. వారికి తగిన బుద్ధిచెప్పాలంటే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బిజెపిని గెలిపించాలని కూడా కోరారు. జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలు ఎన్డీయే, ఇండియా కూటములకు అగ్నిపరీక్షగానే ఉన్నాయి. జెఎంఎం అధినేత హేమంత్‌సోరెన్ ఆధ్వ ర్యంలోని ఇండియా కూటమితోపాటు జైరామ్ మహతో ఏర్పాటుచేసిన కూటమి బిజెపికి సవాల్ విసురుతుంటే హిందూత్వంతోపాటు జెఎంఎం నేతల అవినీతి అంశాలు ఇండియా కూటమిని కలవరపెడుతున్నాయి. జార్ఖండ్‌లో మొత్తం 81 అసెంబ్లీస్థానాలకు రెండు విడతలుగా అంటే 13,20న పోలింగ్ 23న లెక్కింపు ఫలితాలు వెల్లడి అవుతాయి. ఇక బిజెపి తన మేనిఫెస్టోలో రూ.500కే గ్యాస్ సిలిండర్; ఐదేళ్లలో ఐదు లక్షల ఉద్యోగావకాశాలు, మహిళలకు ప్రతినెలా 2100, ఉమ్మడి పౌరస్మృతి అమలు వంటివి చేర్చింది.

# అధ్యక్ష పదవిలోకి రాగానే ద్రవ్యోల్బణం అంతంచేస్తా



## నార్త్‌కరోలినాలో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్

**న్యూయార్క్, నవంబరు 3:** అమెరికాలో అధ్యక్ష ఎన్నికల ప్రచారం చివరిదశకు చేరుకుంది. అభ్యర్థులు డొనాల్డ్‌ట్రంప్, కమలా హ్యారిస్‌లు పోటాపోటీగా ర్యాలీలు నిర్వహిస్తున్నారు. రిపబ్లిక్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్‌ట్రంప్ స్వింగ్‌స్టేట్ నార్త్‌కరోలినాలోని గ్రీన్స్‌బోరోలో ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. ఎన్నికలు జరిగిన తర్వాత ప్రజల ఓట్లతో గెలిచి అధ్యక్ష పీఠం ఎక్కుతానని ట్రంప్ ధీమా వ్యక్తంచేసారు. తాను అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే దేశంలో ద్రవ్యోల్బణాన్ని అంతంచేస్తానని, విపరీత చర్యలకు పాల్పడే నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజలు తమ ఓటుతో హ్యారిస్‌ను ఇంటికి సాగనంపాలని ఆమె ఓటమితోనే అమెరికా రక్షణ సాధ్యమవుతుందన్నారు. తాను అధికారంలోకి వస్తే పన్నులను తగ్గిస్తానని, వేల అమెరికన్ కంపెనీలను వెనక్కితెచ్చి కార్మికుల వేతనాలను పెరిగేలా చర్యలు తీసుకుంటానని అన్నారు. కమలా హ్యారిస్ అధికారంలోకి వస్తే అమెరికాలో అభివృద్ధి కుంటుపడుతుందని, ఆర్థిక వ్యవస్థ పతనం అవుతుందని విమర్శించారు. దానివల్ల అమెరికన్లకు కోలుకోలేని దెబ్బతగులుతుందని హెచ్చరించారు. ఈనెల 5వ తేదీ అధ్యక్ష ఎన్నికలు జరుగుతాయి. పలు ప్రాంతాల్లో ముందస్తు ఓటింగ్ కూడా కొనసాగుతోంది. ఇప్పటికే 6.1 కోట్లమంది ప్రజలు ఓటుహక్కును వినియోగించుకున్నారు. కాగా అధ్యక్ష అభ్యర్థుల మధ్య గట్టి పోటీ నెలకొంది. మరోవైపు జార్జియా, నార్త్‌కరోలినా ప్రాంతాల్లో హ్యారిస్ ట్రంప్‌లమధ్య గట్టి పోటీ ఉన్నట్లు తాజా సర్వేలు వెల్లడిస్తున్నాయి. జార్జియాలో ట్రంప్‌నకు 48శాతం, హ్యారిస్‌కు 47శాతం మద్దతున్నారు. ఇక నార్త్‌కరోలినాలో హ్యారిస్‌కు 48శాతం, ట్రంప్‌నకు 47శాతం మద్దతుగా ఉన్నట్లు సర్వేలో తేలింది. 2008 ఎన్నికల్లో డెమొక్రటిక్ నుంచి అధ్యక్షరేసులో ఉన్న ఒబామాకు నార్త్‌కరోలినా మద్దతిచ్చింది. అయితే తర్వాత ఎన్నికలనుంచి రిపబ్లికన్ అభ్యర్థులకు మద్దతుగా నిలవడం గమనార్హం.

# వయనాడ్ ప్రజల్లో పోరాట పటిమ ఎక్కువ..

## అందుకే రాహుల్‌ను వెన్నంటి నిలిచారు: ఎన్నికల ప్రచారంలో ప్రియాంకగాంధీ



**వాయనాడు, నవంబరు 3:** కేరళలోని వాయనాడు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న ప్రియాంకగాంధీ వాద్రా తన ప్రచారాన్ని ఉధృతంచేసారు. వాయనాడు ప్రజలకు పోరాడే ధైర్యం ఎక్కువ అని ప్రశంసించారు.అదేసమయంలో బిజెపి సర్కారుపైనా తీవ్ర విమర్శలు చేసారు.

మోడీ ప్రభుత్వం ప్రజాసంక్షేమం కోసం కాకుండా వ్యా పారవేత్తల ప్రయోజనాల కోసమే పని చేస్తోం దంటూ వ్యాఖ్యలు చేసారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో ప్రియాంక మాట్లాడుతూ వాయ నాడు ప్రజలు అణిచివేతదారులకు వ్యతిరేకంగా పోరాడుతున్నారని, ఏ మతానికి చెందిన వారైనా అందరూ కలిసి జీవించే భూమి వాయనాడు అని పజాస్సి రాజా, తలక్కల్‌చంతు, ఎడచెన కుంకన్ వంటి నాయకుల స్ఫూర్తి కలిగిన బల మైన చరిత్ర మీకు ఉందని, మీరు ఎల్ల ప్పుడూ సరైన దానికోసం పోరాడారని అణిచి వేతకు వ్యతిరేకంగా గళమెత్తారని కొనియాడారు. అదే సమయంలో బిజెపిపై విమర్శల దాడి చేసారు. తన వ్యాపార మిత్రులకోసమే మోడీ ప్రభుత్వం పనిచేస్తోందని, దేశంలో నిరుద్యో గుల గురించి మోడీ సర్కారు ఏనాడూ ఆలో చించదని, మెరుగైన ఆరోగ్యం, విద్యకోసం ఎలాంటి కార్యాచరణ లేదన్నారు. ప్రజలకు మంచి చేయాలనే ఆలోచనే బిజెపికి ఉండదని, ఏంచేసైనా అధికారంలో ఉండాలన్నదే వారి లక్ష్యమని ప్రజలను విడగొట్టడం, విద్వేషాన్ని వ్యాప్తిచేయడం, ప్రజాస్వామిక సంస్థలను నీరుగార్చడం ద్వారా అధికారంలో కొనసాగడమే మోడీ సర్కారు లక్ష్యంగా పెట్టుకుందని ఆరోపిం చారు. అలాగే రాహుల్ గాంధీని విమర్శించడమే బిజెపి పనిగా పెట్టుకోవడంతో ఆయన ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని చెప్పారు. కానీ వాయనాడు ప్రజలకు రాహుల్ నిరంతరం అండగానే ఉన్నారని ప్రశంసించారు.

ఈనెల 13వ తేదీ వాయనాడు పార్లమెంటు స్థానానికి ఉప ఎన్నిక జరుగుతోంది. కాంగ్రెస్ తరపున ప్రియాంకగాంధీ బరిలో ఉండగా బిజెపి తరపున నవ్య హరిదాస్‌పోటీలో ఉన్నారు. ఇక కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రియాంక గాంధీ తొలిసారి ఎన్నికల బరిలోకిదిగుతున్న అంశం తెలిసిందే.

# ఇరాన్‌ను ప్రతిఘటించేందుకు అమెరికా భారీ యుద్ధవిమానాలు రెడీ

**వాషింగ్టన్, నవంబరు 3:** అమెరికాకు చెందిన అతి పెద్ద యుద్ధవిమానాలు బి-52 స్ట్రాటోఫోర్ట్రెస్‌లు పశ్చిమాసియాకు చేరాయి. అమెరికా సైన్యంలోని సెంట్రల్ కమాండ్ ఈ సమాచారం ధృవీకరించింది. ఇరాన్‌ను ఎదుర్కొనేందుకు తాము ఈ విమానాలను మొహరిస్తామని అగ్రరాజ్యం హెచ్చరించిన 24 గంటల్లోనే ఇవి గల్ఫ్‌ప్రాంతానికి చేరుకోవడం విశేషం. మినాటో ఎయిర్ బేస్‌లోని 5వ బాంబ్ వింగ్‌కు చెందిన బి-52 ప్రయోజనాలను దెబ్బతీయాలనిప్రయత్నిస్తే అడ్డుకుని మావారిని కాపాడుకోడానికి అన్నిరకాల చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమాచారం తెలిసినవెంటనే ఇరాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. అగ్రరాజ్యానికి గుణ పాఠం చెపుతామని ఆదేశ సుప్రీం నేత అలీఖమేనీ హెచ్చరించారు. అణునవిధానాన్ని పునఃపరిశీలన చేయాల్సి ఉంటుందని ఖమేనీ సలహాదారు కమాల్ ఖర్రాజ్ పేర్కొన్నారు. ఇరాన్‌ప్రకటన



స్ట్రాటజిక్ బాంబర్లు ఇపుడే సెంట్రల్‌కమాండ్ ప్రాంతానికిచేరాయి. అని సెంట్‌కామ్ ఎక్స్‌లో పోస్టుచేసింది. బాంబర్లను ఆప్రాంతానికి పంపించామని వీటితోపాటు ఫైటర్‌జెట్లు, ట్యాంకర్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు, బాలిస్టిక్ మిసైల్స్‌ను కూడా తరలించింది. పెంటగాన్‌ప్రతినిధి మేజర్ జనరల్ పాట్‌రైడర్ మాట్లాడుతూ ఇరాన్ దాని మద్దతున్న సంస్థలు అమెరికా సైన్యం లేదా మా దేశ తర్వాత ఇజ్రాయెల్‌కమాండోలు లెబనాన్‌లోని పలుప్రాంతాల్లో దాడులుజరిపారు. లెబనాన్ తీరంలో ఒక హెజ్‌బొల్లా సీనియర్ కమాండెంట్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడులను లెబనాన్ తీవ్రంగా పరిగణించింది. ఐక్యరాజ్య సమితికి ఫిర్యాదు చేసింది. దీనిపై లెబనాన్ సైన్యం, ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక దళం సంయుక్త దర్యాప్తును ప్రారంభించాయి.



# యుపి సిఎం యోగికి బాబా సిద్ధిఖీ గతే

## ముంబై పోలీసులకు బెదరింపు సందేశం

**లక్నో, నవంబరు 3:** ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోడి ఆదిత్యనాథ్‌ను హత్య చేస్తామంటూ ముంబయి పోలీసులకు బెదరింపు సందేశం వచ్చింది. 'బాబా సిద్ధిఖీలాగే యుపి సిఎంను చంపుతాం' అంటూ దుండుగులు అందులో హెచ్చరించారు. ఆయన పది రోజుల్లో సిఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం పోలీసు కంట్రల్ రూమ్‌కు ఈ మెసేజ్ వచ్చినట్లు తెలుస్తోంది. గత నెలలో మహారాష్ట్ర ఎన్సీపి పవార్ వర్గం నేత బాబా సిద్ధిఖీని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ సభ్యులు కాల్చి చంపిన విషయం తెలిసిందే. బాలీవుడ్ స్టార్ సల్మాన్‌తో సన్నిహితంగా ఉన్నందుకే చంపామని నిందితులు చెప్పారు. ఆ తర్వాత నుంచి పలువురికి లారెన్స్ గ్యాంగ్ నుంచి బెదరింపులు వచ్చాయి. సిద్ధిఖీ కుమారుడు జీశాన్ కూడా హిట్‌లిస్ట్‌లో ఉన్నట్లు వార్తలొచ్చాయి. ఈ నేపథ్యంలో ఇటీవలే అతడికి కూడా బెదరింపు కాల్స్ వచ్చాయి.

**గంటల్లోనే నిందితురాలి అరెస్టు:** ఈ బెదరింపులను తీవ్రంగా పరిగణించిన ముంబై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఫాతిమా ఖాన్ అనే మహిళ ఫోన్ నుంచి ఈ మెసేజ్ వచ్చినట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. బిఎస్‌సి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ పూర్తి చేసిన ఆమె ఇటీవల కాలంలో తీవ్రమైన మానసిక సమస్యలతో బాధపడుతున్నట్లు గుర్తించారు. థానేలోని ఉల్హాస్‌నగర్‌కు చెందిన నిందితురాలి వయస్సు 24 సంవత్సరాలు. ఆమె తండ్రి టింబర్ వ్యాపారి.

# పాక్‌లో అదుపుతప్పి లోయలో పడిన బస్సు..

## దుర్ఘటనలో ఏడుగురు మృత్యువాత

**పెషావర్, నవంబరు 3:** పాకిస్థాన్‌లో ఘోర ప్రమాదం జరిగింది. వేగంగా వెళ్తున్న ఓ బస్సు ఆకస్మాత్తుగా అదుపుతప్పి లోయలో పడిపోయిన ఘటన వాయువ్య పాకిస్థాన్‌లో చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఏడుగురు దుర్మరణం చెందగా మరో ఆరుగురికి గాయాలయ్యాయి. ఖైబర్ పఖ్తుంఖా ప్రావిన్స్‌లోని బునెర్ జిల్లాలో ఒక బస్సు బ్రేకులు ఫెయిల్ కావడంతో అది అదుపుతప్పి లోయలో పడిపోయిందని పోలీసులు తెలిపారు. పోలీసులు, రెస్క్యూ బృందం తక్షణమే ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించారు. మరోవైపు ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో మరో ఘటన చోటుచేసుకుంది. కొందరు గుర్తుతెలియని ముష్కరులు రెండు వేర్వేరు భద్రతా దళాల కాన్వాయ్‌లపై మెరుపుదాడి చేశారు. ఈ దాడిలో ఒక అధికారిసహా 16 మంది సైనికులు గాయపడ్డారు. క్షతగాత్రులు ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. దక్షిణ వజీరిస్థాన్ జిల్లాలోని సర్వేకై ప్రాంతంలో భద్రతా బలగాల కాన్వాయ్‌పై ముష్కరులు దాడి చేశారని, 16 మంది భద్రతా సిబ్బంది గాయపడ్డారని పాకిస్థాన్ అధికారులు తెలిపారు. గాయపడిన వారిలో కెప్టెన్ ర్యాంక్ అధికారి కూడా ఉన్నారన్నారు. కరక్ జిల్లా నుంచి కాబూల్ ఖేల్‌లోని అణు విద్యుత్ ప్రాజెక్టు ప్రాంతానికి కాన్వాయ్ తరలిస్తుండగా, లక్కి మార్వాట్ జిల్లాలోని దర్రా తుంగ్ చెక్‌పోస్టు సమీపంలో మరో దాడి జరిగింది. ఈ దాడిలో ఐదుగురు జవాన్లకు గాయాలయ్యాయి.

# జమ్ముకాశ్మీర్ బిజెపి చీఫ్‌గా సత్‌శర్మ

## బిజెపి నేషనల్ కమిటీ సభ్యునిగా రవీంద్రరైనా



**శ్రీనగర్, నవంబరు 3:** ఎన్నికలు ముగిసిన వెంటనే జమ్ముకాశ్మీర్‌లో బిజెపి పార్టీ ప్రక్షాళనచేపట్టింది. ఇప్పటివరకూ రాష్ట్ర బిజెపి చీఫ్‌గా పనిచేసిన రవీంద్రరైనాను మార్చి సత్‌శర్మను కొత్త పార్టీ చీఫ్‌గా నియమించింది. పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా ఈమేరకు ఒక ప్రకటన చేస్తూ ప్రస్తుత అధ్యక్షుడు రవీంద్ర రైనా స్థానంలో సత్‌శర్మనునియమించినట్లు ప్రకటించారు. ఫైర్‌బ్రాండ్ పార్టీ నాయకుడిగా పేరున్న రైనా జమ్ముకాశ్మీర్ పార్టీ చీఫ్‌గా ఆరేళ్లపాటు కొనసాగారు. రాజౌరిలోని తన సొంత నియోజకవర్గం నౌషేరానుంచి కూడా ఆయన ఓటమి పాలుకావడంతో పార్టీ తీవ్రంగా పరిగణించింది. ఈనియోజకవర్గంలో ఎన్సీ అభ్యర్థి సురిందర్ చౌదరి ఆయనపై పోటీచేసి గెలిచారు. ప్రస్తుతం రైనాను బిజెపి జ ఆతీయ కమిటీలో కార్యవర్గసభ్యునిగా నియమించారు. రాజౌరి సెక్టార్‌లో రైనా ఓటమి బిజెపికి జమ్మురీజియన్‌లో భారీ షాక్ తగిలినట్లయింది. గతంలో మొత్తం 29 స్థానాల్లోను గెలిచిన పార్టీ ఈసారి అక్కడ వెనుకబడింది. జమ్ముకాశ్మీర్ బిజెపి శాసనసభా పక్ష నేతను ఎన్నుకుంటున్న తరుణంలో రవీంద్రరైనా మార్పిడి జరగడం రాష్ట్ర బిజెపి నేతల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# శ్రీనగర్ మార్కెట్‌లో గ్రెనేడ్ పేలుడు: 12 మందికి తీవ్ర గాయాలు

**శ్రీనగర్, నవంబరు 3:** ఉగ్రవాదులు అత్యంత రద్దీగా ఉన్న మార్కెట్‌లోకిగ్రేనేడ్లు విసరడంతో జరిగిన పేలుళ్లకు కనీసం 12 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. వీరందరినీ సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. జమ్ముకాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో అత్యంత రద్దీగా ఉండే సండే మార్కెట్‌లో ఈ ఘోరం జరిగింది. పౌరులు టార్గెట్‌గా ఇలాంటి ఘోరాలకు పాల్పడితే సహించేదిలేదని గడచిన కొన్నిరోజులుగా దాడులు, ఎన్‌కౌంటర్లతో వార్తలు హెడ్‌లైన్లలో వస్తున్నాయని సీఎం ఓమర్ అబ్దుల్లా గుర్తు చేసారు. అమాయక షాపు యజమానులపైనా, కొనుగోలుకు వచ్చిన పౌరులపైనా గ్రేనేడ్ దాడులుచేయడం అత్యంత ఘోరమైన సంఘటన అని సీఎం అన్నారు. అమాయక పౌరులను టార్గెట్‌చేస్తే ఉపేక్షించకూడదన్నారు. సెక్యూరిటీదళాలు తమకు సాధ్యమైనంత కార్యాచరణను వెంటనే అమలుచేయాలని ఇలాంటి దాడులు నిర్మూలించేందుకు సాధ్యమైనంత సత్వరపరిష్కారంచూపించాలని ఆయన కోరారు. దీనితో ప్రజలు నిర్భయంగా స్వేచ్ఛగా జీవించగలుగుతారని అన్నారు. ముందురోజు కూడా లష్కరే తాయిబాకు చెందిన ఉగ్రవాదిని శ్రీనర్‌లోని ఖాన్యార్ ప్రాంతంలో భద్రతా సిబ్బంది మట్టుపెట్టారు. కాశ్మీర్ ఐజి విధికుమార్ బిర్డి మాట్లాడుతూ ఉగ్రవాది ఉస్మాన్ లష్కరే



కమాండర్ అని చెప్పారు. ఇప్పటికి ఈప్రాంతంలో ఆపరేషన్ పూర్తిచేసామన్నారు. ఆతడు విదేశీ ఉగ్రవాది అని కూడా నిర్ధారించారు. అదేరోజు అనంతనాగ్‌జిల్లాలో ఇద్దరు ఉగ్రవాదులను సెక్యూరిటీ సిబ్బంది మట్టుబెట్టారు.



# దీపావళి వేడుకల్లో కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో

**టొరంటో, నవంబరు 3:** కెనడాలో భారతీయులు నిర్వహించిన దీపావళి వేడుకల్లో ఆదేశప్రధాని జస్టిన్‌ట్రూడో పాల్గొన్నారు. ఆయన తన సోషల్ మీడియా హ్యాండిల్‌పై ఈ విశేషాలను పంచుకున్నారు. ఉగ్రవాది హర్‌దీప్‌సింగ్ నిజ్జర్ హత్యపై భారత్‌కెనడామధ్య నెలకొన్న దౌత్యవివాదం కొనసాగుతున్నవేళ ఆసక్తికరంగా ఈ దీపావళి వేడుకలు జరిగాయి. హ్యాపీ దీపావళి ఈ వారం వారితో సంబరాలుచేసుకున్నాను. ప్రత్యేక క్షణాలు గడిపాను అని ట్రూడో పోస్టుచేసారు. చేతికి కట్టుకున్న మతపరమైన తాళ్లను ఆయన విడియోలో చూపించారు. గత కొన్ని నెలలుగా కెనడాలోని పలు దేవాలయాలను తాను సందర్శించినట్లు తెలిపారు. కొన్ని నెలల్లోనే నేను మూడు హిందూ మందిరాలు సందర్శించానన్నారు. అప్పుడే ఈ తాళ్లు కట్టారని అన్నారు. అవి తెగిపోయేంతవరకూ వాటిని నేను తొలగించనని ట్రూడో చెప్పారు. దీపావళి వేడుకలను కూడా ఆపోస్టులో ట్యాగ్‌చేసారు. ఇండో కెనడా కమ్యూనిటీ లేకపోతే దేశంలో దీపావళి సాధ్యం కాదు. వీరు ఆర్టిస్టులుగా వ్యాపారవేత్తులు, డాక్టర్లు, టీచర్లుగా లీడర్స్‌గా సంస్కృతిపరంగా కెనడాలో బెస్ట్ అని వెల్లడించారు. అయితే ప్రతిపక్షం ముందు ది ఓవర్సీస్‌ఫ్రెండ్స్ ఆఫ్ ఇండియా కెనడా పార్లమెంట్ హాల్‌లో నిర్వహించతలపెట్టిన దీపావళి వేడుకలకు హాజరుకానని ప్రతిపక్షనేత పియర్రె పోయిలీవ్రే అన్నారు. తీవ్ర స్థాయిలో విమర్శలు రావడంతో ఆయన కూడా తాను వేడుకల్లో పాల్గొంటానని వివరించారు. ఆయన వెబ్‌సైట్‌లోనిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇందుకు భారతీయులు వేల సంఖ్యలో హాజరయ్యారు.

# హిజాబ్‌కు వ్యతిరేకంగా అర్ధనగ్న ప్రదర్శన


**టెహ్రాన్,నవంబరు 3:** ఇరాన్‌లో మహిళల వస్త్ర ధారణపై కొనసాగుతున్న ఆంక్షలు రోజురోజుకూ తీవ్ర నిరసనలకు కారణమవుతున్నాయి. ఇరాన్‌లోని మహిళలు తప్పనిసరిగా హిజాబ్‌ధరించాలి, స్కార్ఫ్‌వేసుకోవాలి. పూర్తిగా వదులుగా ఉండే దుస్తులుమాత్రమే వేసుకోవాలి. ఇరాన్ ప్రభుత్వం విధించిన ఈ ఆంక్షలపై 2022నుంచే నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. ఇస్లామిక్‌డ్రెస్ కోడ్ నుంచి విముక్తి కావాలంటే అక్కడిమహిళలు నిరసన చేస్తూనే ఉన్నారు. తాజాగా ఒక మహిళ ఇరానియన్‌యూనివర్సిటీలో దుస్తులు విప్పేసి షాక్ ఇచ్చింది. ఆ విడియో సోషల్‌మీడియాలో వైరల్ అయింది. టెహ్రాన్‌లోని ఆజాద్ యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్‌రీసెర్చిలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆమె తన బట్లను విప్పేసి కేవలం లోదుస్తులతోనే యూనివర్సిటీ ప్రాంగణంలో తిరిగింది లోదుస్తులతో కాసేపు కూర్చుని కాసేపు అటూ ఇటూ తిరిగింది. ఆ యువతిని అందరూ విచిత్రంగాచూసారు. కొందరు విడియోలుతీసి సోషల్‌మీడియాలో పోస్టుచేసారు. కాసేపటి తర్వాత ఇరాన్ అధికారులు ఆ మహిళను అరెస్టు చేసారు. ఆమె మానసిక పరిస్థితి బాగోలేదని ఆసుపత్రికి తరలించినట్లు యూనివర్సిటీ ప్రతినిధి ప్రకటన విడుదల చేసారు.

# మహిళలకు నెలనెలా రూ.2500

## ప్రజాపంపిణీ వ్యవస్థ బియ్యం నెలకు ఏడు కిలోలు

## సామాజిక పింఛన్ల వయోపరిమితి కుదింపు


## జార్ఖండ్‌లో సోరెన్ ఎన్నికల మేనిఫెస్టో



**రాంచి, నవంబరు 3:** అసెంబ్లీ ఎన్నికలకు తేదీలు దగ్గరపడుతున్నకొద్దీ ప్రధాన పార్టీల్లో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ప్రధాన పార్టీలు తమ తమ మేనిఫెస్టోలను ప్రకటిస్తున్నాయి. ఇప్పటికే బిజెపి తన మేనిఫెస్టోను ప్రకటించగా జార్ఖండ్ ముక్తిమోర్చా పార్టీకి సంబంధించి సీఎం హేమంత్ సోరెన్ ఆధ్వర్యంలో మేనిఫెస్టోను విడుదలచేసారు. తమ ప్రభుత్వం పాలనపగ్గాలు చేపట్టిన వెంటనే ప్రజాపంపిణీ వ్యవస్థకింద చేపట్టే రేషన్ మొత్తం పెంచుతామని, ప్రస్తుతం ఐదు కిలోల రేషన్ ఇస్తుంటే ఆ మొత్తం ఏడు కిలోలకు పెంచుతామని ప్రకటించారు. జార్ఖండ్‌లో జెఎంఎం నేతృత్వంలో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే అమలుచేస్తామని హేమంత్‌సోరెన్‌ప్రకటించారు. జార్ఖండ్‌లో బిజెపి అధికారంలో ఉన్నపుడు 11 లక్షలమందికి రేషన్‌కార్డులు రద్దుచేసారని జార్ఖండ్ సీఎం ఆరోపించారు. రేషన్ కార్డుల రద్దు వల్ల జార్కండ్‌లో చాలామంది గిరిజనులు, దళితులు ఆకలితో చనిపోయారని వ్యాఖ్యానించారు. బిజెపి హయాంలో రాష్ట్రంలో గిరిజనులు దళితులు ఆకలితో చనిపోవడం సర్వసాధారణమన్నారు. కానీ మా ప్రభుత్వ హయాంలో జార్ఖండ్ ప్రజలురేషన్, పింఛన్‌పెంపు, మంచి పోషకాహారం పొందుతారని అభిప్రాయం వ్యక్తంచేసారు. మైయ్యాసమ్మాన్‌యోజన కింద మహిళలకు ప్రతినెలా రూ.2500 ఇస్తామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మధ్యాహ్న భోజనంలో పిల్లలకు గుడ్లు, పండ్లు కూడా ఇస్తామన్నారు. మా ప్రభుత్వం సామాజిక భద్రత విషయంలో అనేక చర్యలు తీసుకుందని, 40 లక్షలకుపైగా వృద్ధులు ఒంటరి మహిళలు, వికలాం గులకు సామాజికభద్రతా పింఛన్‌తో అనుసంధానించడం శ్రామిక వర్గానికి పెన్షన్ వయసు 60 ఏళ్లనుంచి 50సంవత్సరాలకు తగ్గించడం, 18-50 సంవత్సరాలవయసుగల మహిళలకు మైయా సమ్మాన్ యోజనవంటి అనేకపథకాలు అమలుచేసామన్నారు. నవంబరు 13,20 తేదీల్లో జార్ఖండ్‌లోని 81 స్థానాలకు పోలింగ్ 23వ తేదీ ఓట్లలెక్కింపు అదేరోజు ఫలితాలప్రకటన జరుగుతుంది. ఈలోపు ప్రచారం సమాప్తం కావడానికి గడువు సమీపి స్తుండటంతో ప్రధానపార్టీల అగ్రనేతలు హోరా హోరీ ప్రచారం చేస్తున్నారు.

# భారత్-యుఎస్ భాగస్వామ్యం అత్యంత కీలకం గుర్తించిన కమలా హారిస్: నీల్ మఖిజ

**వాషింగ్టన్, నవంబరు 3:** ప్రపంచంలోని భారత్-అమెరికా సంబంధాలు అత్యంత కీలకమైనవని డెమోక్రటిక్ పార్టీ నాయకుడు నీల్‌మఖిజ పేర్కొన్నారు. కమలా హారిస్ విజయం సాధిస్తే ఈ సంబంధాలను తర్వాతి దశకు తీసుకెళతారన్నారు. ఆమె ఇప్పటికే ఇరు దేశాల భాగస్వామ్యం ప్రాధాన్యాన్ని గుర్తించారన్నారు. ఆయన పిటిఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని వెల్లడించారు. హారిస్‌కు అత్యంత సన్నిహితుల్లో ఒకరిగా మఖిజాకు పేరుంది. ట్రంప్ వలస విధానాన్ని తీవ్రంగా విమర్శించే వ్యక్తిగా అతడికి పేరుంది. అమెరికా రక్షణ, పర్యావరణ వంటి ప్రపంచ సమస్యల విషయంలో భారత్‌తో కలిసి అమెరికా పనిచేయాల్సిన అవసరాన్ని హారిస్ గుర్తించారని మఖిజ వెల్లడించారు. అదే సమయంలో ట్రంప్ ప్రజాస్వామ్యానికి ముప్పు అని అభివర్ణించారు. ఆయన చీకటి కార్యకలాపాల్లో పాల్గొనడాన్ని మనం చూశామన్నారు. కనీసం ఎన్నికల్లో ఓటు హక్కు కూడా లేనివారిని బలిపశువులు చేశారని ఆరోపించారు. దేశంలో సమస్యలకు వలసదారులనే ట్రంప్ సాకుగా



చూపుతున్నారని తప్పుపట్టారు. అది వాస్తవం కాదని ఆయన కేవలం ఉద్రిక్తతలను రాజేస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చాక వలస విధానాలను కఠినతరం చేసి అతి భారీస్థాయిలో వలసదారులను సాగనంపుతామంటున్నారని గుర్తు చేశారు. నీల్ మఖిజ ప్రస్తుతం మాంటగోమెరీ కౌంటీ కమిషనర్‌గా పని చేస్తున్నారు. అంతేకాదు ఛైర్ ఆఫ్ ది బోర్డు ఆఫ్ ఎలక్షన్స్‌గా కూడా వ్యవహరిస్తున్నారు. పెన్సిల్వేనియా చరిత్రలో ఆ పదవికి ఎన్నికైక అతి పిన్నవయస్కుడు ఆయనే. ఒకవేళ కమలా హారిస్ ఎన్నికైతే అతడు ఆమె కేబినెట్‌లో కచ్చితంగా ఉంటాడని డెమోక్రాట్లు విశ్వసిస్తున్నారు.

# కార్తీకమాసం జలధారకు వచ్చే భక్తులకు టోల్ గేట్ మినహాయింపు కల్పించాలి

**టోల్ గేట్ బలవంతపు వసూళ్లపై స్థానికులు ఆగ్రహం**

**టోల్ గేట్ వసూళ్లుకు తగ్గట్టు పార్కింగ్ సదుపాయం లేదని వాహనదారుల ఆవేదన**



మాధవదార, నవంబర్, 03, ప్రభాతవార్త

కార్తీకమాసం మాధవదారలో ఉన్న జలధారకు వచ్చే భక్తులకు టోల్ గేటు ఉపశమనం కల్పించాలని స్థానికులు, భక్తులు, మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అయ్యప్ప స్వామి భక్తులు, మహిళలు మాధవదారలో ఉన్నటువంటి జలధారకు విచ్చేసి పవిత్ర స్నానాలు చేస్తుంటారు. మాధవదార వద్ద ప్రధానంగా మాధవస్వామి, వేణుగోపాలస్వామి, శివాలయం నకు భక్తులు కార్తీక,మాఘా మాసంలో విచ్చేస్తూ ఉంటారు. ముఖ్యంగా నిత్యం ప్రవహిస్తూ ఉండే జలధారకు మాలధారణ ధరించిన భక్తులు,మహిళలు వస్తూ ఉంటారు. అంతేకాకుండా మాధవదారలో ఉన్న స్మశాన వాటికకు కూడా కర్మలు నిర్వహించేందుకు వస్తూ ఉంటారు.అటువంటి వారి దగ్గర టోల్ గేట్ నిర్వహకులు బలవంతంగా టోల్ వసూలు చేస్తున్నారు. డబ్బు కడితే పైకి వాహనంతో వెళ్ళండి లేకుంటే నడుచుకొని వెళ్లండి అని బదులిస్తున్నారు.సింహాచలం దేవస్థానం వంటి దేవాలయంలో కూడా స్థానికులకు టోల్ గేట్ మినహాయింపు ఉంటుంది కానీ,మాధవదారలో ఉన్న స్థానికులకు టోల్ గేట్ మినహాయింపు ఉండదు అని నిర్వాహకులు తేల్చి చెబుతున్నారు. కనీసం బలవంతపు వసూలుకు తగ్గట్టు కొండపైన పార్కింగ్ సదుపాయం కూడా లేదు.అదేంటని స్థానికులు ప్రశ్నిస్తే పార్కింగ్ సదుపాయం మాకు సంబంధం లేని విషయం అని, మేము కేవలం టోల్ గేట్ రుసుము వసూలు మాత్రమే చేస్తామని బదిలిస్తున్నారు.కొండపైన పార్కింగ్ కి సరైన రోడ్డు లేక రాళ్లు రువ్విన రోడ్డుపై పార్కింగ్ చేయడం వల్ల వాహనాలు జారిపడి మరమ్మత్తులకు గురి అవుతున్నాయి.జలధార వద్ద స్నానం చేసేటందుకు నాచు పట్టి ఉండడంతో భక్తులు జారి పడుతున్నారు. జలధార వద్ద స్నానమాచరించే మహిళలకు స్నానపు గదులు లేక ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారు.కావున సింహాచల దేవస్థానం అధికారులు తక్షణమే పర్యటన చేసి స్థానికులకు,భక్తులకు కార్తీక,మాఘా మాసంలో టోల్ వసూలు నిలిపివేయాలని, జలదార వద్ద కనీస ఏర్పాట్లు కల్పించాలని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# టీడీపీతోనే అభివృద్ధి, సంక్షేమం

విశాఖపట్నం, నవంబర్, 03, ప్రభాతవార్త



విశాఖ పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం మల్కాపురం జనతా కాలనీ లో 129 వ బూతు తెదేపా కన్వీనర్ నాగోతి సూర్య నారాయణ ఆధ్వర్యంలో ఫైలెట్ వాటర్ ప్లాంట్ ను ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జీవీఎంసీ 61 వ వార్డు అధ్యక్షులు మజ్జి సోమేష్ పాల్గొని మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం తెదేపా ప్రభుత్వం తోనే సాధ్యం అని అన్నారు. ఎమ్మెల్యే గణబాబు చొరవతో వార్డ్ ను అన్నివిధాలుగా అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని అన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులందరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రధాన కార్యదర్శి గదం బోయిన జయశంకర్, జనసేన నాయకులు చంద్రమౌళి, సీనియర్ నాయకులు కోటి, టి.ఎన్టి.యు.సి, నాయకులు కన్నారావు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీగా ఆత్మకూరి కృష్ణ కుమార్ నియామకం



విశాఖపట్నం, నవంబర్, 03, ప్రభాతవార్త

శంకర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, స్వర్గీయ ఆత్మకూరి శంకర్ రావు పెద్ద కుమారుడు ఆత్మకూరి కృష్ణ కుమార్ 26 అక్టోబర్ 2024 నుండి శంకర్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీగా నియమించారు. శంకర్ ఫౌండేషన్ బోర్డు చైర్మన్ ఎం రాంధార్ అధ్యక్షతన జరిగిన 172వ ట్రస్ట్ బోర్డు సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ట్రస్ట్ ప్రతినిధులు ఆదివారం తెలిపారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ ఎ ప్రసన్నకుమార్, ఆత్మకూరి కృష్ణ కుమార్,ఆత్మకూరి విజయ కుమార్ వ్యక్తిగతముగా ఏ రామ్ కుమార్ అమెరికా నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ నుండి అప్లైడ్ ఎకనామిక్స్ లో మాస్టర్స్ డిగ్రీని పొందిన కృష్ణ కుమార్ 13 సంవత్సరాలకు పైగా శంకర్ ఫౌండేషన్ బోర్డులో పనిచేశారు. అతను మృదు స్వభావి, మానవీయ దృక్పథానికి ప్రసిద్ధి అని తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి డాక్టర్లు, ఉద్యోగులు కృష్ణ కుమార్ కు అభినందనలు తెలియచేసారు. అతని నాయకత్వంలో, ఫౌండేషన్ మరింత గణనీయమైన ప్రగతిని సాధించి, మారుమూల ప్రాంతాలలో పేద ప్రజలకు అత్యున్నతమైన కంటి వైద్య సేవలను అందించనున్నారు రాష్ట్రంలో,దేశంలోనే ప్రసిద్ధిగాంచిన కంటి వైద్య సంస్థగా మరింత ఎత్తుకు ఎదగాలని శంకర్ ఫౌండేషన్ డాక్టర్లు మరియు సిబ్బంది ఆకాంక్షించారు. శంకర్ ఫౌండేషన్ ఉత్తర ఆంధ్రా జిల్లాల్లో నాణ్యమైన మల్టిస్పెషాలిటీ నేత్ర సంరక్షణ ఆసుపత్రిగా ఖ్యాతిని పొందింది, ఇప్పటివరకు గడిచిన 27 సంవత్సరాలలో 2.68 మిలియన్ల రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి , 4,61,345 కంటి శస్త్రచికిత్సలు నిర్వహించడం జరిగింది. ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు.

# స్టీల్ క్లబ్‌లో అబాకస్ పోటీలు

**అబాకస్ ద్వారా విద్యార్థుల ఆలోచనకు పదును కు సిజిఎం(వర్క్స్)శ్రీధర్**





విశాఖపట్నం, నవంబర్, 03, ప్రభాతవార్త

అబాకాస్ పోటీల వలన విద్యార్థులు తమ ఆలోచనల్లో పదును తేరుతారని, వారిలో సృజనాత్మకత మరింత మెరుగవుతుందని ఉక్కు సిజిఎం(వర్క్స్) శ్రీధర్ అన్నారు. మేథ్స్ టు మెరిట్ కంపనీ ప్రైవేటు లిమిటెడ్ ఆద్వర్యం లో ఆదివారం ఉక్కునగరం స్టీల్ క్లబ్ లో నిర్వహించిన జాతీయ స్థాయి అబాకస్ పోటీ పరీక్షలకు వివిధ రాష్ట్రాలు చెందిన అయిదు సంవత్సరాలు నుంచి పద్నాలుగు సంవత్సరాల లోపు వయస్సుగల సుమారు 450 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీధర్ ముందుగా జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాచీన గణిత శాస్త్రం ఆధారంగా అబకాస్ ద్వారా విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతున్న మేథ్స్ టు మెరిట్ సంస్థ వారిని ప్రశంసించారు. వ్రాత పద్ధతి లేకుండా మనస్సుతో నే గణించిన విద్యార్థులను అభినందించారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఈపూరి సుధారాణి మాట్లాడుతూ సంవత్సరానికి ఒక్కసారి చొప్పున పదిహేను సంవత్సరాల నుండి ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇండియా లోనే కాకుండా అమెరికా , లండన్ , ఆస్ట్రేలియా, కెనడా ఇలా ఎన్నో దేశాల్లో దూర సమాచారం (ఆన్ లైన్) ద్వారా నేర్చుకుంటున్నట్లు చెప్పారు. క్రీస్తు పూర్వం 2500 ముందు ప్రాచీన గణిత గణాంకాలును ఈజిప్టియన్స్, గ్రీకులు, రోమన్స్ , చైనీస్, జపనీస్ వంటి చాలా దేశాలులో అబాకస్ టూల్ తో గణించేవారని, అదే పద్ధతిలో ఈ రోజు విద్యార్థులకు గణాంకాలు నేర్పుతున్నామని తెలిపారు. అబాకస్ ద్వారా విద్యార్థులు వేగంగా ,ఖచ్చితంగా లెక్కలు చేయగలరన్నారు.దీనివలన జ్ఞాపకశక్తి పెరుగుతుందని, మనస్సులో లెక్కలు చేయడం వల్ల ఏకాగ్రత పెరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం ఛాంపియన్ షిప్, గోల్డ్ , సిల్వర్ మెడల్స్ వచ్చిన విద్యార్థులకు బహుమతులను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈపూరి బుచ్చిరాజు, యోగేష్ కుమార్ గార్గ్, ఆకుండి రవిశంకర్, టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు గుడిలోవ విద్యార్థులు

ఆనందపురం, నవంబర్, 03, ప్రభాతవార్త



ఇటీవల జరిగిన జిల్లా స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మండలంలోని సత్తా చాటిన గుడిలోవ విజ్ఞాన విహార విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 7, 8 తేదీలలో కర్నూలు జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి షఉటింగ్ బాల్ టోర్నమెంట్ లో విద్యార్థులు హితేష్, సంజయ్, వరాహ ధనంజయ పాల్గొననున్నారని పాఠశాల యాజమాన్యం ఓ ప్రకటనలో తెలిపింది. ఈ మేరకు విద్యార్థులను పలువురు అభినందించారు.

# రెండు నెలల బాబుకు ఎక్మోతో ప్రాణాలు కాపాడిన వైజాగ్ కిమ్స్ కడల్స్ వైద్యులు

- ఆపై సంక్లిష్టమైన గుండె శస్త్రచికిత్స
- లక్ష మందిలో ఆరుగురికే వచ్చే టీఏపీవీసి
- విజయవంతంగా నయం చేసిన కడల్స్ వైద్యబృందం




జగదాంబ, నవంబర్, 03, ప్రభాతవార్త

రెండు నెలల వయసు, కేవలం 2.7 కిలోల బరువు ఉన్న ఓ బాబుకు అత్యంత అరుదైన గుండె వ్యాధి వచ్చింది. ఆ బాబును విశాఖపట్నంలోని కిమ్స్ కడల్స్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. ఇక్కడి వైద్యులు బాబుకు వెంటనే ఎక్మో పెట్టి, మూడు రోజుల తర్వాత ఒక సంక్లిష్టమైన గుండె శస్త్రచికిత్స చేసి సమస్యను నయం చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆస్పత్రికి చెందిన చీఫ్ నియోనాటాలజిస్ట్, నియోనాటాలజీ విభాగాధిపతి డాక్టర్ నిఖిల్ తెన్నేటి, చీఫ్ ఇంటెన్సివిస్ట్, పీడియాట్రిక్ ఐసీయూ విభాగాధిపతి డాక్టర్ రౌతు సంతోష్ కుమార్ విలేఖరులకు తెలిపారు. "సాధారణంగా ఊపిరితిత్తుల్లో శుద్ధిచేసిన రక్తం అక్కడినుంచి రక్తనాళాల ద్వారా గుండెలోని ఎడమ కర్ణికకు వెళ్లి, అక్కడి నుంచి శరీరం మొత్తానికి సరఫరా అవ్వాలి. కానీ, ఈ బాబుకు మాత్రం రక్తం కుడివైపు గుండె గదిలోకి వెళ్లిపోతోంది. అక్కడ శుద్ధి చేయని రక్తంతో కలిసిపోతోంది. దానివల్ల శరీరానికి తగినంత రక్తసరఫరా ఉండట్లేదు. ఈ సమస్యను వైద్య పరిభాషలో టోటల్ అనామలస్ పల్మనరీ వీనస్ కనెక్షన్ (టీఏపీవీసి) అంటారు. ప్రతి లక్ష మంది పిల్లల్లో కేవలం 6 నుంచి 12 మందికి మాత్రమే ఈ సమస్య పుట్టుకతోనే ఉంటుంది. పుట్టడానికి ముందు 2–10% కేసుల్లోనే దీన్ని గుర్తిస్తారు. దానికితోడు ఈ బాబుకు ఆక్సిజన్ శాచ్యురేషన్ కూడా బాగా పడిపోయింది. ఆస్పత్రికి తీసుకొచ్చేసరికి కేవలం 43% ఉంది. దాంతో ముందుగా ఆక్సిజన్ స్థాయి పెంచడానికి ఎక్మో పెట్టాలని నిర్ణయించాం. ప్రాణాలు కాపాడేందుకు సెంట్రల్ వీఏ ఎక్మో పెట్టాం. ఇంత చిన్న పిల్లలు, ముఖ్యంగా బరువు తక్కువగా ఉన్న పిల్లలకు ఎక్మో పెట్టడం చాలా సవాలుతో కూడుకున్నది. అయినా పెట్టి, అలా మూడు రోజుల పాటు ఉంచిన తర్వాత బాబు కొంచెం కోలుకున్నాడు. అప్పుడు గుండెలో ఉన్న సమస్యను సరిచేసేందుకు ఓపెన్ హార్ట్ సర్జరీ చేయాల్సి వచ్చింది. ఇంత చిన్న వయసులో, అది కూడా బరువు తక్కువగా ఉన్న శిశువులకు శస్త్రచికిత్స తర్వాత సంరక్షణ కూడా చాలా ముఖ్యం. ఇన్ని సమస్యలున్నా.. బాబు చక్కగా కోలుకున్నాడు" అని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో, ముఖ్యంగా విశాఖపట్నం పరిసర ప్రాంతాల్లో ఇలాంటి అసాధారణ వైద్య చికిత్స అందించడం చాలా అరుదు. రెండు నెలల వయసు, 2.7 కిలోల బరువు మాత్రమే ఉన్న శిశువుకు తొలుత ఎక్మో పెట్టడం, తర్వాత ఓపెన్ హార్ట్ శస్త్రచికిత్స చేయడం లాంటివి కిమ్స్ కడల్స్ ఆస్పత్రి వైద్యబృందం అసాధారణ నైపుణ్యాలు, నిబద్ధతకు నిదర్శనం. డాక్టర్ నిఖిల్ తెన్నేటి, డాక్టర్ ఆర్. సంతోష్‌కుమార్, డాక్టర్ రవికృష్ణల నేతృత్వంలోని ఈ బృందం చిన్నపిల్లల వైద్యంతో పాటు క్రిటికల్ కేర్ లాంటి విభాగాల్లో అత్యున్నత సేవలందించి ఈ బాబు ప్రాణాలు కాపాడింది. డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ సాయి మణికందన్, డాక్టర్ శాంతిప్రియలతో కూడిన గుండె శస్త్రచికిత్స నిపుణుల బృందం కేవలం శస్త్రచికిత్స చేయడమే కాక, చికిత్స కొనసాగినంత కాలం బాబును కంటికి రెప్పలా కాపాడుకున్నారు. అన్నీ బాగుండడంతో 25 రోజుల తర్వాత బాబును డిశ్చార్జి చేశారు. "ఇది మా సామర్థ్యాలకు నిజమైన పరీక్ష, బాబు చాలా విషమ పరిస్థితుల్లో మా వద్దకు వచ్చాడు. మేం కాలంతో పరుగులు పెట్టాల్సి వచ్చింది. ఎక్మో మీదే ఆశలన్నీ పెట్టుకున్నాం. అది సత్ఫలితాలను ఇవ్వడంతో బాబును కాపాడగలిగాం" అని డాక్టర్ నిఖిల్ తెన్నేటి వ్యాఖ్యానించారు. "ఇంత చిన్న పిల్లలకు ఎక్మో పెట్టడం చాలా సవాళ్లతో కూడుకున్నది. అన్ని విభాగాల వైద్యులు పర్యవేక్షిస్తూ ఉండాలి, 24 గంటలూ జాగ్రత్తగా చూసుకోవాలి. ఫలితాలు చూసి మేమంతా ఎంతో సంతోషించాం. ఇలా ఓ బాబు ప్రాణాలు కాపాడడంలో మేమంతా భాగస్వాములు అయినందుకు సంతోషంగా ఉన్నాం" అని డాక్టర్ ఆర్. సంతోష్‌కుమార్ చెప్పారు.

# రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో వనవిహార్

విశాఖపట్నం, నవంబర్, 03, ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా వందల ఎకరాల శంభువానిపాలెంలో బిజెపి ఆర్.ఎస్.ఎస్ వివిధ అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో వనవిహార్ పిక్నిక్ కార్యక్రమం ఆదివారం జరిగింది. బిజెపి నాయకులు కార్యకర్తలు కుటుంబ సమేతంగా వనసమారాధనలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ యంపి జీవీఎల్ నరసింహారావు మాట్లాడుతూ కార్తీకమాసంలో వనభోజనాలు నిర్వహించడం పూర్వీకుల నుంచి వస్తున్న సంప్రదాయమని అన్నారు. పచ్చని చెట్లు ఆహ్లాదాన్ని అందించే వాతావరణంలో అందరూ కలిసి భోజనం చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. అనంతరం మొక్కలు నాటారు. హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుస్తక విక్రయ కేంద్రాన్ని సందర్శించి కాశీ పుణ్యక్షేత్రాన్ని నిర్మించిన మహనీయుల చరిత్రను తెలియజేసే పుస్తకాన్ని కొనుగోలు చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రవీంద్ర మేడపాటి జిల్లా ఇంచార్జ్ పుట్టా గంగయ్య గాజువాక బిజెపి నాయకులు కరణంరెడ్డి నరసిగరావు ,కృష్ణంరాజు , నాగేశ్వరరావు ,బొత్స దిలీప్ ,ముసలయ్య ,జగదీష్ ,రంజిత్ ,ఏఎన్ఆర్ తదితరులు పాల్గొన్నారు.

# చిల్డ్రన్స్‌డే సందర్భంగా క్విజ్ వక్తృత్వ పోటీలు

విశాఖపట్నం, నవంబర్, 03, ప్రభాతవార్త




స్థితప్రజ్ఞ ఫౌండేషన్ వారు ద్వారకా నగర్ లో ఉన్న పబ్లిక్ లైబ్రరీలో ఈరోజు చిల్డ్రన్స్ డే సందర్భంగా క్విజ్ మరియు వక్తృత్వ పోటీలలో విద్యార్థిని విద్యార్థులకు కాంపిటీషన్స్ కండక్ట్ చేసినారు. ఈ కార్యక్రమంలో విశాఖ నగర పరిధిలో సుమారు 30 స్కూల్స్ నుంచి 800 మంది వరకు పిల్లలు పార్టిసిపేట్ చేసినారు. ఈ సందర్భంగా స్థితప్రజ్ఞ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ వై వి వి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీ తత్వం, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలను పెంపొందించుటకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. దీంతో పాటుగా నవంబర్ 9వ తారీఖున ఫైర్ లెస్ కుకింగ్, చెస్ మరియు సింగింగ్ పోటీలు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న ఆర్యవైశ్య యువజన సంఘం లో నిర్వహించబడునని ఆసక్తిగల విద్యార్థినీ విద్యార్థులు 9985928666 నెంబర్ కు ఫోన్ చేసి రిజిస్టర్ చేసు కొనగలరని తెలియజేసినారు. కాంపిటీషన్స్ అన్ని ముగిసిన తర్వాత విజేతలకు ప్రోత్సాహకాలు ఇస్తామని తెలియజేసినారు. ఆంధ్ర యూనివర్సిటీ ఫైనాన్స్ ఆఫీసర్ శ్రీ సూర్య రావు గారు మాట్లాడుతూ విద్యార్థులందరూ చదువుతోపాటు ప్రతిరోజు వార్తాపత్రికలు కూడా చదివి ప్రపంచంలో జరుగుతున్న వర్తమాన పరిస్థితులను అధ్యయనం చేయాలని సూచించినారు.ఈ కార్యక్రమంలో స్థితప్రజ్ఞ ట్రస్టీ ప్రదీప మరియు ఇతర సభ్యులు ముత్తా గోవిందరావు, కె రామకృష్ణ,ఎన్ శివప్రసాద్, షీలా,దుర్గ బాబు, సూర్యనారాయణ, హేమంత్, గణేష్, సాయి, నవీన్, మహేష్ పాల్గొన్నారు

# ఏపీటిఎఫ్‌తోనే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం

ఆనందపురం, నవంబర్, 03, ప్రభాతవార్త




ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ తోనే సాధ్యమని ఫెడరేషన్ మండల శాఖ అధ్యక్షుడు గంగాధరుడు చెప్పారు. మండలంలోని లొడగల వానిపాలెం పాఠ శాలలో ఆదివారం సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాధరుడు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఐక మైత్యంగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయ లందరూ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసి కావాలని కోరారు. ఈ కార్య క్రమంలో జిల్లా సెక్రటరీ మురళి, గౌరవాధ్యక్షులు బాబురావు , జనరల్ సెక్రటరీ రమేష్, జిల్లా సెక్రటరీ చంద్రకళ ,రాష్ట్ర మాజీ కౌన్సిలర్ శ్రీదేవి ,జిల్లా కౌన్సిలర్ ఈశ్వరరావు ,జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఉమామహేశ్వరరావు,అప్పన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# శిష్టకరణ సాధికార సమితి ఆధ్వర్యంలో జోరుగా టీడీపీ సభ్యత్వ నమోదు

విశాఖపట్నం, నవంబర్, 03, ప్రభాతవార్త



గాజువాక పట్టణంలోని తెలుగుదేశం కార్యాలయంలో తెలుగుదేశం అనుబంధ బీసీ విభాగం శిష్టకరణ సాధికార సమితి ఆధ్వర్యంలో ఆదివారం శిష్టకరణ కులస్తులు అందరూ తెదేపా సభ్యత్వం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు,శిష్ట కరణ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ అక్కుమహంతి రాజా మాట్లాడారు. తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ శిష్టకరణ కులస్తులు అందరూ తెదేపా పార్టీలోకి ఆహ్వానిస్తున్నామని, ఇంత పెద్ద ఎత్తున సభ్యత్వం తీసుకోవడం హర్షించదగిన విషయమని, సార్వత్రిక ఎన్నికల్లో కూటమి విజయానికి శిష్టకరణ సాధికార సమితి చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. కచ్చితంగా శిష్టకరణ కుటుంబ సభ్యులందరికీ ప్రభుత్వ పరంగా, తెలుగుదేశం పార్టీ పరంగా అన్ని రకాలుగా ఆదుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శిష్ట కరణ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ అక్కుమహంతి రాజా మాట్లాడుతూ శిష్టకరణ కులస్తులు ఓబీసీకి దూరంగా ఉండిపోయారని,శిష్ట కరణ కార్పొరేషన్ ఉన్నా కూడా ఎటువంటి ఉపయోగం జరగలేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో 88వ వార్డు కార్పొరేటర్ మొల్లి ముత్యాలు నాయుడు, శిష్టకరణ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు,జిల్లా కన్వీనర్ బలివాడ సత్య రావు,బాసంగి తిరుపతిరావు,ప్రతాపరావు శ్రీనివాసరావు, పశ్చిమ నియోజవర్గం కన్వీనర్ చక్రధర మహంతి కవిత,అనకాపల్లి జిల్లా కన్వీనర్ జక్కువ గోపీనాథ్ రావు పట్నాయక్, మహేంద్ర నాథ్ పట్నాయక్,మంత్రి వెంకట్రావు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న 'వినోదాల విందు'

జగదాంబ, నవంబర్, 03, ప్రభాతవార్త



ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ (విశాఖ మరియు హైదరాబాద్ ) నిర్వహించే "వినోదాల విందు 'స్థానిక పౌరగ్రంధాలయం. ద్వారకానగర్ లో అది వారం సాయంత్రం 6గం 30ని నుండి 8.30 ని వరకు నిర్వహించడం జరిగింది ముందుగా ఇటీవల మరణించిన విధివిలాసం మాసపత్రిక ఎడిటర్ చింతప్రభాకర్ గారి ఆత్మ శాంతి కి రెండు నిమిషాలు మౌనం పాటించారు. హరి హర నృత్య నికేతన్ డాన్స్ స్కూల్ సీతమ్మధార గురువు అల్లు వెంకట రమణగారు శిష్యులు. అల్లు అనూష. కోట అనూష. మామిడిశెట్టి హృతిక. కోరాడ గాయత్రీ నృత్య ప్రధాసర్నాలు. అనంతరం కామెడీ స్కిట్స్ స్టంట్ మాస్టర్. జ్యోతిష్యం.తంసప్ రికార్డు. చికెన్ 65.500రూపాయలు అప్పు డాక్టర్. బర్త్డే గిఫ్ట్. హొటలరూమ్. మెడ పట్టేసింది మొదలైన లఘు నాటికలు ప్రదర్శించారు నటించినవారు.ఎం వి. సుబ్రహ్మణ్యం.జబర్దస్త్ ప్రకాష్. డేవిడ్ రాజు.కుమారి.చిదంబరం శివజ్యోతి.భాను.ప్రకాష్ . నాయుడు. పోర్ట్ శేషు. ఈమంది ఐశ్వరరావు. సీత. .అతిధులు తిలక్ పట్నాయక్. సన్ మూర్తి. కొనా మహేష్. దాడి సత్యనారాయణ గార్ల చేతులు మీదుగా కలియుగ వీరభహువు బిరుదు. నంది అవార్డు గ్రహీత. ఇంటినేషనల్ భాక్సర్ వంకాయల మారుతీ ప్రసాద్ గార్లకు మూమెంట్ లు శాలువాలు తో సత్కరించారు. నిర్వహణ ఎం వి సుబ్రహ్మణ్యం.

# వైజాగ్ ఫిలిం సొసైటీకి ఒక ప్రత్యేకత

జగదాంబ, నవంబర్, 03, ప్రభాతవార్త




వైజాగ్ ఫిలిం సొసైటీ కి ఒక ప్రత్యేకత సంతరించుకుందని మంచి సినిమాలను వెలికి తీసి ప్రజలకు అందించడంలో వైజాగ్ ఫిలిం సొసైటీకి మరేదీ సాటి రాదని ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం సీతామ్మ ధర రైతు బజార్ ఆక్సిజన్ టవర్సో వైజాగ్ ఫిల్మ్ సొసైటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై నూతన కార్యవర్గ సభ్యులు చే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైజాగ్ ఫిల్మ్ సొసైటీ అంటేనే ముందుగా గుర్తుకొచ్చే పేరు నరవ ప్రకాష్ రావు అని గుర్తు చేశారు. అనేక మంచి సినిమాలు ప్రజలకు చేరువేయడంలోనూ సమాజ అభివృద్ధి చెందే సినిమాలను అందులో మంచిని చెప్పడంలో వైజాగ్ ఫిలిం సొసైటీకి మంచి పేరు ప్రత్యేకతలు ఉన్నాయన్నారు. మరో అతిథిగా హాజరైన స్టార్ మేకర్ ఎల్ సత్యానంద్ మాట్లాడుతూ భావితరాలకు మన చరిత్ర విశిష్ట గురించి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మంచి సినిమాలు గురించి ప్రజలకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తద్వారా స్ఫూర్తి పొంది నూతన ప్రమాణాలకు శ్రీకారం చుట్టే అవకాశం కలుగుతుందన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అధ్యక్షులు ఏ కాశీ విశ్వేశ్వరరావు, కార్యదర్శి నరవ ప్రకాష్ రావు మాట్లాడుతూ సొసైటీని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామన్నారు. గడచిన కొన్నేళ్లుగా అనేక మంచి చిత్రాలు ప్రదర్శన, శని ప్రముఖులచే ముఖాముఖి, ఫిలిం ఫెస్టివల్లు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు ఏ ఉషారాణి, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ బి చిన్నారావు, కార్యవర్గ సభ్యులు ఆర్ శివకుమార్, బి గణేశ్వర బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

# హరే కృష్ణ మూవ్ మెంట్ ఆధ్వర్యంలో గోపూజ,గోవర్ధనపూజ





ఆనందపురం, నవంబర్, 03, ప్రభాతవార్త

మండలంలోని గంభీరం లో ఉన్న హరే కృష్ణ వైకుంఠ మందిరం నిర్మాణ ప్రదేశంలో ఆదివారం గోపూజ, గోవర్ధన పూజ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోవులకు ప్రత్యేక పూజలు చేసి దామోదర హారతి, శ్రీకృష్ణునికి నెయ్యి దీపాలు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ నిష్కించిన భక్త దాస మాట్లాడుతూ భక్తులకు గోవర్ధన లీలా విశేషాలు గురించి వివరించారు. భగవానుని గోవర్ధన లీల జరిగిన మాసమే దామోదర మాసమని అప్పుడే గోవర్ధనగిరి పూజపండుగను నిర్వహించడం ఆనవాయితీ అని చెప్పారు.గోవర్ధనగిరి పూజసందర్భంగా హరేకృష్ణమూవ్ మెంట్ ఆధ్వర్యంలో శాఖాహారములతో తయారు చేసిన గోవర్ధన గిరి నమూనా భక్తులను ఆకట్టుకుంది. వివిధ రకాలైన ఐదువేల లడ్డులు, రాగిలడ్డు, రాగిజంతికలు, కాజా, మైసూర్పాక్, గులాబీ రేకులు, జంతికలు, అటుకులు, అరిసెలు, రవ్వలడ్డు, చేగోడీలు, కొబ్బరిలడ్డులు, సంపంగిరేకులు, పంచదారఅరిసెలు, కోవా, నువ్వు లుండలు, ఎండినపండ్లు, పాలు పెరుగు వంటి 108 రకాల రుచికరమైన వంటకాలతో గోవర్ధనగిరి పర్వతాన్ని తయారుచేసి పూజలు నిర్వహించారు. పూజల అనంతరం వాటిని భక్తులకు ప్రసాదంగాఅందజేశారు.

# గ్రీన్ సిటీగా విశాఖను తీర్చిదిద్దుతాం...

**మేయర్ గొలగాని హరి వెంకట కుమారి.**

జగదాంబ, నవంబర్, 03, ప్రభాతవార్త



విశాఖ నగరాన్ని పచ్చదనంగా తీర్చిదిద్దేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పిలుపునిచ్చారు. ఆదివారం ఆమె ఐదువజోన్ 52వ వార్డు మద్రిపాలెం వద్ద నేచర్ గార్డెన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొక్కలు పంపిణీ కార్యక్రమానికి డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ తో కలిసి ముఖ్య అత్యధిక హాజరయ్యారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ నగరం ఎంతో అభివృద్ధి చెందుతున్న నగరమని పర్యాటకులు సందర్శకులు ఎంతోమంది వస్తారని వారికి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు విశాఖ నగరాన్ని గ్రీన్ సిటీగా అభివృద్ధి పరిచేందుకు కృషి చేయడం జరుగుతుందని అందుకు నగర ప్రజలు ఎన్జీవోస్ వాకర్ అసోసియేషన్స్ నివాస సంక్షేమ సంఘం సభ్యులు ప్రభుత్వ ప్రైవేటు సంస్థలు విద్యాసంస్థలు కృషిచేసి విశాఖని హరిత విశాఖగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. విశాఖపట్నం కొరకు మిద్దితోటలు గార్డెన్స్ పెంచుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. అలాగే నేచర్ గార్డెన్స్ అసోసియేషన్ సభ్యులు విశాఖ నగరాన్ని మరింత పచ్చదనంగా పంపించేందుకు మొక్కలను పెంచే కార్యక్రమం శ్రీకారం చుట్టారని ఈ సందర్భంగా వారిని అభినందించారు. నేచర్ గార్డెన్స్ ప్రతినిధి ఐశ్వర్య మాట్లాడుతూ తాము ఎరువులు వాడమని, ఇంట్లో వచ్చే కిచెన్ వేస్ట్ తో తయారైన కంపోస్టు, తెగులు నివారణకు కషాయాలు , ద్రావణాలు తామే స్వయంగా తయారు చేసుకొంటామని, అన్నారు. .బ్రుందావన్ హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వారి సహకారంతో నేచర్ గార్డెన్స్ గ్రూప్ వారు తైవాన్ జామ,నిమ్మ, రాశి ,వుశిరి మొక్కలను సభ్యులందరికీ ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో నేచర్ గార్డెన్స్ అసోసియేషన్ సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
సోమవారం 4 నవంబర్ 2024




## ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరానికి విచ్చేసిన అయ్యన్నపాత్రుడు

ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదివారం ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరానికి విచ్చేశారు. న్యూ సౌత్ వేల్స్ పార్లమెంట్ ఆతిథ్యమిస్తున్న 67వ కామన్వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్ (సీపీసీ) లో పాల్గొనడానికి ఆయన సిడ్నీకి వచ్చారు.



- మిగతా 8లో..

# విశాఖకు.. మెట్రో మణిహారం



**కేంద్రానికి ప్రతిపాదనలు పంపిన రాష్ట్ర ప్రభుత్వం**

**భూసేకరణ రాష్ట్రానిది.... ప్రాజెక్టు వ్యయం కేంద్రానిది**

విశాఖ వాసులను ఊరించి, దూరం అయిన మెట్రో ప్రాజెక్టు కల మళ్లీ ఊపిరి పోసుకుంది. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నపుడు విజయవాడ, విశాఖ మెట్రో ప్రాజెక్టు తెరపైకి వచ్చింది. సమగ్ర ప్రాజెక్టు నివేదికలు (డీపీఆర్) కేంద్ర ప్రభుత్వం కు పంపారు. కానీ కార్యరూపం దాల్చలేదు. తర్వాత ప్రభుత్వం మారింది. వైసీపీ అధికారంలోకి రావడం జగన్ కూడా మెట్రో ప్రాజెక్టు అంటూ ఊరించారు. అధికారంలోకి వచ్చాక భూసేకరణ ప్రతిపాదనను చేపట్టకపోవడంతో మెట్రో ప్రాజెక్టు మూలన పడింది. మళ్లీ ఎన్నికల ముందు మెట్రో ప్రాజెక్టు అంటూ హంగామా చేసినా ప్రజలు నమ్మలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ప్రాజెక్టు పై దృష్టి సారించింది. కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది.

**విశాఖపట్నం, నవంబర్, 03, ప్రభాతవార్త**

విజయవాడలో రెండు దశల్లో మూడు కారిడార్లు పనులకు 25,130 కోట్ల రూపాయలు, విశాఖ లో రెండు దశల్లో నాలుగు కారిడార్ల పనులకు 17, 323 కోట్లు అవసరం అంటూ ప్రతిపాదనలు పంపింది. విశాఖ లో మొదటి దశ మూడు కారిడార్లు పొడవు 46.23 కిలోమీటర్లు కాగా అంచనా వ్యయం 11,498 కోట్ల రూపాయలు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం 882 కోట్ల రూపాయలు భూ సేకరణకు వెచ్చించనుంది. స్టీల్ ప్లాంట్ నుంచి కొమ్మాది జంక్షన్ వరకూ కారిడార్ వన్ నిర్మాణం జరుగుతుంది. గురుద్వారా నుంచి పాత పోస్టాఫీసు వరకూ కారిడార్ 2 నిర్మాణం, తాటిచెట్లపాలెం నుంచి చిన వాల్తేరు వరకూ కారిడార్ 3 నిర్మాణం జరుగుతుందని అధికారులు తెలిపారు. కాగా రెండవ దశలో కొమ్మాది నుంచి భోగాపురం విమానాశ్రయం వరకూ 30.67 కిలోమీటర్లు పొడవునా నిర్మాణం జరుగుతుంది. ఇందుకు అంచనా వ్యయం 5,734 కోట్ల రూపాయలు కాగా రాష్ట్ర

మిగిలింది 8లో..



# ఎన్నాళ్లీ డోలిమోతలు..

## మారేదెప్పుడు మా బతుకులు

**పాలకులు మారిన మారని గిరిజన ప్రాంతాల స్థితిగతులు**

**అనారోగ్యమొస్తే డోలి మోతలే మాకు దిక్కు..**

**ఇప్పటికైనా అధికార ప్రజాప్రతినిధులు స్పందించేనా?**

**గూడెం కొత్తవీధి, నవంబర్, 03, ప్రభాతవార్త**

పాలకులు మారిన ప్రభుత్వాలు మారిన గిరిజన ప్రాంతాలలో ఆదివాసీల బ్రతుకులు మారడం లేదు. అనారోగ్యం వస్తే చాలు డోలుమోతలే శరణ్యంగా గిరిజనుల బ్రతుకులు దర్శనమిస్తున్నాయి. అలాంటి మరొక సంఘటనే జీకేవీధి మండలం గాలికొండ పంచాయితీ బూసుకొండ గ్రామానికి చెందిన జర్త కాసులమ్మకు ఎదురైంది. తీవ్రమైన కడుపు నొప్పితో అనారోగ్యం భారీనా పడిన ఆమెను ఆసుపత్రికి తరలించేందుకు భర్త శంకర్రావు గ్రామస్తులు సహసం చేశారు.గ్రామం నుంచి ప్రధాన రహదారికి మార్గం లేకపోవడంతో గ్రామానికి అంబులెన్స్ చేరే పరిస్థితి లేకపోవడంతో సుమారు ఎనిమిది కిలోమీటర్లు డోలిమోత సహాయంతో జంపర్లోవ జంక్షన్ కు తరలించి ఆసుపత్రికి తరలించారు. సమయానికి ఆసుపత్రికి తరలించడంతో ఆమె ప్రాణాలతో బయటపడింది. ఇలాంటి పరిస్థితులలో అనేకమంది గిరిజనులు ప్రాణాలు పోయిన పరిస్థితులు ఉన్నాయని అధికార ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం కారణంగానే ఇవన్నీ జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రహదారులు ఛిద్రం కావడంతో ఆ ప్రాంతాలలో కనీస వాహనాలు చేరుకునే పరిస్థితి లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రకృతి విపత్తు సంభవించి సుమారు 50 రోజులు గడిచిన నేటికీ గిరిజన మారుమూల

- తరువాయి 8లో..



## భగవాన్ శ్రీసత్య సాయిబాబా 99వ జన్మదినోత్సవ వేడుకల్లో భాగంగా రక్తదానం

వార్త 8లో..



## 34 వార్డ్‌లో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పర్యటన

- మిగతా 8లో..

## జనసేన పార్టీలోకి చేరికలు

**కండువాలేసి ఆహ్వానించిన ఎమ్మెల్యే సుందరపు**

**వైస్ ఎంపీపీ శేషు ఆధ్వర్యంలో 220 మంది వైసీపీని వీడి జనసేనలో చేరిక..**

**సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్..**



- మిగతా 11లో..



# విజిలెన్స్ అవేర్నెస్ వీక్ 2024


## వాకథాన్ నిర్వహించిన పిఎన్‌బి సిబ్బంది

**విశాఖపట్నం, నవంబర్, 03, ప్రభాతవార్త**

పంజాబ్ నేషనల్ బ్యాంక్, సర్కిల్ ఆఫీస్ విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో విజిలెన్స్ అవేర్నెస్ వీక్ 2024, వాకథాన్ కార్యక్రమం బీచ్ రోడ్ నందు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం సర్కిల్ హెడ్ శ్రీమతి వి. నీలిమ, సర్కిల్ ఆఫీస్, ఎమ్ సి సి, పి ఎల్ పి - రామ్, శాస్త్ర, స్థానిక బ్రాంచ్ కార్యాలయాల సిబ్బంది ఉత్సాహంగా ఈ వాకథాన్ లో పాల్గొన్నారు. వారు ఎన్టీఆర్ విగ్రహం, ఆర్కె బీచ్ వద్ద కూడి అవినీతికి వ్యతిరేకంగా అవగాహన కల్పించడానికి వాకథాన్ నిర్వహించినారు.



## కొత్తపల్లి జలపాతంలో స్నానం చేస్తూ ఎంజాయ్ చేసిన అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్



- తరువాయి 8లో..

# భగవాన్ శ్రీసత్య సాయిబాబా 99వ జన్మదినోత్సవ వేడుకల్లో భాగంగా రక్తదానం

**విశాఖపట్నం, నవంబర్, 03, ప్రభాతవార్త**

భగవాన్ శ్రీ సత్య సాయిబాబా వారి దివ్య ఆశీస్సులతో స్వామివారి 99 వ జన్మదినోత్సవ వేడుకలు పురస్కరించుకొని సేవా కార్యక్రమాలలో భాగంగా ఈరోజు ఎంవివి సిటీ, పి. ఎం. పాలెం , ఎంవివి సిటీలో సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో,ఎంవీవీసాయి సెంటర్ నిర్వహణలో, రోటరీ క్లబ్ వారి సౌజన్యంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ యొక్క రక్తదాన శిబిరం సత్యసాయి సేవా సంస్థలు జిల్లా అధ్యక్షులు పి ఆర్ఎస్ నాయుడు గారు , రోటరీ క్లబ్ చైర్మన్ కె.వి శ్రీనివాస్ గారు, మాజీ చైర్మన్ జిఎస్ రాజుగారు, మరియు ఎంవివి సిటీ ఉపాధ్యక్షులు పేకల రమేష్ గారు,ప్రధాన కార్యదర్శి సత్య ప్రసాద్ బాబు గారు, కోశాధికారి అప్పారావు గారు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించినారు.ఈ యొక్క రక్తదాన శిబిరంలో 38మంది దాతలు రక్తదానం చేసినారు. ఈ యొక్క కార్యక్రమంలో పీఎం పాలెం సత్యసాయి సేవా సమితి కన్వీనర్ ప్రభాకర్ గారు, రామినాయుడు గారు, టి.వి.శివాజీ, ఏవి రామకృష్ణ రావు, టి జ్యోతి, ఏ నాగవేణి, టీ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# 34 వార్డ్‌లో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పర్యటన

**విశాఖపట్నం, నవంబర్, 03, ప్రభాతవార్త**

వార్డ్ లో ప్రతి సమస్య పరిష్కరించడం నా బాధ్యత అని స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు అన్నారు. 34 వార్డ్ లో ఉదయం 6 గంటల నుంచి 9.30 గంటల వరకు జోనల్ కమిషనర్ శ్రీ మల్లయ్య నాయుడు గారు, పలు విభాగాల అధికారులు, సిబ్బంది తో ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ, కాలువలు, వీధి దీపాలు, మంచి నీటి పై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చుటకు ప్రణాళిక సిద్ధం చేశామని అన్నారు. వార్డ్ పర్యటనలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారి దృష్టికి పలు సమస్యలు తీసుకువచ్చారు. ముఖ్యంగా నేతాజీ నగర్ లో నూకాలమ్మ గుడి పునర్నిర్మాణం చేపట్టాలని , కొబ్బరి తోటలో ఆర్చ్, దుర్గాదేవి నిర్మాణం చేయాలని, కొబ్బరి తాటిలో సచివాలయం పక్కన సామాజిక భవనం ఏర్పాటు చేయాలని, భూపేశ్ నగర్ పక్కన సచివాలయం పక్కన ఉన్న స్థలంలో సామాజిక భవనం ఏర్పాటు చేయాలని, లక్ష్మీదేవి పేటలో అమ్మవారి విగ్రహాన్ని ఆధునికరించాలని, కొబ్బరి తోటలో పార్వతి పుత్ర అసోసియేషన్ వినాయక గుడిని ఆర్థిక సాయం చేయాలని ,డాల్ఫిన్ హోటల్ దగ్గర గుడి ఆధునీకరణ, రామకృష్ణ జంక్షన్లో పార్క్ ఆధునీకరణ, యు జి డి కనెక్షలు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టి, పాతబడిన రోడ్లు మరమ్మతులు చేయాలని ,కొబ్బరి తోటలో దోబీ ఘాటు మరమ్మతులు చేసి, సామాజిక భవనం పనులు పూర్తి చేయాలని, పలు ప్రాంతాల్లో ఆర్చ్ లు ఏర్పాటు చేయాలని, శెట్టిబలిజ యాత భవనాలు నిర్మించాలని కోరారు. నిరాశ్రయాలకు భూపేష్ నగర్ లో కేటాయించిన స్థలం వేరొక చోటకి తరలించాలని, బ్రాందీ షాప్ ఏర్పాటు చేయవద్దని కోరారు. కార్యక్రమంలో టిడిపి, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు....అనంతం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద గల చాపల మార్కెట్ను మరియు జ్ఞానాపురం ఎన్నిమాంబాలయంలో సందర్శించారు...

# ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరానికి విచ్చేసిన అయ్యన్నపాత్రుడు

**విశాఖపట్నం, నవంబర్, 03, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదివారం ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరానికి విచ్చేశారు. న్యూ సౌత్ వేల్స్ పార్లమెంట్ ఆతిథ్యమిస్తున్న 67వ కామన్వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్ (సీపీసీ) లో పాల్గొనడానికి ఆయన సిడ్నీకి వచ్చారు. ఆయనతో పాటు తన కుమారుడు చింతకాయల రాజేష్ మరియు ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యదర్శి ప్రసన్న కుమార్ సూర్యదేవర కూడా వచ్చారు. అయ్యన్నపాత్రుడు గారు సిడ్నీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నప్పుడు అక్కడ నివసిస్తున్న తెలుగు ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. స్పీకర్ అర్ధరాత్రి వచ్చినప్పటికీ, పెద్ద సంఖ్యలో వారు ఉత్సాహంగా హాజరయ్యారు.

# ఉపకార విజేత వాల్తేర్ లెవెన్

**యువత మత్తుకు బానిస కావొద్దు**

**బహుమతులు ప్రధాన ఉత్సవంలో సిపి సంఖబ్రత భాగీ**






**ఆరిలోవ, నవంబర్, 03, ప్రభాతవార్త**

గత కొన్ని రోజులుగా ఆరిలోవ పినాకిల్ గ్రౌండ్స్ లో ఉత్కంఠంగా సాగుతున్న ఉపకారి కప్ సీజన్ 2 క్రికెట్ మ్యాచ్ ఆదివారంతో ఎంత ఉత్సాహంతో ముగిసింది. ఫైనల్ కు చేరుకున్న క్రాంతి లెవెన్స్ వాల్తేర్ లెవెల్స్ జట్టుల మధ్య మ్యాచ్ హోరాహోరీగా సాగింది . చివరికి వాల్తేరు 11 జట్టు ఘనవిజయం సాధించిగా క్రాంతి లెవన్స్ రన్నర్స్ గా నిలిచారు కప్పు గెలిచిన విజేతలకు నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ సంఖబ్రత బాబ్జి ఉపకార్ ట్రస్ట్ అధినేత కంచర్ల అచ్యుత రావు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ కంచర్ల అచ్యుతరావు సేవలు గురించి విన్నానని, ఆయన ప్రతి ఒక్క పేదవాడికి అండగా ఉంటూ సేవలు అందిస్తున్నారని అదేవిధంగా పోలీస్ వారి కుటుంబాలకు కూడా అండగా నిలుస్తున్నారని అన్నారు మీరు యువత గంజాయి మద్యానికి బానిసవుతున్నారని, చెడు మార్గాలకు దూరంగా ఉండి అందరికీ ఆదర్శంగా నిలవాలని కోరారు. యువత చెడు మార్గంలో నడవకుండా ఆటలపై దృష్టి సారించాలని ఆలోచనతో తన సొంత నిధులతో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన కంచర్ల అచ్యుతరావు సిపి ప్రత్యేకంగా అభినందించారు. జాతీయ క్రికెట్ జట్టుకు విశాఖ నుంచి ఆరిలోవ కు చెందిన క్రీడాకారులు ఎంపిక అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# శ్రీకాంత్ నగర్ రోడ్లో రహదారులే పార్కింగ్ ప్రదేశాలు..

**భారీ వాహనాలు ప్రైవేట్ బస్సులు రోడ్డు మీదే నిలిపివేయడంతో రాకపోకలకు అవస్థలు...**

**ప్రమాదాలు బారిన పడుతున్న ద్విచక్ర వాహనదారులు**

**ఆరిలోవ, నవంబర్, 03, ప్రభాతవార్త**





ఆరిలోవ శ్రీకాంత్ నగర్ లేఔట్ రోడ్లో భారీ వాహనాలు ప్రైవేటు బస్సులు రహదారుల పైన ఇష్టానుసారంగా పార్కింగ్ చేయడంతో పాదచారులు ద్విచక్ర వాహనదారులు నానా అవస్థలు పడే ప్రమాదాలు బారిన పడుతున్నారు. ఈ రహదారిలో పార్కింగ్ చేయవద్దని ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని పార్కింగ్ చేసిన బస్సులు వద్ద రాత్రి వేళలో మందుబాబులు చేరి ఆగడాలు సృష్టిస్తున్నారని చీకటి పడితే చాలు చిందులేస్తూ అటువైపుగా వెళ్లే వాహనదారులతో వాగ్వాదాలకు దిగుతున్నారని అక్కడ ప్రజలు వాపోతున్నారు. రోడ్డు ఇరువైపులా వాహనాలు అక్రమ పార్కింగ్ వల్లే ఎటువంటి ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆరోపిస్తున్నారు ఆరిలో వ ట్రాఫిక్ పోలీసులు లా అండ్ ఆర్డర్ పోలీసులు దృష్టి సారించి రాత్రి వేళల్లో నిఘా ఏర్పాటు చేసి మందుబాబులు ఆగడాలను అరికట్టాలని అదేవిధంగా రహదారులపై భారీ వాహనాలు ప్రైవేట్ బస్సులు రాంగ్ పార్కింగ్లను అరికట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు

# కొత్తపల్లి జలపాతంలో స్నానం చేస్తూ.. ఎంజాయ్ చేసిన అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్



**పాడేరు, నవంబర్, 03, ప్రభాతవార్త**

ఎప్పుడూ పాలనా పరంగా క్షణం తీరికలేకుండా జిల్లా వ్యాప్తంగా పర్యటనలు చేస్తూ..జిల్లా అభివృద్ధికి అన్ని శాఖల అధికారులతో సమీక్షలు,సమావేశాలు, వీడియో కాన్ఫరెన్స్, సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు అవుతున్నాయా?లేదా ? పర్యవేక్షిస్తూ బిజీ బిజీగా గడిపే అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ తన పిల్లలతో వచ్చి జలపాతంలో సరదాగా స్నానం చేస్తూ ఎంజాయ్ చేస్తూ కనిపించారు.కలెక్టర్ దినేష్ కుమార్ వాటర్ ఫాల్స్ లో స్నానం చేస్తూ కనిపించటం పలువురు ఆకర్షించారు.వివరాల్లోకి వెళితే..అల్లూరి జిల్లా జి.మాడుగుల మండలంలో ప్రముఖ పర్యాటక కేంద్రం కొత్తపల్లి జలపాతాన్ని ఆదివారం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ సందర్శించారు.ఆదివారం కావడంతో జలపాతం తిలకించేందుకు పర్యాటకులు అధిక సంఖ్యలో వచ్చారు. అయితే జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ టీ షర్ట్,షార్ట్ వేసుకొని తన పిల్లల్తో స్నానానికి దిగి అందర్నీ ఆశ్చర్యపరిచారు.కొత్తపల్లి జలపాతం పై నుంచి పడే నీటి క్రిందకు వెళ్లి జలకాలు ఆడారు. జలపాతంలో పర్యాటకులతో కలిసి కలెక్టర్ స్నానం చేసి అందర్నీ ఆశ్చర్యపరిచారు.జలపాతంలో ఉన్న నీటి కొలనులో సరదాగా కలెక్టర్ స్నానం చేస్తూ జలపాతం నిర్వాహకులు యోగ క్షేమాలు వారి స్థితిగతులను ఆదాయ వనరులు,ఉపాధి అవకాశాలపై అరా తీస్తూ కలెక్టర్ దినేష్ కుమార్ కొత్తపల్లి జలపాతంలో ఎంజాయ్ చేస్తూ సుమారు గంట వరకూ ఉల్లాసంగా గడిపారు.కొత్తపల్లి జలపాతం నిర్వాహకులు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఈ ప్రదేశానికి వచ్చి స్నానం చేస్తూ మా సమస్యలు అడిగి తెలుసుకున్నందుకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. కొత్తపల్లి జలపాతం అభివృద్ధికి చేపట్టవలసిన వాటిపై నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారని ఈ ప్రాంతం మరింతగా పర్యాటకంగా అభివృద్ధి చేందుందుకు కృషి చేయనున్నట్టు కలెక్టర్ హామీ ఇచ్చినట్టు నిర్వాహకులు తెలిపారు.



# జివిఎంసిలో నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

**నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి.**

**జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్**





**విశాఖపట్నం, నవంబర్, 03, ప్రభాతవార్త**

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో, అన్ని జోనల్ కార్యాలయాలలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్ )కార్యక్రమం" 2024 నవంబర్ 04 వ తేదీ సోమవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించబడునని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు.కావున,నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, మొక్కల విభాగం, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై నగర ప్రజలు 04 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు వారు తెలియచేశారు.

# నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని స్టీల్ ప్లాంట్ రైతు బజార్లో నిరసన




**జగదాంబ, నవంబర్, 03, ప్రభాతవార్త**

ఆకాశాన్నంటిన నిత్యావసర వస్తువులు ధరలు అదుపు చేయడానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, రేషన్ డిపో ల ద్వారా నిత్యావసరాలు సరఫరా చేయాలని ఏపి మహిళా సమాఖ్య అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి బూసి పరమేశ్వరి డిమాండ్ చేశారు... ఈ రొజు ఉదయం స్టీల్ ప్లాంట్ రైతు బజార్లో మహిళలు నిరసన చేపట్టారు... ఈ సందర్భగా పరమేశ్వరి మాట్లాడుతూ ఇటీవల ఉల్లి పాయలు లోడుతో కర్నూలు మార్కెట్ యార్డుల్లో వందల లారీలు బారలు తీరాయని... టన్ను 5 వేలకు ( కిలో %=౦% 5/- ) కూడా కొనడానికి హెూల్సేల్ వ్యాపారులు ముందుకు రాలేదన్నారు.. రిటైల్ మార్కెట్లో కేజి ఉల్లి 50 రూపాయిలు ... కంది పప్పు 200/- , బియ్యం 60/-, నూనె 120/- , చింత పండు 70/-, కిలో 80/- తక్కువకు ఏ కూరగాయ దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు... పెరిగే ధరలకు హద్దే లేదా? ఏలే వారికి సిగ్గే లేదా? అని జనం ప్రశ్నిస్తున్నారనీ .... తెల్ల కార్డు వారికి బియ్యం మాత్రమే కాకుండా ఆధార్ కార్డు ఉన్నవారందరికీ రేషన్ డిపో ద్వారా ఉప్పు- పప్పు, ఉల్లి - వెల్లుల్లి, ఎండు మిర్చి - పచ్చి మిర్చి, గోధుమ పిండి - ఉప్పిడి రవ్వ ఇత్యాది 24 రకాల నిత్యావసరాలు ప్రజలకు పంపిణీ చేయాలనీ డిమాండ్ చేశారు.. అధిక ధరలు ఉన్న వస్తువులు ప్రభుత్వం సరఫరా చెస్తే అక్రమనిల్వ వ్యాపారులు దారికొచ్చి ధరలు ఆకాశాన్ను%శీ%చి దిగి వస్తాయన్నారు.... ధరల నియంత్రణకు ప్రత్యేక నిదులు విడుదల చేసి ప్రభుత్వమే రైతులనుండి పంటలు కొని రేషన్ డిపో ద్వారా అమ్మితే రైతు కూడ అన్నం తింటాడన్నారు.... లికే తులసి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కోలివలస లక్ష్మి, రమణమ్మ, కింజిరి రమ్య తదితరులు పాల్గొన్నారు...

# జీవీఎంసీ 69వ వార్డ్‌లో చురుకుగా టీడీపీ సభ్యత్వ నమోదు

**విశాఖపట్నం, నవంబర్, 03, ప్రభాతవార్త**

జీవీఎంసీ 69వ వార్డ్ లో తెదేపా సభ్యత్వం నమోదు కార్యక్రమం ఆదివారం చురుకుగా సాగింది. తెదేపా శ్రేణులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా వార్డ్ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి రెడ్డి పాల్గొని మాట్లాడుతూ తెదేపా పై నమ్మకం,అభిమానం చంద్రబాబు నాయుడు పరిపాలన విధానం నచ్చి సభ్యత్వానికి ముందుకు రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# విశాఖకు మెట్రో మణిహారం

(మొదటి పేజీ నుంచి)



ప్రభుత్వం భూ సేకరణ నిమిత్తం 23 కోట్లను వెచ్చిస్తుంది. 2017 మెట్రో రైలు పాలసీలో భాగంగా కలకత్తా లో నిర్మాణానికి వందశాతం వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వమే భరించింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, రాష్ట్ర విభజనను దృష్టి లో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వమే మొత్తం వ్యయం భరించాలంటూ గత నెలలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి చర్చలు జరిపారు. కేంద్ర ప్రభుత్వంలో కీలక స్థానం లో ఉన్న కూటమి ప్రభుత్వం మెట్రో ప్రాజెక్టు ను సాధిస్తుందని ప్రజలు గట్టిగా విశ్వసిస్తున్నారు.

# ఎన్నాళ్లీ డోలిమోతలు..

(మొదటి పేజీ నుంచి)



ప్రాంతాలలో కనీస సహాయక చర్యలు చేపట్టకపోవడం గిరిజనులపై అధికారులకు చిన్న చూపేనని స్పష్టమవుతుందని ఆ ప్రాంత గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పాలకులు మారినా ప్రభుత్వాలు మారినా తమ బతుకులు మారడం లేదని 77 ఏళ్ల స్వాతంత్ర భారత దేశంలో నేటికీ ఇలాంటి దుస్థితి తాము అనుభవించడం విచారకరమని కన్నీంటి పర్యంతమవుతున్నారు. డోలిమోతల సహాయంతో ఆసుపత్రికి తరలించలేక ఎన్నో ప్రాణాలు గాలిలో కలిసిపోతున్న అధికారులలో ప్రజా ప్రతినిధులలో చలనం లేకపోవడం తమకు దిగ్భ్రాంతికి గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గిరిజన ప్రాంతాలలో విధులు నిర్వహిస్తున్న అధికారులు ప్రజా ప్రతినిధులు కలెక్టర్లు ఐటీడీఏ అధికారులు తక్షణమే స్పందించి గిరిజన మారుమూల ప్రాంతాలలో పరిస్థితిని ఆదివాసీలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో అభివృద్ధికి సహకరించాలని వేడుకుంటున్నారు.

# అనుమానంతో ఆటో డ్రైవర్‌పై దొంగంటూ దాడి

**తీవ్ర గాయాలతో ఎయిర్పోర్ట్ క్రైమ్ పీఎస్ లో ఆరోగ్య పరిస్థితి విషమించడంతో విమ్స్ లో చికిత్స**

**విశాఖ క్రైం, నవంబర్, 03, ప్రభాతవార్త**







అనుమానంతో ఓ ఆటో డ్రైవర్ పై దొంగంటూ మద్యం మత్తులో కొందరు యువకులు దాడి చేశారు. అంతేకాకుండా స్తంభానికి కట్టేసి దొంగతనం ఒప్పుకోమని చితక బాధారు. దీంతో ఆటో డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి. దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోకుండా పోలీసులకు దుండగులు అప్పగించి స్టేషన్లో అతనిని నిర్బంధించడం విశేషం. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో భార్య అభ్యర్ధన మేరకు పోలీసులు విడిచిపెట్టారు. సి పి వాట్సాప్ ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చిన ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ఆరిలోవ, పెదగదిలిలో ఎస్ పి ఎన్ ఎం కార్తీక్, భార్య పిల్లలతో నివాసముంటున్నాడు. కార్ల షోరూంలో కారు డ్రైవర్ గా పని చేస్తూ, ఖాళీ సమయంలో ఆటో నడుపుతూ కార్తీక్ జీవనం సాగిస్తున్నాడు. గత నెల 22న, రాత్రి 11:00 గంటల సమయంలో ఆటో బేరం మీద మాధవధార, న్యూ సాయిరాం పార్లర్ వద్దకు కార్తీక్ వెళ్లాడు. కస్టమర్లను దించేసి, అక్కడ భార్య శాంతితో ఫోన్లో మాట్లాడుతుండగా, ఆరుగురు వ్యక్తులు అక్కడికి వచ్చి దౌర్జన్యం చేసి సెల్ ఫోన్, పర్సు (ఆధార్ కార్డు, గుర్తింపు కార్డు, లైసెన్స్, రూ. 5000నగదు, సర్వీస్ డబ్బులు), బ్లూటూత్ లాక్కొని విచక్షణ రహితంగా దాడి చేశారు. అంతేకాకుండా కార్తీక్ ఫోన్ లాక్ చెప్పమని, ఫోన్ పే నెంబర్ చెప్పమని వేధించి రూ. లక్ష ఇస్తే వదిలేస్తామని బెదిరించారు. ఎందుకు ఇలా చేస్తున్నారని కార్తీక్ వారిని అడగ్గా, దొంగగా అనుమానించి కొడుతున్నామని చెప్పి, కరెంటు స్తంభానికి కట్టేసి, 11నుండి రాత్రి రెండు గంటల వరకు తీవ్రంగా కొట్టి హింసించారు.

**దాడి చేసిన వారిని వదిలేసి ఆటో డ్రైవర్ని నిర్బంధించిన పోలీసులు...**

అర్ధరాత్రి రెండు గంటల తర్వాత రక్షక్ పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి ఇటువంటి విచారణ చేయకుండా దాడి చేసిన వారిని వదిలేసి ఎయిర్పోర్ట్ క్రైమ్ పోలీసులకు కార్తిక్ ను అప్పగించారు. తాను ను నేరం చేయలేదని క్రైమ్ పోలీసులకి చెప్పిన అతనిని వదలలేదు. మరుసటి రోజు 23న, కార్తీక్ భార్య శాంతి వచ్చి, భర్త చనిపోయేటట్టు ఉన్నాడని, పోలీసులను బ్రతిమాలగా, ఆటోని స్టేషన్లో ఉంచి రాత్రి 8:30 గంటల సమయంలో కార్తీక్ ను వదిలేశారు. తీవ్ర గాయాలతో నడవలేని పరిస్థితిలో ఉన్న కార్తీక్ ను భార్య విమ్స్ ఆసుపత్రికి తీసుకొని వెళ్లి చూపించింది. కార్తీక్ శరీరం మీద తీవ్ర గాయాలతో పాటు, కుడి చెవి బాగా కన్నం పడి, రక్తస్రావం జరుగుతుండడంతో సర్జరీ చేస్తామని వైద్యులు చెప్పారు. అయితే మెరుగైన చికిత్స కోసం కేజీహెచ్ కి వెళ్ళి జరిగిన విషయం చెప్పడంతో, వైద్యులు ఎమ్మెల్సీ ఇచ్చారు. కోలుకున్న కార్తీక్, తనను అకారణంగా దొంగ అని ముద్ర వేసి, దాడి చేశారని, అలాగే తాను డ్రైవర్ గా పని చేస్తున్న కార్ల షోరూమ్ లో క్రైమ్ పోలీసులను పంపించి ఉద్యోగం తీయించిన ఆరుగురు దుండగులపై చర్యలు తీసుకొని, తన వస్తువులను, పర్సు, స్టేషన్ లోని ఆటోని ఇప్పించవలసిందిగా సీపీని వాట్సాప్ లో విజ్ఞప్తి చేశారు. ఈ సంఘటన వెలుగులోకి రావడంతో పోలీసుల్లో కదలిక వచ్చినట్టు తెలిసింది. ఆటో డ్రైవర్ పై దాడి చేసింది గంజాయి బ్యాచ్ అని పోలీసులు భావిస్తున్నారు. ఏది ఏమైనా అకారణంగా ఆటో డ్రైవర్ పై దొంగని ముద్ర వేసి దాడికి పాల్పడిన అగంతుకులపై చర్యలు తీసుకోవాలని ఆటో డ్రైవర్లు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పోలవరం ప్రాజెక్ట్ ముప్పు గ్రామాలకే కదాఅని నిర్లక్ష్యం చేయటం తగదు - ఎంపిపి



వి.ఆర్.పురం, నవంబర్, 03, ప్రభాతవార్త

పోలవరం ప్రాజెక్ట్ ముంపు గ్రామాలే కదాని, అట్టి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టకుండా నిర్లక్ష్యం చేయటం తగదని, ఎంపిపి కారం.లక్ష్మి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం శ్రీరామగిరి గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీరామగిరి గ్రామంలో ఎంపిపి లక్ష్మి, స్థానిక సర్పంచ్ పులి. సంతోష్ కుమార్ తో కలిసి,తాగునీటి పథం విద్యుత్ మోటర్ ను ప్రారంభించారు. ఎంపిపి నిధుల ద్వారా శ్రీరామగిరి గ్రామానికి తాగునీటి పథకానికి విద్యుత్ మోటార్ మంజూరైంది. సంబంధిత మోటర్ ను అమర్చిన అనంతరం ఎంపిపి స్విచ్ వేసి,తాగునీటి పథకాన్ని పూన:ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సంబంధిత గ్రామాల్లోని అంతర్గత రహదారుల దుస్థితి చూసి ఆమె చలించిపోయారు. అన్ని ముంపు గ్రామాల్లో అభివృద్ధి పనులను యధావిధిగా కొనసాగించాలని ఆమె ఈ సంధర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు గొంది.దారయ్య, పూసం.రవివర్మ, మాజీ సర్పంచ్, సున్నం.సీతమ్మ, సిపిఎం నాయకులు తోడం.రాజు, గుండిపూడి.లక్ష్మణరావు, ఆత్మకూరు.కాంతారావు, చీరపు.తాతబాబు, సోడి.మల్లయ్య, తోడం.మంగమ్మ, సోడిశ్రీను, నాళ్ళారపు. చందర్రావు, నాళ్ళారపు. సత్యనారాయణ, తుమ్మలపల్లి, నాగేశ్వరావు, బాలు, పోషిబాబు, రవి ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## తాగునీటి చేతిపంపు రిగ్గు పనులకు ఎంపిపి లక్ష్మీ శంకుస్థాపన



వి.ఆర్.పురం, నవంబర్, 03, ప్రభాతవార్త

ఎంపిపి నిధుల నుండి మండలంలోని శ్రీరామగిరి గ్రామ పంచాయతీ పరిధిలోని చొక్కనపల్లి గ్రామానికి, మంజూరైన చేతి పంపు ఏర్పాటు రిగ్గు పనులకు ఎంపిపి లక్ష్మి, స్థానిక సర్పంచ్ పులి.సంతోష్ కుమార్ తో కలిసి టెంకాయ కొట్టి పనులను ప్రారంభించారు. రిగ్గు పనులు పూర్తైన వెంటనే బోరు బొంగించి గ్రామస్తులకు తాగునీటి సమస్య తీర్చాలని ఎంపిపి నిర్వాహకులకు చెప్పారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు గొంది.దారయ్య, పూసం.రవివర్మ, మాజీ సర్పంచ్, సున్నం.సీతమ్మ, సిపిఎం నాయకులు తోడం.రాజు, గుండిపూడి.లక్ష్మణరావు, ఆత్మకూరు.కాంతారావు, చీరపు.తాతబాబు, సోడి.మల్లయ్య, తోడం.మంగమ్మ, సోడిశ్రీను, నాళ్ళారపు. చందర్రావు, నాళ్ళారపు. సత్యనారాయణ, తుమ్మలపల్లి, నాగేశ్వరావు ,బాలు, పోషిబాబు, రవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సక్రమంగా రేషన్ బియ్యం అందించాలి

### కొంత సీమ సర్పంచ్ గుమ్మ నాగేశ్వరరావు

దుంబ్రిగుడ నవంబర్, 03, ప్రభాతవార్త



పంచాయతీలో రేషన్ బియ్యం ప్రతి రేషన్ వినియోగదారులకు సక్రమంగా అందించాలని గుంటసీమ సర్పంచ్ గుమ్మ నాగేశ్వరరావు రేషన్ బియ్యం అందిస్తున్న వారిని ఆదేశించారు. ఆదివారం ఇంటింటికి రేషన్ అందిస్తున్న వాహనాన్ని పరిసలించి రేషన్ దారులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికి రేషన్ బియ్యం సక్రమంగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.

# రాత్రివేళల్లో డిఎస్పీ ఆకస్మిక తనిఖీలు

రాజవొమ్మంగి నవంబర్, 03, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలంలో గల రాజవొమ్మంగి, జడ్డంగి పోలీస్ స్టేషన్లను రంపచోడవరం నూతన డిఎస్పీ జి.సాయిప్రశాంత్ శనివారం రాత్రి ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభాతవార్తతో ఆయన మాట్లాడుతూ రంపచోడవరం డీఎస్పీ గా విధుల్లోకి చేరి మూడు రోజులు అయ్యిందని అన్నారు. పోలీసులు రాత్రులు విధులు పట్ల ఆకస్మిక తనిఖీలు చేయడం జరుగుతుందని అన్నారు. వివిధ కేసుల్లో పురోగతిని స్వయంగా వచ్చి పరిశీలన చేస్తున్నట్లు తెలిపారు. గంజాయి అక్రమ రవాణాపై ప్రధానంగా దృష్టి సారించామని అన్నారు. ఈకార్యక్రమంలో సి.ఐ. సన్యాసినాయుడు, ఎస్.ఐ. లు నరసింహమూర్తి, చిన్నబాబు, ఎస్.బి హెడ్ కానిస్టేబుల్ దుర్గారావు, జడ్డంగి ఏ. ఎస్.ఐ. సురేష్, హెడ్ కానిస్టేబుల్ లు సుబ్బారావు, శాస్త్రి, కానిస్టేబుల్ లు ప్రసాద్ రెడ్డి, సురేష్, శివలింగేశ్వరి పాల్గొన్నారు.

## చాపరాయి జలపాతం వద్ద పర్యాటకులు సందడి




దుంబ్రిగుడ రూరల్ నవంబర్, 03, ప్రభాతవార్త

ప్రముఖ పర్యటక కేంద్రం చాపరైజల కోసం వద్ద ఆదివారం పెద్ద సంఖ్యలో పర్యాటకులు తరలి రావడంతో ఎంతో సందడి నెలకొంది. పర్యాటక ప్రాంతాలైన అంజన సిల్క్ ఫారం, చాపరాయి, జాతీయ రహదారి ఇరువైపులో ఉన్న వలసి తోటల్లో సెల్ఫీలు, ఫోటోలు తీసుకుంటూ కుటుంబ సమేతంగా ఉల్లాసంగా గడపారు.

## వెలగలపాలెంలో వీధిదీపాలు ఏర్పాటు

రాజవొమ్మంగి నవంబర్, 03, ప్రభాతవార్త





ఆదివారం చెరుకుంపాలెం పంచాయితీ పాతవెలగలపాలెం గ్రామంలో విద్యుత్ స్తంబాలకు వీధి లైట్లను ఏర్పాటు చేయడం జరిగిందని సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు తెలిపారు. కొత్త వెలగలపాలెం, మిరియాలవీధి, మర్రిపాలెం, చెరుకుంపాలెం, సంజీవనగరం, బోర్నగూడెం గ్రామాల్లో కూడా వీధి దీపాలను ఏర్పాట్లు చేస్తున్నట్లు సర్పంచ్ వెల్లడించారు. ప్రతీ గ్రామంలో ప్రజలను అడిగి వారికి అవసరమైన ప్రాంతాల్లోనే విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యుత్ వీధిదీపాలు ఏర్పాటుకు కాకినాడ జిల్లా పెద్దాపురం నుండి ప్రవేటు ఎలక్ట్రికల్ సిబ్బందిను తీసుకొని రావడం జరిగిందని సర్పంచ్ అన్నారు.

# పించన్ల పంపిణీలో జిల్లా ప్రథమస్థానం

### హ్యాట్రిక్ సాధించిన కలెక్టర్‌కు అభినందనల వెల్లువ



పాడేరు, నవంబర్, 03, ప్రభాతవార్త

పించన్ల పంపిణీలో జిల్లా మరోసారి ప్రథమ స్థానం సాధించడం పట్ల జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ కు అభినందనలు వెల్లువెత్తాయి.గత ఆగస్టు సెప్టెంబర్ నెలలతో పాటు అక్టోబర్ నెలలో కూడా పింఛన్ల పంపిణీలో మొదటి స్థానం సాధించి హ్యాట్రిక్ సాధించడం పట్ల సంబంధిత అధికారులను కలెక్టర్ అభినందించారు. జిల్లాలో 1,24,354 మంది లబ్దిదారులకు రూ. 51,79,56,000లు పించన్లు విడుదల కాగా 1,23,706 మందికి రూ. 51,52,75,500లు పంపిణీ చేసి 99.48 శాతం పంపిణీతో అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా పించన్ల పంపిణీని నిరంతరం పర్యవేక్షించిన డిఆర్డిఎ పిడి వి. మురళిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించిన ఎంపిడిఓలను, క్షేత్ర స్థాయిలో ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చి సకాలంలో లబ్దిదారులకు పించన్లు పంపిణీ చేసిన సచివాలయ సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. ఇదే స్ఫూర్తిని ప్రతి నెలా కొనసాగించి జిల్లాను మొదటి స్థానంలో నిలబెట్టాలని సంబంధిత సిబ్బందిని, అధికారులను కలెక్టర్ విజ్ఞప్తి చేసారు.

## ఓం శాంతి ఆశ్రమంలో 'భగినీ హస్త' కార్యక్రమం



పాడేరు, నవంబర్, 03, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు టి టి డి కళ్యాణ మండపం ఓం శాంతి ఆశ్రమం,లో"భగినీ హస్త" భోజనం సందర్భంగా బ్రహ్మకుమరీస్, ఆత్మిక సోదరులకు భోజన కార్యక్రమాలు ఆదివారం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా స్థానిక సేవాకేంద్రం సంచాలకులు బ్రహ్మకుమారి విజయ అక్కయ్య మాట్లాడుతూ ప్రపంచంలో చాలా సహజంగా కలుపుకోగలిగిన పవిత్రమైన సంబంధం సోదర సోదరీ సంబంధం. కాబట్టి సోదరి పట్ల ఎలాగైతే నిర్దోష భావన ఉంటుందో అలా ప్రపంచం లోని సమస్త స్త్రీ జాతి పట్ల అంతే పవిత్రమైన భావనని కలిగి ఉండే బాధ్యతని గుర్తు చేసే పండుగే ఈ భగినీ హస్త భోజన పండుగ అని తెలియచేసారు. ఈరోజున సోదరి చేతి భోజనం స్వీకరించిన సోదరునికి ఆపమృత్యు భయం, యమబాధలు నుండి రక్షింపబడతారన్నారు.ఈ కార్యక్రమంలో ఉమా నీలకంఠ స్వామి ఆలయం ధర్మకర్త కొట్టగుల్లి. సింహాచలం నాయుడు,రమాదేవి దంపతులు, మోదకిరణ్ మణికంఠ అన్నదాన ట్రస్ట్ అధ్యక్షులు శివరాత్రి శ్రీనివాస్ , ఆధ్యాత్మిక కార్యక్రమాల బృంద సభ్యులు రత్నం , రాజు బాబు,దేముడు, రిటైర్డ్ హెచ్ ఎం. బాబురావు మాస్టారు , వ్యాపారస్తులు అనిల్, సన్యాసి రావు, రామా మెడికల్స్ మూర్తి, చింతపల్లి స్కూల్ హెడ్ మాస్టర్ జే.కొండలరావు, రాములుపుట్టు గ్రామ సర్పంచ్ చిట్టిబాబు , ఎంపీటీసీ నరసింహ మూర్తి, గెడ్డంపట్టు గ్రామస్తులు మన్య తోరణం సంస్థ అధ్యక్షులు వెంకట రమణ, ఓం శాంతి సభ్యులు ఈశ్వరరావు ఇతర సోదరులందరూ ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## అన్నవరం సత్యనారాయణ స్వామి సమేత రమాదేవి అమ్మవారు, శివుడు, నిలువెత్తు విగ్రహాలు ఏర్పాటుకు భూమి పూజ

పాడేరు, నవంబర్, 03, ప్రభాతవార్త



పాడేరు శ్రీ ఉమానీలకంటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ అన్నవరం సత్యనారాయణ స్వామి సమేత రమాదేవి అమ్మవారు, శివుడు, నిలువెత్తు విగ్రహాల తయారీకి పూజ నిర్వహిస్తున్న ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ రామ పంతులుగారు,ఆధ్యాత్మిక సేవ బృంద సభ్యులు. గిరిజన ప్రాంతంలో శ్రీ అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు చేసుకొనుటకు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని పాడేరు శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి సమేత శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయం వద్ద ఆదివారం ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ రామ పంతులు, ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలంనాయుడు,రమాదేవి, ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం: ఉప అధ్యక్షులు: కొత్తగుల్లి రామారావు, వంతిని రాజబాబు, శ్రీనాధు శ్రీను, ఆలయ ముఖ్య కార్యనిర్వహక సభ్యులు కొండపల్లి సింగన్న, పొట్నూరి రవిశంకర్,పాల్గొన్నారు.

## జనవాసాలు మధ్య మద్యం దుకాణం వద్దంటూ నిరసన





రాజవొమ్మంగి నవంబర్, 03, ప్రభాతవార్త

జనవాసాలు మధ్య మద్యం దుకాణం వద్దంటూ మహిళలు, స్థానికులు ఆందోళన చేశారు. రాజవొమ్మంగి విద్యానగర్ ప్రాంతంలో మద్యం దుకాణం ఏర్పాటుకు సిద్ధమవుతున్న తరుణంలో మాప్రాంతం వద్దంటూ రహదారికి మధ్యలో.కంచెను వేశారు. సమస్య ను తెలుసుకొన్న రాజవొమ్మంగి ఎస్.ఐ నరసింహమూర్తి, మండల టిడిపి అధ్యకులు గొల్లపూడి పెద్దిరాజు ఆప్రాంతానికి చేరుకొని సమస్యను తెలుసుకొన్నారు. మద్యం దుకాణం సమీపంలో బి.సి.బాలురు వసతి గృహం, ప్రభుత్వ ఆసుపత్రి ఉన్నాయని, వ్యవసాయ పనులకు వెళితే చిన్నపిల్లలు ఇళ్ల వద్ద ఉంటారని మహిళలు ముక్తకంఠంతో ఎస్.ఐ నరసింహమూర్తి, పెద్దిరాజుకు తెలిపారు.ప్రజలకు ఇబ్బంది ఉన్న చోట దుకాణం ఏర్పాటు జరగదని ఇరువురు ప్రజలకు తెలుపడంతో ఆందోళనను విరమించారు.

## ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి ఆలయానికి భక్తులు వితరణ



పాడేరు, నవంబర్, 03, ప్రభాతవార్త

పాడేరు శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి ఆలయానికి కి భక్తి పూర్వకంగా, ఇన్వర్టర్, బ్యాటరీస్ వైర్లను,ఆలయ అభివృద్ధికి 20 సిమెంట్ బస్తాలను ఆలయ ప్రధాన అర్చకులు శ్రీరామం, ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు లకు పాడేరు దొండ కు చెందిన నాగేశ్వరరావు, లతా దంపతులు, కుమారులు రేవంత్,నవనీత్,డోకుపర్తి నూక అప్పలరాజు వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం: ఉప అధ్యక్షులు: కొత్తగుల్లి రామారావు, వంతిని రాజబాబు, శ్రీనాధు శ్రీను, ఆలయ ముఖ్య కార్యనిర్వహక సభ్యులు కొండపల్లి సింగన్న, పొట్నూరి రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

### నిర్వాసితుల సమస్యలు పరిష్కారం చేయకుండా

# స్టీల్ ప్లాంట్ ఎలా ఏర్పాటు చేస్తారు..



నక్కపల్లి, నవంబర్, 03, ప్రభాతవార్త

వైజాగ్ చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ నిర్వాసితులు పోరాట కమిటీ సమావేశం ఆదివారం నక్కపల్లి మండలం చందనాడ తుఫాన్ భవనం లో జరిగింది,ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు పలు అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా, నక్కపల్లి లో ఏర్పాటు చేయబోతున్న వైజాగ్ చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ కొరకు సేకరించిన భూములలో ప్రభుత్వం ఆర్సెలాల్ మిట్టల్,విప్పన్ స్టీల్స్ సంయుక్తంగా స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని నిన్న స్వయానా రాష్ట్ర ముఖ్యమంత్రే ప్రకటించారని నిర్వాసితుల సమస్యలు పరిష్కారం చేయకుండా స్టీల్ ప్లాంట్ ఎలా ఏర్పాటు చేస్తారని ముఖ్యమంత్రి ని ప్రశ్నిస్తున్నామని నాయకులు తెలిపారు. పరిశ్రమలు, అభివృద్ధి ఎంత ముఖ్యమో ఆ పరిశ్రమలు ఏర్పాటు కు భూములు, జీవితాలు త్యాగం చేస్తున్న నిర్వాసితులను ఆదుకోవడం కూడా అంతే ముఖ్యమని ముఖ్యమంత్రి గారు కి తెలియదా అని ప్రశ్నించారు. ఇల్లులు కోల్పోతున్నటువంటి వారికి నేటికీ ఎక్కడ పునరావసం కల్పిస్తారో ప్రభుత్వం స్పష్టం చేయలేదని ఏ సంవత్సరానికి 18 సంవత్సరాలు నిండిన వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇస్తారు ఆ ప్యాకేజీ కూడా ఎంత ఇస్తారు నేటికీ స్పష్టం చేయలేదన్నారు. అంతేకాకుండా అనేకమంది పేద సాగుదారులు సాగు చేసుకుంటున్న భూములకి పరిహారం చెల్లించలేదని, చట్ట ప్రకారం చెట్లకు, నిర్మాణాలకు, బోరుబావులకు చెల్లించవలసిన పరిహారం పూర్తిస్థాయిలో చెల్లించలేదని ఇన్ని సమస్యలు పరిష్కారం కాకుండా ఉన్నప్పటికీ ఇవి పరిష్కారం చేయాల్సినటువంటి ప్రభుత్వం అవి పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు కోసం భూములు ఇచ్చినటువంటి రైతులను, ఉపాధి కోల్పోతున్నటువంటి కూలీలను, వృత్తుదారులను ఇక్కడ ఏర్పాటు చేసిన చేసిన పరిశ్రమలు వదిలే విష రసాయన జలాలు, వ్యర్ధాలు సముద్రంలో కలిసి చేపలు చనిపోయి వృత్తి కోల్పోయే మత్స్యకారులను ఏ విధంగా ఆదుకుంటారో తెలియచేయకుండా నిర్వాసితులను మోసం చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. పరిశ్రమలు, అభివృద్ధి ఎంత ముఖ్యమో ఆ పరిశ్రమలు ఏర్పాటు కోసం త్యాగం చేస్తున్నటువంటి రైతులను , కూలీలను ఆదుకోవడం కూడా అంతే ముఖ్యం.నిర్వాసితుల సమస్యలు పూర్తిగా పరిష్కారం అయిన తర్వాత మాత్రమే ఇక్కడ ఏ విధమైన పరిశ్రమలైనా ఏర్పాటు చేయాలని అప్పటివరకూ ఎటువంటి పరిశ్రమలు ఏర్పాటు చేసిన ఊరుకునేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, నాయకులు ఎం.సత్యనారాయణ,టి.అప్పలస్వామి, గోవిందరావు, ఎస్.చిన్న,ఆర్.అప్పారావు, యూ.రమేష్, పి.చిన్నతాత, టి.నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బక్కల పనుకు శ్మశానం, సిసి రోడ్డు పనులకు సర్పంచ్ శంకుస్థాపన

పాడేరు, నవంబర్, 03, ప్రభాతవార్త



పాడేరు మేజర్ పంచాయతీ బక్కలపనులు - శ్మశాన వాటికకు వెళ్లే రహదారి ని సిమెంట్ రోడ్డు నిర్మించేందుకు పాడేరు మేజర్ పంచాయతీ సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి,టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు ఆదివారం శంఖు స్థాపన చేసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు, వార్డ్ మెంబర్ గోపాలకృష్ణ( అబ్బాస్), వార్డ్ మెంబర్ వర్ధన వరలక్ష్మి, మాజీ సర్పంచ్ వర్తన పిన్నయ్యదొర, కార్ యూనియన్ ప్రెసిడెంట్ నాయుడు,కాంట్రాక్టర్ నూకరాజు,గ్రామస్తులు నాయుడు , స్వామి నాయుడు ( కరెంట్)గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయరాలుకు ఘన సత్కారం



నక్కపల్లి, నవంబర్, 03, ప్రభాతవార్త

అనకాపల్లిలో ప్రముఖ స్వచ్ఛంద సంస్థ ఇన్నర్ వీల్ లిటరసీ మిషన్ వారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రేవు పోలవరం ఉపాధ్యాయుని పి. స్వర్ణ గౌరీ కి ఇన్నర్ వీల్ ఎడ్యుకేషన్ అవార్డ్ ఫర్ ఎక్సెన్స్ ఇన్ టీచింగ్ మ్యాథమెటిక్స్ అనే అవార్డును బహుకరించి ఘనంగా సత్కరించారు. స్వర్ణ గౌరీ గణితం బోధించడంలో అత్యంత ప్రతిభను కనబరుస్తూ విద్యార్థులకు అనేక రకాలైన సులభ పద్ధతుల్లో విద్యార్థులకు గణితాన్ని బోధిస్తున్నారు. స్వర్ణ గౌరి ని పిఆర్టియు నాయకులు భద్రరావు అభినందించారు. ఇటువంటి ఉపాధ్యాయుని ఎస్. రాయవరం మండలంలో పనిచేయడం మా అందరికీ ఎంతో అదృష్టం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. జిల్లా అధ్యక్షులు శ్రీమతి లక్ష్మీ శ్రీనివాస్ సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# అల్లూరి జిల్లాలో కూటమి ప్రభుత్వం ఎన్‌ఆర్‌ఈజిఎస్, పలు అభివృద్ధి నిధులు ఇవ్వకపోవడం బాధాకరం..

### పాడేరులో అల్లూరి జిల్లా అధ్యక్షులు పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర, అరకు ఎంపీ డా"తనూజ రాణి, ఉమ్మడి జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం:



పాడేరు, నవంబర్, 03, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా అధ్యక్షులు పాడేరు శాసన సభ్యులు విశ్వేశ్వర రాజు కి మర్యాద పూర్వకంగా కలిసిన వైసీపీ ప్రజా ప్రతినిధులు ఈ సందర్భంగా పాడేరు కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విశేశ్వర రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యేలు,ఎంపి,ఛైర్పర్సన్ మాట్లాడుతూజి ఇటీవలే కూటమి ప్రభుత్వం కేటాయించిన ఎన్ ఆర్ ఈ జి ఎస్ మరియు పలు అభివృద్ధి నిధులు అల్లూరి జిల్లాలో ఇవ్వకపోవడం సరికాదని అల్లూరి జిల్లా వైసీపీ ప్రజా ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు.బిప్రజా పాలన అంటే అన్ని ప్రాంతాలకు ఒకేలా చూడలే కానీ అల్లూరి జిల్లాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ,ఎమ్మెల్యే లు ఉన్నారని నిధులు ఇవ్వకపోవడం సరికాదని వారు ఆరోపించారు.గత వైసీపీ ప్రభుత్వం ప్రాంతాలకు కులాలకు అతీతంగా అందరికీ ఒకేలా చూసి అనేక సంక్షేమ పథకాలు అందించామన్నారు. పాడేరు శాసన సభ్యులు అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి జిల్లాలో భాలంగా ఉంది అల్లూరి జిల్లాలో ఎంపీపీ లు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు వార్డు మెంబర్లు అందరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వారే ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రోటోకాల్ ఇవ్వకుంటే అధికారులకు నిలదీయండి,కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచక పరిపాలనీ నిలదీయాలి ప్రజలు పక్షాన నిలబడి నియోజక వర్గం అభివృద్ధికి తోడ్పడాలి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి గిరిజన ప్రాంత ప్రజలు విశేష ఆదరణ ఉంది నాయకులు ప్రజలకు తోడుగా ఉండాలి పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలనీ అన్నారు, కూటమి ప్రభుత్వం హామీలు విఫలం అవుతున్నారు, ప్రజలు మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావాలని కోరుతున్నారు నాయకులు అందరు పార్టీకి కట్టుబడి ఉంటూ కలిసి కట్టుగా పనిచేయాలని ఎమ్మెల్యే కోరారు,

# పల్లెల్లో గుడుంబా... కిక్కే కిక్కు...

- మారుమూల పల్లెల్లో జోరుగా నాటు సారా అమ్మకాలు... తయారీ కేంద్రాలు.
- వివిధ మార్గాల్లో సరిహద్దులు దాటుతున్న నాటు సారా అక్రమ రవాణా.
- నామ మాత్రంగా తనిఖీలు.. ముడుపుల మత్తులో అధికారులు.
- రోడ్డున పడుతున్న పేద కుటుంబాలు..
- బడాబాబుల అండతోనే అమ్మకాలు..తయారీ కేంద్రాలు నిర్వహణ .
- యువకులు సైతం మద్యానికి బానిసలవుతున్నారు.
- స్కూల్ బ్యాగ్‌లు వాటర్ క్యాన్ ప్లాస్టిక్ కవర్‌లలో రవాణా..
- కన్నెత్తి చూడని ఎక్సైజ్ అధికారులు

ఎటపాక, నవంబర్, 03, ప్రభాతవార్త



మండల వ్యాప్తంగా అనేక గుడెల్లో నాటు సారా గుప్పుమంటు కిక్కు ఎక్కిస్తుంది.అయిన అధికారుల తనిఖీలు మాత్రం నామమాత్రంగా ఉంటున్నాయి అనే విమర్శలు వెల్లువెత్తున్నాయి.ప్రధానంగా పిచ్చుకుల పాడు, గుండి వారి గూడెం మెడు వాయి ఏర్రబోరు గొల్లగట్ట నెల్లి పాక, పండువారి గూడెం, తోట పల్లి,గన్నవరం, గోగుబాక, సీత పురం, గౌరిదేవి పేట నందిగామ,చలం పాలెం,తదితర గ్రామాల్లో నాటు సారా అమ్మకాలు తయారీ కేంద్రాలు జోరుగా సాగుతున్నాయి. ముఖ్యం గా నెల్లి పాక గ్రామం నాటు సారా అమ్మకాలకు కేంద్ర బిందువు గా ఉంది.నాటు సారా అమ్మకాల కే కాకుండా అక్రమ వ్యాపారాలకు కూడా అడ్డాగా మారింది అన్న ఆరోపణలు వెల్లువెత్తాయి.ఎంతో మంది మద్యానికి బానిసైలు అయి ప్రాణాలు కోల్పోయి పేద కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. మండలం లోని మారుమూల అటవీ ప్రాంతాల్లో ఉన్న గ్రామ నుంచి కాకుండా తెలంగాణ రాష్ట్రం మరాయి గూడెం నుంచి మండలం లోని పలు గ్రామాలకు అక్రమ మార్గాలలో నాటు సారా రవాణా జరుగుతుంది.మద్యానికి బానిసలు అయిన మందుబాబులు అమోనియా ,బ్యాటరీ పొడి తో తయారు చేసిన సారాను త్రాగడం వల్లన లివర్ కిడ్నీ లు దెబ్బతిని ఆరోగ్యాన్ని పాడుచేసుకుంటున్నారు..మద్యం సీసాలు కంటే నాటు సారా బుడగలు తక్కువ ధరకు వస్తుంది అని యువకులు సైతం మద్యానికి బానిసైలు అయి వారి బంగారు భవిష్యత్ ను నాశనం చేసుకుంటున్నారు. మద్యానికి బానిసైన వారు సమయానికి ఆహారం తీసుకోక మద్యంమే ఆహారంగా ఉదయం నుంచి అర్థరాత్రి వరకు మద్యం మత్తులో ఉండి కష్ట పడి సంపాదించిన సొమ్మును బూడిదలో పోసిన పన్నీరు గా చేస్తూ వారి ఆరోగ్యానికి హాని కలిగించుకుంటున్నారు.ఇటీవల కాలంలో లో నెల్లి పాక లో ఇద్దరు గన్నవరం గ్రామంలో ఇద్దరు మద్యానికి బానిసలు అయి చనిపోయిన సంఘటనలు కూడా ఉన్నాయి.నాటు సారా అమ్మకం దారులు ఇదే అదునుగా భావించి జోరుగా అమ్మకాలు జరిపి కాసులు సొమ్ముచేసుకుంటున్నారు. నాటు సారా అమ్మకం దారులు దుకాణాలు ఇరవై నాలుగు గంటలు తెరిచే ఉంటాయి. అడిగే వారే లేరు...మాకు ఎవరు ఎదురు లేరు అన్న విధంగా ఉంది నాటు సారా అమ్మకందారుల తయారీదారులు పరిస్థితి.గ్రామీణ పల్లె ప్రాంతాలలో మద్యానికి బానిసలు అయి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కూడా ఎక్కువగానే ఉన్నాయి. కుటుంబానికి పెద్ద దిక్కు అయిన వ్యకి మరణస్తే ఆ కుటుంబ పరిస్థితి ఏమిటి? ఆ కుటుంబ లో భార్య పిల్లల పరిస్థితి అనేది ప్రశ్నగా మిగిలిపోతుంది.అటువంటి కుటుంబాల పరిస్థితి చాలా దయనీయంగా ఉంటుంది అనేది పలువురి వాదన .ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం ముడుపుల మత్తు లో ఉండి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు అనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. నాటు సారా అమ్మకం దారులు నెల మామూలు చెల్లిస్తున్నారు అనే విమర్శలు కూడా మండలం లో తీవ్రంగా వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి నాటు సారా అమ్మకాలు తయారీ కేంద్రాల పై దాడులు నిర్వహించి వాటిని నియంత్రించాలి అని మండల ప్రజలు కోరుతున్నారు..

## బర్లీపొగాకు దిగుబడి పైనే రైతన్న ఆశలు



రాజవొమ్మంగి నవంబర్, 03, ప్రభాతవార్త

బర్లీ పొగాకు దిగుబడి పైనే రైతన్న ఆశలు పెంచుకొన్నాడు. అడవి జంతువులు బెడద లేని బర్లీ పొగాకును సాగు చేయడానికి రైతులు ఆశక్తిని చూపుతారు. సుమారు 50 సం. చరిత్ర కలిగిన బర్లీ పొగాకు ఉమ్మడి విశాఖజిల్లా, తూర్పుగోదావరి జిల్లాలో 10 వేల ఎకరాలకు పైనే సాగు జరిగేది. పొగాకు కొనుగోలు సంస్థలు రైతులకు పెట్టుబడి తోడ్పాటును అందించి కొనుగోలు సమయంలో రుణ వసూలు చేసుకొనడం కొనసాగేది. నేడు రైతు పొగాకు ఎకరం సాగుకు రూ.50 వేలు వెచ్చిస్తున్నాడు. గత ఏడాది కిలో రూ.150లు వంతున పొగాకును కొనుగోలు జరిగింది. ఎకరానికి 1,000 కిలోలు దిగుబడితో బాటు కనీస గిట్టుబాటు ధర వస్తే రైతు కష్టానికి ప్రతిఫలం దక్కుతుంది. సాగు మొదలుకొని పంట అమ్మే వరకూ ప్రతీ పని కూలీలతో బాటు కుటుంబమంతా వ్యవసాయ పనిలో ఉంటారు. వేసవిలో కూడా బర్లీపొగాకు సాగును చేస్తున్నారు. ఆరునెలలు పంట నేడు ఏడాది పంటగా సాగును చేస్తున్నారు. మండలంలో కరుదేవపాలెం, వట్టిగడ్డ, ఎర్రంపాడు, గింజర్తి, సింగంపల్లి, లబ్బర్తి, లాగరాయి, అప్పలరాజుపేట, జడ్డంగి, కొత్తవీధి, ఉర్లాకులపాడు, ఏ. బి.కాలనీ, కొమరాపురం, వాతంగి, వంచంగి, వనకరాయి, వెంకట్ నగర్ గ్రామాల్లో ఏడాది పొగాకు సాగును చేశారు. పంట దిగుబడి, గిట్టుబాటు ధర పైనే రైతన్నలు గంపెడు ఆశతో ఉన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణపై యువకులకు అవగాహన : సీఐ 'కుమారస్వామి'


నక్కపల్లి, నవంబర్, 03, ప్రభాతవార్త



జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణ విషయంలో సర్కిల్ పరిధిలో ఉన్న అన్ని గ్రామాల్లో యువకులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కే. కుమార్ స్వామి తెలిపారు. ఆదివారం నక్కపల్లి లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తల్లిదండ్రులు వారి పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇచ్చేటప్పుడు ఆలోచించాలని ఇప్పటికే ఈ విధంగా మితిమీరిన వేగంతో వాహనాలను నడపడం వలన అనేక మంది యువకులు మృత్యువాత పడుతున్నారని ప్రాణం చాలా విలువైనదని ఇది గమనించి పిల్లల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. వాహనం నడిపే యువకులు ప్రతి ఒక్కరు కూడా వేగవంతమైన ప్రయాణాన్ని మానుకోవాలని హెల్మెట్ ధరించాలని సూచించారు ఇదే కాకుండా జాతీయ రహదారి ఎక్కువగా గ్రామాలను అనుకుని ఉంది కనుక రోడ్డు దాటేటప్పుడు ఇరువైపులా చూసుకుని నడవాలని కోరారు. మండలంలోని అన్ని గ్రామాల్లో కళాశాలలో డ్రైవింగ్ విషయంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు ప్రాణం చాలా విలువైనదని ఆ ప్రాణాన్ని రక్షించుకునేందుకు దేవుడిచ్చిన వరంగా భావించి ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని ఎట్టి పరిస్థితుల్లో త్రాగి వాహనాలు నడపరాదని సూచించారు. నిబంధనలు వీడి ఏ ఒక్కరు కూడా వాహనాలు నడిపిన రవిస డ్రైవింగ్ లైసెన్స్ లేకపోయినా మద్యం తాగి వాహనాలు నడిపిన క్షమించేది లేదని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వేగవంతమైన ప్రయాణం పైన దృష్టి పెడతామని జాతీయ రహదారిపై మితిమీరిన వేగవంతంగా నడిపే వాహనాల విషయంలో సీసీ కెమెరాలు ద్వారా పరివేక్షిస్తామని ఆ విధంగా నడిపే వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. సురక్షితమైన ప్రయాణం చేసి వేగవంతమైన ప్రయాణాన్ని మానుకొని గమ్యస్థానానికి చేరుకోవడానికి అనుకున్న సమయం కంటే ముందుగా బయలుదేరి వెళితే మంచిదని ఇది భావించాలని కుమారస్వామి సూచించారు. ప్రజలు యువకులు సహకరించాలని కోరారు.

## ముస్తాబవుతున్న శివాలయాలు...

నక్కపల్లి, నవంబర్, 03, ప్రభాతవార్త



కార్తిక మాసం ప్రారంభం కావడంతో మండలంలోని శివాలయాలు భక్తులు దర్శనార్థమై ముస్తాబు చేస్తున్నారు మొదటి సోమవారం కావడంతో భక్తిశ్రద్ధలతో భక్తులు అధిక సంఖ్యలో వస్తారని నమ్మకంతో పెద్ద ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్నారు మండలంలోని ఉపమాక, రాజయ్యపేట, వేంపాడు, గుడిచర్ల ప్రాంతం తో పాటు అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు ముమ్మరంగా చేశారు.

## ప్రశాంత జీవితంలో గంజాయి జోలికి వెళ్లవద్దు.. ఎస్ఐ చిన్నబాబు

రాజవొమ్మంగి నవంబర్, 03, ప్రభాతవార్త




ప్రశాంతంగా సాగే జీవితంలో గంజాయి వైపు వెళితే కష్టాలుతో బాటు జైలుకు వెళ్లాల్సి వస్తాదనే విషయాన్ని ప్రతీ ఒక్కరూ గ్రహించాలని జడ్డంగి ఎస్.ఐ చిన్నబాబు అన్నారు. ఆదివారం సాయంత్రం చెరుకుంపాలెం పంచాయితీ సంజీవనగరం గ్రామంలో పోలీసు జనమైత్రి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ గంజాయి సాగు, రవాణా, అమ్మడం, సహకరించడం కూడా చట్టరీత్యా నేరమని అన్నారు. ఒక్కసారి కేసు నమోదు అయితే జీవితాంతం కోర్టులు చుట్టూ తిరుగుతూ ప్రశాంతత లేని జీవితాన్ని కొనసాగించాల్సి వస్తాదన్నారు. గంజాయి సమాచారాన్ని జడ్డంగి ఎస్.ఐ. 9440900766, సి.ఐ .9440900764కు కాని, టోల్ ఫ్రీ నెంబరుకు తెలుపవచ్చునని అన్నారు. సమాచారం తెలిపే వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్.ఐ.అన్నారు. యువత సారా, గంజాయి మత్తు పదార్థాలు జోలికి వెళ్లవద్దని సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్.ఐ చిన్నబాబు, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, హెూం గార్డు సింహాద్రి, పోలీసు సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వెన్నెముక విరిగిన యువకునికి ఆయుర్వేద వైద్యులు రూ.10వేలు ఆర్థికసాయం

చింతూరు, నవంబర్, 03, ప్రభాతవార్త



చింతూరు మండలం చదలవాడ గ్రామపంచాయతీ శిరసనపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన గిరిజన యువకుడు మడివి.శేఖర్ 22 గత నెల వ్యక్తిగత పని నిమిత్తం చింతూరు వచ్చి తిరుగు ప్రయాణంలో మార్గంమధ్యన తన ప్రయాణిస్తున్న బైకు రోడ్డుపై అదుపుతప్పి కింద పడడంతో వెన్నెముకకు తీవ్రమైన గాయమై నది. జి.జి.హెచ్.కి రిఫర్ చేయడం జరిగింది.స్కానింగ్ చేయడంతో వెన్నుపూస పక్కటి మొక్కలు విరిగాయి అని స్కానింగ్ రిపోర్ట్స్ ద్వారా డాక్టర్ తెలిపారు.అనంతరం పేషెంట్ ను ఇంటికి తీసుకెళ్ళిపోండి అని తెలపడంతో పేషెంట్ తల్లిదండ్రులు స్వ గ్రామానికి తరలించారు. అనంతరం జె.కె.టి ట్రస్ట్ చైర్మన్ ఆయుర్వేద డాక్టర్ జమాల్ ఖాన్ ను సంప్రదించారు, కాకినాడ నుంచి వారి స్వగ్రామానికి అయినటువంటి ఖర్చు నిమిత్తము 10,000/జమాల్ ఖాన్ ద్వారా అందజేశారు.

## పల్లపు వీధిలో జోరుగా సభ్యత్వ నమోదు

అనకాపల్లి, నవంబర్, 03, ప్రభాతవార్త



తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు పల్లపు వీధి లో జోరుగా సాగుతోంది. ఈ సందర్భంగా పార్టీ క్లస్టర్ ఇన్చార్జి మొల్లేటి సత్యనారాయణ మాట్లాడుతూ పల్లపు వీధి అంటే తెలుగు దేశం పార్టీకి కంచుకోట అని అన్నారు. సభ్యత్వ నమోదు కు మహిళలు కూడా ఉత్సాహం చూపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శరగడం జగన్, సూరిశెట్టి అప్పలనాయుడు, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## తమ్మిరెడ్డిని సత్కరించిన జనసేన నేత "బోడపాటి"



నక్కపల్లి, నవంబర్, 03, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఎం ఎస్ ఎం ఈ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తమ్మిరెడ్డి శివశంకర్ జన్మదినోత్సవ సందర్భంగా రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్తు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఆయనకు చిత్రపటాన్ని బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు.

## సముద్రతీరంలో బీటెక్ విద్యార్థి.. మృతి..



ఎలమంచిలి, నవంబర్, 03, ప్రభాతవార్త

రాంబిల్లి మండలం సీతపాలెం సముద్ర తీరంలో ఆదివారం స్నానానికి దిగి ఒక వ్యక్తి మృతి చెందినట్లు రాంబిల్లి పోలీస్ అధికారులు తెలియజేశారు పోలీస్ అధికారులు అందించిన వివరాలు ప్రకారం నలుగురు ఇంజనీరింగ్ విద్యార్థులు సీతపాలెం సముద్ర తీరానికి వచ్చి స్నానానికి దిగగా ఒకరు మృతి చెందినట్లు అధికారులు తెలియజేశారు మృతి చెందిన వ్యక్తి గుడి వెంకట సాయి అభిరామ్ (21) పెందుర్తి మండలం నాయుడు తోట గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించామని. మృతి చెందిన యువకుడుతో పాటు మరో ముగ్గురు వ్యక్తులు పెందుర్తి నుండి రెండు బైకులు పై సీతపాలెం చేదానికి వచ్చారు వీధిలో గల్లంతయిన యువకుడిని స్థానికులు బయటకు తీసి ఆసుపత్రి కి తరలిస్తుండగా మృతి చెందాడని తెలిపారు. మృతి చెందిన యువకుడు రఘు ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ పూర్తి చేసినట్లు అధికారులు తెలియజేశారు. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు

## మంత్రి నాదేండ్లను సత్కరించిన "తోట, గెడ్డం" ..




నక్కపల్లి, నవంబర్, 03, ప్రభాతవార్త

రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ ను విశాఖపట్నంలోని మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, జనసేన నాయకులు తోట నగేష్ మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఆయనతోపాటు జనసేన నాయకులు గెడ్డం బుజ్జి ఆయన కలిసిన వారిలో ఉన్నారు.

## బలిఘట్టం త్రిశూల పర్వతంపై కృత్తిక అఖండ జ్యోతి ఏర్పాటుకు సన్నాహాలు

నర్సీపట్నం నవంబర్, 03, ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపాలిటీ బలిఘట్టం త్రిశూల పర్వతంపై కృత్తిక అఖండ జ్యోతి ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ నెల 15 న కార్తీక పౌర్ణమి పర్వదినాన ఈ మహత్కార్యానికి శ్రీకారం చుట్టనున్నారు. బలిఘట్టం బ్రహ్మలింగేశ్వర స్వామి ఆలయం ఉత్సవ కమిటీ తొలిసారి ఈ అఖండ జ్యోతి కార్యక్రమానికి తలపెట్టడం జరిగింది. ఈ మహత్కార్యంలో భక్తులందరూ భాగస్వాములు కావాలన్న ఉత్సవ కమిటీ కోరుతుంది. వివిధ రూపాల్లో తమ సహాయ సహకారాలు అందించాలని విన్నవిస్తున్నారు. తొలి ప్రయత్నం విజయవంతం చేయాలని కోరుతున్నారు. కాగా ఇప్పటికే త్రిశూల పర్వతంపై అఖండ జ్యోతి ఏర్పాటుకు బలిఘట్టంకు చెందిన భక్తులు ఆ ప్రాంతాన్ని చదును చేసే పనిలో నిమగ్నమయ్యారు.

## నర్సీపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా కచ్చాల చినబాబు

నర్సీపట్నం నవంబర్, 03, ప్రభాతవార్త



నర్సీపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా నర్సీపట్నం మండలం మెట్టపాలెం గ్రామానికి చెందిన కచ్చాల చినబాబు నియమితులయ్యారు. చినబాబు మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్. షర్మిలారెడ్డి తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ పని బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తనకు ఈ పదవి వచ్చినందుకు కృషి చేసిన జిల్లా పార్టీ అధ్యక్షులు మీసాల సుబ్బన్నకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాన్నారు.

## తొలి కార్తీక సోమవారం పూజలు, అభిషేకాలకు అందుకోవడానికి శివాలయాలు సిద్ధం

పాడేరు, నవంబర్, 03, ప్రభాతవార్త



కార్తీక మాసం ప్రారంభం కావడమే కాకుండా కార్తీక మాసం తొలి సోమవారం కావడంతో ఏజెన్సీలో ఉన్న శైవ క్షేత్రాలు శివాలయాలు భక్తులు పూజలు అందుకోవడాని సిద్ధం అయ్యాయి.ఏజెన్సీలో ఉన్న శివాలయాలు విద్యుత్ దీపాలు అలంకరణతో ముస్తాబు అయ్యాయి.పాడేరు పట్టణంలో ఉన్న శివాలయాలు కార్తీకమాస పూజలు అందుకోవడానీ సిద్ధంగా ఉన్నాయి.పాడేరు పురాతన శివాలయం శ్రీ ఉమాన్నీలకంటేశ్వర స్వామి వారి ఆలయం కార్తీక మాసం పూజలు అందుకోవడానికి ప్రత్యేకంగా ముస్తాబు అయింది.ఆలయం అంతా ప్రత్యేక విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసారు.కార్తీక మాసం నెల రోజులు పాటు ఆలయంలో శ్రీ ఉమానీల కంటేశ్వర స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,రుద్రాభిషేకాలు,పాలాభిషేకం లతో రోజు ప్రత్యేక పూజలు నిర్వహించడానికి ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు ఆద్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.స్వామి వారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు ప్రసాదాలు పంపిణీకి ఆలయ కమిటీ ఏర్పాట్లు చేసింది.అలాగే అన్న సమారాధన నిర్వహించడానికి చర్యలు తీసుకున్నారు.కార్తీక మాసం అంతా ఓం నమశ్శివాయ నినాదాలతో శివాలయాలు మారుమ్రోగనున్నాయి.కార్తీక మాసం తొలి సోమవారం రోజుకు శివాలయాలు భక్తులు పూజలు,అభిషేకాలు అందుకోవడానికి సిద్ధం అయ్యాయి.

## నేడు రాష్ట్రగిరిజన సంక్షేమ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, జిల్లా ఇంచార్జి మంత్రి గుమ్మడి సంధ్యారాణి పాడేరులో పర్యటన



పాడేరు, నవంబర్, 03, ప్రభాతవార్త

ఈనెల 4 వ తేదీ (సోమవారం )రాష్ట్ర గిరిజన సంక్షేమ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి,అల్లూరి జిల్లా ఇన్చార్జి మంత్రి గుమ్మడి సంధ్యారాణి పాడేరులో పర్యటించనున్నారు. ముందుగా మంత్రి మండలంలో ఉన్న బంగారుమెట్ట గ్రామంలో పర్యటించి దీపం- 2.0 కార్యక్రమంలో పాల్గొని అక్కడ గిరిజన మహిళా లబ్ధిదారులతో మంత్రి ముచ్చటిస్తారు. అనంతరం సుండ్రుపుట్టులో మిషన్ పాట్ హోల్ ఫ్రీ కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారని అక్కడ నుంచి కుమ్మరి పుట్టు గిరిజన సంక్షేమ పాఠశాలలో కిషోరి వికాశం కార్యక్రమంలో పాల్గొంటారని అనంతరం కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం మంత్రి గుమ్మడి సంధ్యారాణి నిర్వహిస్తారని అనంతరం ఇంచార్జి మంత్రి సంధ్యారాణి విశాఖపట్నం బయలుదేరి వెళ్తారని ఈ మేరకు కలెక్టరేట్ నుంచి కార్యక్రమం విడుదల చేశారు. మంత్రి సంధ్యారాణి జిల్లా ఇన్చార్జి మంత్రిగా నియమితులు అయిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రజాప్రతినిధులతో,నాయకులు,కార్యకర్తలతో పాడేరు పి ఎం అర్ సి అతిథి గృహంలో సమావేశం మంత్రి నిర్వహించనున్నారు.

# జనసేన పార్టీలోకి చేరికలు

### కండువా లేసి ఆహ్వానించిన ఎమ్మెల్యే సుందరపు

### వైస్ ఎంపీపీ శేషు ఆధ్వర్యంలో 220 మంది వైసీపీని వీడి జనసేనలో చేరిక..

### సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్..







ఎలమంచిలి, నవంబర్, 03, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు చూసి అధిక సంఖ్యలో ఇతర పార్టీల వారు జనసేన పార్టీకి ఆకర్షితులవుతున్నారని ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ అన్నారు. ఆదివారం ఎలమంచిలి జనసేన పార్టీ కార్యాలయంలో మండలంలో పలు గ్రామాల నుంచి మండల వైస్ ఎంపీపీ రాజానశేషు ఆధ్వర్యంలో పలువురు వైసిపి నాయకులు మరి అప్పలకొండ, పట్నాల దేవుడు, డి శ్రీనివాస్, బి గణేష్ మర్రిపోతురాజు, పి దాలమ్మ మరో 220 మంది కార్యకర్తలు కొత్తలి, లక్కవరం, పేరంటాల పాలెం, పులపర్తి గ్రామాల నుండి జనసేన పార్టీలోకి చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పార్టీ కండువలేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ పార్టీ అధ్యక్షుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీల అభివృద్ధి మీదే ప్రత్యేక దృష్టి సాధించారని ప్రతి ఒక్కరికి అభివృద్ధి సంక్షేమ ఫలాలను తీసుకువెళ్లాలన్నది అయిన ప్రథమ కర్తవ్యం ఏమని అన్నారు జనసేన పార్టీ క్రమశిక్షణ గల పార్టీ గా జనసేనకు తక్కువ కాలంలోనే మంచి గుర్తింపు వచ్చిందని అందుకే ఇతర పార్టీల వారు, యువకులు పార్టీకి ఎక్కువగా ఆకర్షితులు అవుతున్నారని ఆయన అన్నారు. తాను మండలంలోని ప్రతి గ్రామంలోని ప్రతి ఇండ్లు నాకు తెలిసిన అని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని సుందరపు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గ్రామీణ అధ్యక్షులు అన్నం బాబ్జి, రాంబిల్లి మండల పార్టీ అధ్యక్షుడు పప్పల నూకన్న దొర, ద్వారపురెడ్డి బాబ్జి, సేనా నాని, లాలం సోమ నాయుడు, బొడ్డేడ భాను, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు



పాడేరు, నవంబర్, 03, ప్రభాతవార్త

పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి ఆదివారం భక్తులు పోటెత్తారు.ఈ సందర్భంగా అమ్మవారి సన్నిధిలో ఉదయం ప్రసాద దాతలు టి బాలకృష్ణ ఎస్.కోట గ్రామస్తులు మరియు నిత్య ప్రసాద దాతలు కే చంద్రశేఖర్ శిరీష దంపతులు పాడేరు గ్రామం వారి ఆర్థిక సాయంతో ప్రసాద పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఎస్ భీమరాజు జ్ఞాపకార్థం మణికంఠ మూడు వేల నగదు మరియు మామిడి వాడ సోమిశెట్టి లక్ష్మీ దంపతులు ఒక బియ్యం వస్తా మరియు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది . శ్రావణమాసం తొలి ఆదివారం కావున అమ్మవా ఆలయంలో అధిక సంఖ్యలో శివ భక్తులు అయ్యప్ప స్వాములు మరి అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లుకోటి బాబు నాయుడు ఆలయ కమిటీ సభ్యులు బోనంగి వెంకటరమణ దంపతులు కిల్లు చంద్రమోహన్ తమ్మర ఈశ్వరరావు తన్నేటి పలాసి రాము గబలంగి శంకర్రావు ఏబీఎన్ హరిబాబు కారం దేవుడు లకే రత్నాబాయి ఈ కార్యక్రమంలో పాడేరు గ్రామానికి చెందిన తిరుపతి సాంబమూర్తి సామర్ల గోపి వర్తన అమరావతి వర్తన పద్మ బలాసి బుజ్జమ్మ వంజంగి షర్మిల స్వచ్ఛందంగా మహిళలు అన్నదాన సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు

## మాజీ మంత్రి డాక్టర్ మెరుగు నాగార్జునపై జరిగిన కుట్రను తీవ్రంగా ఖండిస్తున్నాను...



మోతూగూడెం, నవంబర్, 03, ప్రభాతవార్త

మాజీ మంత్రి మేరుగ నాగార్జున పై ఒక్క మహిళ, కాంట్రాక్ట్ ఉద్యోగం కోసం 90 లక్షలు తీసుకుని ఆమెను మోసం చేసినట్లు ఆరోపణ చేయడంపై రాష్ట్ర వైయస్సార్సీపి ఎస్సీ సెల్ కార్యదర్శి జెర్రి ఉమామహేశ్వరి తీవ్రంగా ఖండించారు . ఆమె మీడియాతో మాట్లాడుతూ మాజీ మంత్రి మెరుగు నాగార్జున రాష్ట్ర రాజకీయాల్లో కింద స్థాయి నుంచి ఎంతో కష్టపడి ఎదిగారని నిబద్ధతో పనిచేసి ఉమ్మడి రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ గా ఆంధ్రప్రదేశ్ లో జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్యేగా మంత్రిగాపనిచేసిన మచ్చలేని నాయకుడిగా అంబేద్కర్ వారసుడిగా దళిత పేదల పక్షాన నిలబడిన వ్యక్తి అని ఆమే అన్నారు.కూటమీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్యకర్తలపై భౌతికమైన దాడులు నాయకులు పై మానసికమైన దాడులు పెరుగుపోయానని ఆమె అన్నారు. మానసికంగా దెబ్బతీయాలని క్యారెక్టర్ ఎస్ఎస్సినేట్ చేయటం కుట్రలో భాగంగా ఒక మహిళను వాడుకోవడం సిగ్గుచేటు అని ఒక కాంట్రాక్టు ఉద్యోగానికి 90 లక్షలు ఇచ్చే అమాయకులు ఎవరైనా రాష్ట్రంలో ఉంటారా? ఇదంతా పాలకపక్ష నాయకులు నడిపిస్తున్న నాటకం అని ప్రజలు విజ్ఞులు అంతా గమనిస్తున్నారని మాజీ మంత్రి డాక్టర్ మెరుగు నాగార్జున స్వయంగా జిల్లా ఎస్పీని దీనిపై కంప్లైంట్ ఇచ్చి పూర్తిస్థాయి విచారణ చేయాలని ఆయన కోరారని ఆమె అన్నారు, దళిత పేద ప్రజల పక్షాన నిలబడిన వ్యక్తిపై కుట్ర పూరితమైన చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడిగానే పరిగణిస్తామని ఇటువంటి క్రూరమైనా కుట్రలు వెనుకుండి ఎవరు నడిపిస్తున్నారో పూర్తిస్థాయి విచారణ చేసి కఠినంగా శిక్షించాలని ఆమె కోరారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో సరస్వతీదేవి విగ్రహం ఆవిష్కరణ



పాడేరు, నవంబర్, 03, ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో సరస్వతీదేవి విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. సరస్వతీదేవి విగ్రహాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ వనం చిట్టి అబ్బాయి,వైస్ ప్రిన్సిపాల్ రసూల్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అన్నదాన టెస్టు సభ్యులు రమణ, కొండలరావు, ముకుంద రావు ,కారం దేముడు, మరియు కాలేజీ సిబ్బంది పాల్గొని విగ్రహ దాత పాడేరు జంగం సేవా సంఘం అధ్యక్షులు శివరాత్రి శ్రీనివాస్ కుమార్ ని కాలేజీ సిబ్బంది ఘనంగా సత్కరించారు ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని వారు మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ అభినందనలు తెలియజేశారు

## జాతీయ రహదారి పక్క ఉన్న డ్రైనేజీలపై

# పలకలు ఏర్పాటు చేయరా..?

నక్కపల్లి, నవంబర్, 03, ప్రభాతవార్త



జాతీయ రహదారి పక్కనే ఉన్న డ్రైనేజీలు ల పైన నడవాలంటే కాలిబాటను నడిచేవారు భయాందోళన గురవుతున్నారు. నక్కపల్లి పట్టణంలోని పలుచోట్ల డ్రైనేజీలపై వేసిన సిమెంట్ పలకలు విరిగిపోవడంతో నడవాలంటే ఏ ప్రమాదం వస్తుందని ఆందోళన చెందుతున్నారు. ఎక్కడికి అక్కడ పలకలు ఇరిగిపోయి సక్రమమైన రీతిలో డ్రైనేజీ లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా రాత్రి సమయాల్లో ఎక్కువమంది ఈ కాలువల పైన నడిచి విరిగిపోయిన పలకలు గ్రహించక కాలువలో పడిన సంఘటనలు ఎక్కువగా చెప్పవచ్చు.! ఈ డ్రైనేజీలపై ఉన్న విరిగిపోయిన పలకలు తొలగించి పలకలు ఏర్పాటు చేయాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు. జాతీయ రహదారి నిర్వహణ విభాగం మరియు పలకలను ఏర్పాటు చేస్తారో ఇలాగే వదిలేస్తారో వేచి చూడాల్సిందే.!

## బలిఘట్టంలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం



నర్సీపట్నం నవంబర్, 03, ప్రభాతవార్త

నర్సీపట్నం బలిఘట్టం శ్రీ దత్తాశ్రమం వద్ద ఆదివారం శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ అయ్యన్న సతీమణి చింతకాయల పద్మావతి హాజరై విశేష పూజలు నిర్వహించారు. ఈ ఆలయాన్ని జ్యోతిష్య సిద్ధాంతి గుమ్ముడు ప్రసాద్ రావు నిర్మించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో ఈ ఉత్తరవాహిని పుణ్య నది తీరం అత్యంత ఆధ్యాత్మిక కేంద్రంగా కనిపించిందని పేర్కొన్నారు. పరిసర ప్రాంతాల్లో పాకలపాడు గురువు గారి ఆశ్రమం, రమణ మహర్షి ఆశ్రమం, సత్యనారాయణ స్వామి దేవాలయం, గగనానంద స్వామి ఆశ్రమం, దత్తాశ్రమం, లక్ష్మీదేవి ఆలయం, బ్రహ్మ లింగేశ్వరస్వామి ఆలయం వంటి ఆధ్యాత్మిక క్షేత్రాలు ఉన్నాయని తెలిపారు. ఇక్కడ ప్రతి మంగళవారం పల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి వారికి విశిష్ట పూజలు జరగనున్నట్లు ఆయన వెల్లడించారు. విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా ఆదివారం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు స్వామివారిని దర్శించి స్వామి వారి కృప కటాక్షాలు పొందగలరని కోరారు.

# జగన్ తీసుకున్న నిర్ణయాలే ఓడించాయి

### కంటికి కనిపించిన స్థలాలు కబ్జా - క్రీడాకారుల స్థలాన్ని సైతం వదలని వైనం

### హెలిప్యాడ్ కోసం శాప్ భూమి ఆక్రమణ

### శాప్ చైర్మన్ శ్రీ అనిమిని రవినాయుడు

విశాఖపట్నం, నవంబర్, 03, ప్రభాతవార్త



జగన్ దుర్మార్గపు చర్యల వల్లే ఓడిపోయాడని, ఆ విషయం అతనికి తెలిసినప్పటికీ ఎందుకు ఓడిపోయానో తెలియడం లేదంటూ ఆశ్చర్యం వ్యక్తం చెబుతున్నాడని ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ(శాప్) ఛైర్మన్ అనిమిని రవినాయుడు గారు ధ్వజమెత్తారు. క్రీడాకారుల ఆటస్థలాలను సైతం ఆక్రమించుకున్న దౌర్భాగ్యుడు జగన్‌రెడ్డంటూ దుయ్యబట్టారు. విశాఖపట్నం రుషికొండ బీచ్‌ను ఆనుకుని ఉన్న శాప్ భూమిని ఆదివారం ఆయన పరిశీలించారు. శాప్ పరిధిలో నిర్వహిస్తున్న వాటర్ స్పోర్ట్స్‌కు సంబంధించిన భూమి ఆక్రమణకు సంబంధించి స్థానిక మీడియాతో ఆయన మాట్లాడారు. జగన్‌మోహన్ రెడ్డి ఆఖరికి క్రీడాకారుల భూమిని కూడా విడిచిపెట్టలేదన్నారు. 2002లో అప్పటి ముఖ్యమంత్రి సీఎం శ్రీ నారా చంద్రబాబునాయుడు వాటర్ స్పోర్ట్స్ నిర్వహణకు ఎకరం భూమిని కేటాయించారన్నారు. అప్పటినుంచి ఈ ప్రాంతంలో శాప్‌తోపాటు వాటర్ స్పోర్ట్స్ అసోసియేషన్, ఫెడరేషన్లు సంయుక్తంగా అనేక పోటీలను నిర్వహించేవారన్నారు. కానీ 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం క్రీడారంగాన్ని అణగదొక్కిందని, క్రీడాకారులను సైతం నాశనం చేసిందని మండిపడ్డారు. జగన్ తన హెలిప్యాడ్ కోసం శాప్ ఆధీనంలో ఉన్న వాటర్ స్పోర్ట్స్ స్థలాన్ని ఆక్రమించారన్నారు. రాత్రికి రాత్రే డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అధికారులను, క్రీడాకారులను బెదిరించి స్థలాన్ని కబ్జా చేశారన్నారు. ఫలితంగా నాటి నుంచీ వాటర్ స్పోర్ట్స్ నిర్వహించలేదని, క్రీడాకారులు సైతం నష్టపోయారన్నారు. జీవితాంతం ఆయనే సీఎంగా భావించుకునే ఇలాంటి అక్రమాలకు పాల్పడ్డాడని, అందుకే ప్రజలే జగన్‌కు తగిన బుద్ధి చెప్పారని విమర్శించారు. ఆక్రమించుకున్న భూమిని తిరిగి శాప్ వెనక్కి తీసుకుంటుందని, ఈ సమస్యను సీఎం చంద్రబాబునాయుడు గారి దృష్టిలో పెట్టి స్థలాన్ని వెనక్కి తీసుకుంటామన్నారు. అలాగే వాటర్ స్పోర్ట్స్‌కు మళ్లీ పూర్వవైభవం తీసుకొస్తామని, త్వరలోనే క్రీడాకారులు యథావిధిగా వాటర్ స్పోర్ట్స్ ఆడుకునేలా అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. అలాగే ఆడుదాం ఆంధ్రా పేరుతో పేదక్రీడాకారుల సొమ్మును కాజేసిన ఏ ఒక్కరినీ విడిచిపెట్టేది లేదని, త్వరలోనే దీనికి సంబంధించిన పూర్తి ఆధారాలను వెల్లడిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్డీఓ జూన్ గాలియట్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రణవ్ గోపాల్, మాజీ ఏఎంసీ ఛైర్మన్ కోలా రంజిత్, తెలుగు యువత నాయకులు సురేంద్రచౌదరి పాల్గొన్నారు.

## సరస్వతి దేవి అలంకారంలో భూలోకమాంబ..

### ఎలమంచిలి తులసి నగర్ లో సరస్వతి దేవి అలంకరణలో దర్శనమిస్తున్న భూలోకమాంబ అమ్మవారు..



ఎలమంచిలి, నవంబర్, 03, ప్రభాతవార్త

పట్టణంలో తులసీ నగర్ లో అమ్మవారు ఆదివారం ఫస్ట్ శ్రీదేవి అలంకరణ లో భక్తులకు దర్శనం ఇచ్చారు. పంచరాత్రుల మహోత్సవాల్లో భాగంగా అమ్మవారిని విశేషంగా అలంకరించారు. ఆదివారం అవడంతో అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

## విశేష ఆదరణ పొందిన ద అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్

విశాఖపట్నం, నవంబర్, 03, ప్రభాతవార్త

తమ నెల రోజుల పాటు కొనసాగే అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ (ఏజిఐఎఫ్) 2024 దేశవ్యాప్తంగా ఉన్న తమ కస్టమర్లు, విక్రేతలు బ్రాండ్ భాగస్వాముల కోసం ఇంతకు ముందు ఎన్నడూ లేనంత ఉత్తమమైన షాపింగ్ సంబరంగా నిలిచిందని అమేజాన్ ఇండియా ఈ రోజు ప్రకటించింది. ఏజిఐఎఫ్ 2024 సెప్టెంబర్ 27 నుండి ప్రారంభమైంది. 24 గంటల ప్రైమ్ ఎర్లీ యాక్సెస్ తో, ల్యాప్ టాప్స్, టివిలు, స్మార్ట్ ఫోన్లు, ఫ్యాషన్ మరియు బ్యూటీ, హోమ్ డెకార్, ఉపకరణాలు, ఫర్నిచర్, కిరాణా వంటి శ్రేణులలో ప్రముఖ బ్రాండ్స్ నుండి 25,000కి పైగా కొత్త విడుదలలు పొందడానిక కస్టమర్లకు అవకాశం ఇచ్చింది. ఏజిఐఎఫ్ 2024 కూడా విక్రేతల విజయం కోసం కొత్త మైలురాళ్లను ఏర్పాటు చేసింది మరియు గత ఏడాదితో పోల్చినప్పుడు విక్రయాల్లో ఒక కోటిని అధిగమించిన విక్రేతలు 70 శాతం కి పైగా పెరిగారు. ఈ ఆన్ లైన్ మార్కెట్ ప్రదేశం తమ వేగవంతమైన డెలివరీ సామర్థ్యాలకు మద్దతుగా, అదే రోజు లేదా మరుసటి రోజు లోగా భారతదేశంవ్యాప్తంగా ఉన్న ప్రైమ్ సభ్యులకు 3 కోట్లకు పైగా ఉత్పత్తులను డెలివరీ చేసింది – ఇది గత ఏడాదితో పోల్చినప్పుడు 26 శాతం పెంపుదల. ద అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2024 భారతదేశపు గొప్ప షాపింగ్ వ్యవస్థగా మారిందని, ఇంతకు ముందున్న రికార్డ్స్ అన్నింటినీ బద్దలు కొట్టిందని అమెజాన్ ప్రతినిధి చెప్పారు.

## శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న ఉప-లోకాయుక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి పి.రజని దంపతులు





విశాఖపట్నం, నవంబర్, 03, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఉప-లోకాయుక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు గౌరవనీయ న్యాయమూర్తి పి. రజని తన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు వీరికి ఆలయ ప్రోటోకాల్ సహాయ కార్యనిర్వహణాధికారి రాంబాబు పర్యవేక్షణ అధికారి విక్రమ్ స్వాగతం పలుకుగా ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఎన్ ఆనంద్ కుమార్ పర్యవేక్షణాధికారి త్రిమూర్తులు పి ఆర్ ఓ నాయుడు అర్చక స్వాములు నాదస్వర వేదమంత్రాలతో స్వాగతం పలికారు. తొలుత ఆలయంలోని కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకుని గర్భగుడి చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం గర్భగుడిలోని స్వామివారిని అత్యంత భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య వేద పండితులచే వేద ఆశీర్వచనం ఇచ్చి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు.న్యాయమూర్తి పి. రజని దంపతులకు ఆలయ విశిష్టతను వివరించారు. అనంతరం దేవస్థానం అధికారులు స్వామివారి చిత్రపటాన్ని , ప్రసాదాలు అందజేశారు.

## కార్తీకమాసంలో శివాలయాలు ముస్తాబు

కశింకోట నవంబర్, 03, ప్రభాతవార్త

కశింకోట మండలం లో కార్తీక మాసం మొదటి సోమవారం లో భాగము గా శివాలయాలు ముస్తబు చేశారు, కశింకోట, తాళ్ళ పాలెం, వెదరుపర్తి, బయ్యవరం, కన్నురుపాలెం, చింతలపాలెం, బంగారయ్యపేట, పల్లపు సోమవారం, ఏ. ఎస్. పేట గ్రామల్లో ఆలయాలు కు కమిటీ విద్యత్ ఆలంకరణ చేసారు, ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుంది అని ఆలయ కమిటీ నాయకులు తెలిపారు

## రైటర్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఘనంగా అరుణ కుమారి స్వీయ చరిత్ర పుస్తకావిష్కరణ సభ



విశాఖపట్నం, నవంబర్, 03, ప్రభాతవార్త

రైటర్స్ అకాడమీ నేతృత్వంలో డాబా గార్డెన్ సల్లూరి విజ్ఞాన కేంద్రం భవనంలో గల్లా అరుణకుమారి స్వీయ చరిత్ర పుస్తకావిష్కరణ సభ ఆదివారం సాయంత్రం ఘనంగా జరిగింది. మిత్రుడు పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం విశిష్ట అతిథి పద్మశ్రీ గ్రహీత యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ సభలో ప్రసంగిస్తూ అరుణ కుమారి పుస్తకాన్ని రెండున్నర సార్లు చదివానన్నారు. సాధారణంగా ఏ పుస్తకమైనా పీఠికతో ప్రారంభమవుతుందని, కానీ ఈ పుస్తకం కవర్ పేజీతో ప్రారంభమవుతుందన్నారు. యాంగ్రీ యంగ్ వుమెన్ అని కొనియాడారు. గ్రామం నుంచి అమెరికా, అమెరికా నుంచి గ్రామం, అక్కడి నుండి రాజకీయాలు మూడు భాగాలుగా పుస్తకం ఉంటుందన్నారు. రాజగోపాల్ నాయుడుతో వెంకయ్య నాయుడు, వడ్డే శోభనాద్రి, తనకు ఉన్నటువంటి అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అమెరికాలో అరుణ కుమారి, భర్త రామచంద్రయ్య నాయుడుతో అనుభవాలను తెలిపారు. కాణిపాకం ఆలయంలో ఓ ఈఓ అవినీతికి పాల్పడిన అతడికి పలుకుబడి ఉండడంతో అమెరికాలో చికిత్స పొందుతున్న అప్పటి సీఎం చెన్నారెడ్డికి చెప్పి బదిలీ చేయించారని గుర్తు చేశారు.





పుస్తకంలో చంద్రబాబు నాయుడు ప్రస్తావన 44సార్లు వచ్చిందని తెలిపారు. అరుణ కుమారి తండ్రి రాజగోపాల్ నాయుడు లేకపోతే చంద్రబాబు నాయుడుకి రాజకీయ జీవితం లేదని గుర్తు చేశారు. మహిళల గురించి ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ మాట్లాడుతూ ఉండగా మీరా మహిళల గురించి మాట్లాడేది అని అరుణ కుమారి అసెంబ్లీలో నిలదీశారని గుర్తు చేశారు. సీ ఎల్ పీ మీటింగ్లో అప్పటి ముఖ్యమంత్రి జనార్దన్ రెడ్డిని క్రమశిక్షణపై అరుణ కుమారి ప్రశ్నించారని తెలిపారు. ప్రొఫెసర్ జీఎస్ఎన్ రాజు, వివి రమణమూర్తి, ప్రొఫెసర్ బాలమోహన్ దాస్, కుమార్తె డాక్టర్ రమాదేవి, చిల్డ్రన్స్ ఫిలిం ప్రొడ్యూసర్ సుధారాణి, మేడ మస్తాన్ రెడ్డి పాల్గొన్నారు.





emtpy file:Layout 1 1/1/02 8:34 AM Page 1



## సేవకుని కోల్పోవడం విచారకరం

చీపురుపల్లి, నవంబర్ 3, ప్రభాతవార్త



సమాజ హితం కోరి ప్రజల్లో గుర్తింపు తెచ్చుకుని, ప్రజా సేవకుడిగా పలువురు సేవలను పొందిన ఆశయ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ రోడ్డు ప్రమాదంలో ఆకస్మిక మృతి చెందడం విచారకరమని చీపురుపల్లి ఎమ్మెల్యే కళావెంకట్రావు అన్నారు. ఆదివారం ఆగ్రహారంలోని రెడ్డి రమణ కుటుంబాన్ని ఎమ్మెల్యే కళావెంకట్రావు పరామర్శించి ఓదార్చారు. పది మంది మేలు కోరి సమాజ సేవ చేసి రెడ్డి రమణ లాంటి వ్యక్తి పలువురికి ఆదర్శనీయమన్నారు. ఈ సందర్భంగా కుటుంబానికి తమవంతు సహకారం అందిస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి విసినగిరి శ్రీనివాసరావు ఆ పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కోట్ల కృష్ణ, మానవీతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యఓఉడు బి.వి గోవిందరాజులు, స్థానిక నాయకులు డోలా నాగరాజు, శ్రీనివాసరావు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## 'క్విక్ డోనర్ యాప్'ను సద్వినియోగం చేసుకోవాలి : మాజీమంత్రి పడాల అరుణ

గజపతినగరం, నవంబర్ 3, ప్రభాతవార్త



రక్తం అవసరం ఉన్న ప్రతి వ్యక్తికి 'క్విక్ డోనర్ యాప్' దోహదపడుతుందని, ఈ యాప్‌ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జనసేన రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటి సభ్యురాలు ,మాజీ మంత్రి పడాల అరుణ అన్నారు. మెంటాడ్ వారియర్స్ ఫౌండర్ దాసరి ప్రసాద్ రూపొందించిన ఈ యాప్‌పై గజపతినగరంలో ఆదివారం ప్రసాద్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి పడాల అరుణ మాట్లాడుతూ ఈ యాప్ ఈ నెల 25వ తేదీ నుంచి అందుబాటులో ఉంటుందని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని అన్నారు. దాసరి ప్రసాద్‌ను ఆమె అభినందించారు. జనసేన పార్టీ మండల కమిటి అధ్యక్షుడు మునగాల జగన్నాధరావు, తాళ్లపూడి సౌమిత్రి దేవి, శనపతి శివాజి, జాడ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సర్కార్ స్థలం కొట్టేశారు.. అక్రమ కట్టడం కట్టేశారు..

సాలూరు, నవంబర్ 3, ప్రభాతవార్త



సాలూరు బంగారమ్మ కాలనీలో పట్టణ ప్రజలకు తాగునీటి అందించే ప్రదాన పైపులైను ఉన్న ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణం జరపడమే కాకుండా రిబ్బన్ కటింగ్‌కు ఎమ్మెల్యే మంత్రులను పిలుస్తామన్నట్టుగా ఉంది అక్రమార్కుల ఓవర్‌యాక్షన్ అని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇంకా వివరాలు వెళితే మున్సిపల్ పరిధిలో ఉన్న బంగారమ్మ కాలనీ ప్రభుత్వ స్థలం సర్వే నెంబర్ 205/2 సుమారు 70 సెంట్లు స్థలం పట్టణ అవసరాల కోసం కేటాయించారు. దీనిపై అక్రమార్కులు కన్నుపడి యాభై శాతం వరకు అడ్డగోలుగా పక్క ఇళ్లను నిర్మించారు. కాకపోతే గతంలో ఆరోపణలు రాగా అధికారులు అడ్డుకుని సర్కార్ బోర్డుపెట్టే చేతులు దులుపుకున్నారు. ప్రభుత్వ స్థలాన్ని కొట్టేసిన అక్రమార్కులకు ప్రభుత్వం పెట్టిన బోర్డు ఒక లెక్క అని లెక్క అని పీకి పారేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. కాకులతోటకు వెళ్ళే రహదారి పక్కన ఇంటి నిర్మాణం చేపట్టడంతో ఇది ప్రభుత్వ స్థలమని అడుగుతున్న వారికి అధికారులే మాకు ఏం చేయలేదు మీరు ఏవరు మాకు అడగడానికి అని అక్రమార్కులు అంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలా ప్రభుత్వ స్థలాన్ని అక్రమార్కులు దర్జాగా కబ్జా చేస్తేంటే ప్రభుత్వం కోసం పని చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు సపోర్టు చేయడం కరెక్ట్ కాదని పలువురు ముక్కున వేలుసుకుంటున్నారని ప్రజలు అంటున్నారు. ఇదే విషయాన్ని తహశీల్దార్‌కు విలేకర్లు అడుగుగా దీనిపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామని రోటిన్ సమాదానం చెప్పారు.

## 43 మంది ఒంటరి వృద్ధులకు 12 రకాల సరుకులు పంపిణీ

కొత్తవలస, నవంబర్ 3, ప్రభాతవార్త




మండల కేంద్రంలో స్థానిక తుమ్మికాపల్లి గ్రామంలో వినాయకనగర్ వద్ద ఫర్ ది పీపుల్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ వి.హరికుమారి ఆధ్వర్యంలో 43 మంది ఒంటరి వృద్దులకు 12 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ట్రస్టు చైర్మన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి దాతలు వ్యాపార వేత్త మనోజ్‌కుమార్ పుట్టిన రోజు సందర్భంగా పది వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారని జనసేన మంల నాయకులు రామదుర్గ 125 కేజీల బియ్యం అందించారని అలాగే రైల్వే రిటైర్డ్ ఎంప్లాయి రమణ ట్రస్టు సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ట్రస్టులో వృద్దులని ఆదుకోవాలని చైర్మన్ హరికుమార్ కోరారు. వచ్చిన ముఖ్య అతిధులు మాట్లాడుతూ హరి చేస్తున్న సేవలు అభినందనీయమని ఎలాంటి సహయ సహకారాలు కావాలన్న ట్రస్టులో మేము మెంబర్‌గా చేరి సహయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కాశి, శ్రీను, అప్పారావు, జిన్నల శ్రీను, సత్యనారాయణ, కోటి ట్రస్టు జాయింట్ సెక్రటరీ డాక్టర్ రవి, ట్రెజరర్ వి.శ్రావన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

కురుపాం, నవంబర్ 3, ప్రభాతవార్త



సైబర్ నేరాలపై ప్రజలకు పూర్తి అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని కురుపాం సబ్ ఇన్‌స్పెక్టర్ పి.నారాయణరావు అన్నారు. ఆదివారం మండలంలో కెచ్చాడా, వెంకటాపురం గ్రామాలలో ప్రజల్లో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం గ్రామాలలో ఎక్కువగా సైబర్ నేరాలు జరపడానికి కారణం వాటిపై పూర్తి అవగాహన లేకపోవడమే కారణమని ఆయన అన్నారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు అలవాటు కాకూడదని వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆయన కోరారు. గ్రామాల్లో అసంఘటి కార్యక్మాలు జరిగిన వెంటనే తమకు తెలియజేయాలని ఆయన కోరారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శరవేగంగా కొత్త టర్నల్ నిర్మాణ పనులు

శృంగవరపుకోట, నవంబర్ 3, ప్రభాతవార్త



మండలంలోని బొడ్డవర ప్రాంతం నుంచి అరకు ప్రాంతం వరకు రెండవ రైల్వేలైన్ నిర్మాణానికి సంబంధించి చేపడుతున్న కొత్త టర్నల్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న ఆరు టర్నల్ నిర్మాణ పనుల్లో ఒకటి పూర్తి కాగా మిగతా అయిదు టర్నల్ పనులు చురుకుగా సాగుతున్నాయి. ఒక్కొక్క టర్నల్ ఒక కిలోమీటరు పొడవు నుంచి కిలోమీటరు రెండు, మూడు, అయిదు కిలోమీటర్ల పొడవు వరకు ఉంటుందని తెలుస్తుంది. ఇలా బొడ్డవర నుంచి అరుకు వరకు సుమారు 30 టర్నల్ నిర్మాణ పనులు జరగనున్నట్లు రైల్వే వర్గాల ద్వారా సమాచారం. రైల్వేశాఖ పూర్వం మొట్టమొదటిలో చేపట్టిన సింగిల్ రైల్వేలైన్లఓ బొడ్డవర నుంచి అరుకు వరకు ప్రస్తుతం 52 టర్నల్‌లను ఏర్పాటు చేశారు. మరి ప్రస్తుతం జరుగుతున్న రెండవ రైల్వే లైన్ నిర్మాణాల పనులు మరో మూడేళ్ళలో పూర్తిస్థాయిలో బొడ్డవర నుంచి అరుకు వరకు టర్నల్ నిర్మాణాలు జరగనున్నట్లు సమాచారం.

## శరవేగంగా ఆలయ నిర్మాణ పనులు

మక్కువ, నవంబర్ 3, ప్రభాతవార్త



మండలంలోని కవిరిపల్లి గ్రామ దేవత అయిన ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణం శరవేగంగా జరుగుతుంది. స్త్రీ,శివు, గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి నిర్మాణం సొంత ఖర్చులతో చేపడుతున్నారు. మంత్రి ఇంటి దేవతగా, ఎన్నికల సమయంలో గ్రామస్తులకు ఇచ్చిన మాట ప్రకారం అమ్మవారి ఆలయ నిర్మాణం ఆమె చేపడుతున్నారు. ఆలయ నిర్మాణంలో భాగంగా ఆదివారం ఆలయానికి శ్లాబ్ వేశారు. ఆలయ నిర్మాణం జరుగుతున్న పనులు పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

గరివిడి, నవంబర్ 3, ప్రభాతవార్త



శ్రీరాంనగర్ శ్రీరాం విద్యాపీట్ అవిర్భావం నుంచి ఇప్పటి వరకు విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం డిసెంబర్ 8 నుంచి శ్రీరాం ఉన్నత పాఠశాల వేదికగా నిర్వహిస్తుననట్లు పూర్వ విద్యార్థుల ఆహ్వాన కమిటీ ప్రతినిధి మేరదమెట్ల వెంకటేశ్వరరావు తెలిపారు. పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఒక పండుగ వాతావరణంలో బారీ ఎత్తున నిర్వహిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. గరివిడి గడ్డపై ఉన్న మమకారంతో చదువుల తల్లి సరస్వతి నిలయంగా ఉన్న శ్రీరాం విద్యాపీట్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ కలయికలో బాగస్వాములు కావాలని ఆయన కోరారు.

## కార్తీక వన సందడికి వేదిక రామతీర్థం

### అటు ఆధ్యాత్మికం.. ఇటు చారిత్రాత్మకం



నెల్లిమర్ల, నవంబర్ 3, ప్రభాతవార్త

ప్రసిద్ద పుణ్య క్షేత్రం, రామస్వామి వారి దేవస్థానం ఏర్పాటైన 'రామతీర్థం' కార్తీక మాసంలో వనసందడి (పిక్‌నిక్) కార్యక్రమాల కు వేదికగా నిలుస్తున్నది. పుణ్యక్షేత్రం, మరో పక్క చారిత్రక ఆధారాలు ఉన్న పర్యాటక స్థలంగా పేరుగాంచిన రామతీర్థం కార్తీక మాసంలో భక్తులు, పర్యాటకులతో సందడిగా ఉంటుంది. కార్తీక వన సందడి కోసం ఈ ప్రాంతానికి వస్తే స్వామి కార్యం, స్వకార్యం ఏక కాలంలో సాధించవచ్చునన్నది పర్యాటకుల భావన.ఒక పక్క సుదూరం వరకు పచ్చని పంట పొలాలు, మరో పక్క 800 అడుగుల ఎత్తులో ఉన్న ఏక శిలా కొండ (బోడికొండ), ఆ కొండపై ఎన్నెన్నో అందాలతో కూడిన రామతీర్థం ప్రాంతం అందర్ని అలరిస్తుంది.అలాగే ఎన్నో అనుభూతులను మిగులుస్తుంది. ఇక్కడ మరో ప్రత్యేకత ఏమిటంటే భూమికి సమాంతరంగా ఉన్న తెల్లటి శేషాచలం అనే బల్లపరుపు కొండపై దేవస్థానం మొత్తం రాతి పలకల పేర్పుతో నిర్మించడాన్ని చారిత్రక కట్టడాల విశిష్టతతకు నిలువుటద్దంలా నిలుస్తున్నది.

**రెండో భద్రాచలం..**



రామతీర్థంలోని 16వ శతాబ్దంలో నిర్మిం చిన రామస్వామి వారి దేవస్థానం రెండో భద్రాద్రిగా పేరుగాంచింది. ఈ ఆలయం లో శ్రీరామనవమితో పాటు శివరాత్రి నాడు, ఏటా భీష్మ ఏకాదశి నాడు పెద్ద ఎత్తున ఉత్స వాలు నిర్వహిస్తారు. మిగిలిన రోజుల్లో భక్తుల సంఖ్య ఒక మాదిరిగా ఉంటుంది.ఈ దేవస్థానం క్షేత్ర పాలకుడు, శ్రీ ఉమా సదాశివ స్వామి ఆలయం ఇక్కడే ఉండడం వల్ల కార్తీక మాసంలో భక్తులు ఇక్కడకు తరలి వస్తారు. ఆలయ అర్చకుడు రేజేటి మల్లికార్జున శర్మ పలు రకాల పూజలు నిర్వహించడం తో పాటు భక్తులను ఆకట్టుకుంటారు.సహజంగా దేవుడి పెళ్లి జరిగిన తర్వాతే ఈ ప్రాంతీయులు వివాహాలు చేసుకోవడం ఆనవాయితీగా వస్తున్నదంటే భక్తులకు రామతీర్థం రాముడిపై ఉన్న నమ్మకం ఎంతో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

**అనుభూతిని మిగిల్చే బోడికొండ ..**

రామతీర్థం రామస్వామి వారి దేవస్థానానికి ఉత్తర దిక్కున 800 అడుగుల ఎత్తులో ఉన్న బోడి కొండకు వివిధ అనుభూతుల సమాహారంగా ప్రత్యేకత ఉంది. అరణ్య వాసంలో పాండవులు ఈ కొండ పై సంచరించారని చారిత్రక కథనం ఉండడం వల్ల ఈ కొండపై ఉన్న చారిత్రక ఆధారాలను చూసి ఆనందించేందుకు రామతీర్థం వచ్చిన ప్రతి భక్తుడు, పర్యాటకుడు ఉబలాటపడతారు. ప్రధానంగా ఈ కొండ ఎక్కేందుకు మెట్టు మార్గంలేక ఎన్నో కష్టాలు ఎదుర్కోవాల్సి ఉన్నప్పటికి పర్యాటకులు కొండ ఎక్కేందుకు ఎపుడూ వెనుకాడలేదు. అయితే గత మూడేళ్ల కిందట కొండపైకి మెట్ల నిర్మాణం చేపట్టడంతో ఇపుడు మీదకు వెళ్లడం సుళువయింది. కొండ పైకి ఎక్కగానే కోదండరాముడు దర్శన మిస్తాడు. కొండ ఎక్కిన ప్రతివాడు కొండ పై భాగానికి ముఖ ద్వారంగా ఉన్న కోదండ రాముని దర్శించుకుని ఆ ఆలయంలోనే కొంత సేపు సేద తీరుతారు. ఆ తర్వాత కొండపై పర్యటనకు వెళతారు. ఈ కొండ పైకి గతంలో జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన హర్‌ప్రీత్‌సింగ్ దంపతులు, అప్పటి జిల్లా పరిషత్ చైర్మన్ , ప్రస్తుత ఎంపి బొత్స ఝాన్సీ లక్ష్మి కూడా వెళ్లిన సంఘటనలు ఉన్నాయి.అలాగే బోడికొండ పై కోదండ రాముని ఆలయం వెనుక నే ఉన్న నీటి మడుగు సంవత్స రంలో 365 రోజులు నీటి నిండి ఉండడం విచిత్రంగా భావిస్తారు. మండు వేసవిలో కూడా ఆ నీటిమడుగులో అదే స్థాయిలో నీరు ఉండడం వెనుక కారణాలు ఏమిటన్నవి మిలియన్ డాలర్ల ప్రశ్నగానే మిగిలిపోయాయి. ఈ నీటి మడుగులో పడి పలువురు మృతి చెందిన దాఖలాలు కూడా ఉన్నాయ. యాత్ర ల సమయాల్లో ఈ నీటి మడుగు చుట్టూ దేవస్థానం సిబ్బంది హెచ్చరిక బోర్డులు కూడా పెడతారు. కొండపై భీముని బుర్ర, భీముని గుహ, పాండవుల పంచలు, సీతమ్మతల్లి పురటి మంచం తదితర ప్రాంతాలు పర్యాటకులు చూసేందుకు కనువిందు చేస్తాయి. అరణ్య వాస కాలంలో పాండవులు ఈ కొండ పై దాక్కున్నప్పుడు ఎత్తుగా ఉన్న మరో కొండ ఈ కొండపై పడకుండా భీముడు తన బుర్రతో అడ్డి పడకుండా చేశాడని చారిత్రక కథనం. భీముని బుర్ర కథనాన్ని నమ్మించే విధంగా అక్కడ పెద్ద బండ రాతి కింద భాగంలో ఒక అచ్చు ఇప్పటికీ ఉండడం కథనానికి మరింత బలాన్ని చేకూరుస్తున్నది. అక్కడికి వెళ్లే ప్రతి పర్యాటకుడు కూడా ఆ అచ్చులో తమ బుర్రలను పెడుతుంటారు. అలా చేస్తే భీముడంతటి శక్తి మనకూ వస్తుందని నమ్మకం. ఈ కొండ పక్కనే ఉన్న గురుభక్త కొండ బౌద్ధారామాల నిలయం గా ఉంది. బౌద్ధులు సంచరించిన దాఖలాలు ఈ కొండపై ఇప్పటికీ ఉన్నాయి. బౌద్ధుల సమావేశ గదులు, ప్రార్ధనా మందిరాల అవశషాలు ఇప్పటికీ ఉన్నాయి. అటు ఆధ్యాత్మికంగా, ఇటు చారిత్రాత్మకంగా పేరుగాంచిన రామతీర్థం ప్రాంతం జిల్లా లో మంచి పిక్‌నిక్ స్పాట్‌గా గుర్తింపు పొందిందని చెప్పక తప్పదు.

## శాఖా గ్రంథాలయానికి డిఎస్సీ మెటీరియల్ వితరణ



గుర్ల, నవంబర్ 3, ప్రభాతవార్త

మాతృభూమి సేవా సంఘం సభ్యులు గోపాలరావు, కంది సత్యనారాయణమూర్తి స్థానిక శాఖ గ్రంథాలయానికి డిఎస్సీ మెటిరియల్ వితరణ చేశారు. ఈ మేరకు ఆదివారం స్థానిక గ్రంథాలయ అధికారి రామారావుకు అందజేశారు. ముందుగా సామాజిక కార్యకర్త రెడ్డి రమణ అకాల మరణం చెందిన కారణంగా ఆయనకి నివాళులు అర్పిస్తూ వారికి ఆత్మకి శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో డిఎస్సీకి సంబందించి బుక్స్‌ని రీడర్స్‌కి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజ సేవలో తమ వంతుగా ఎంతో కొంతమ సహయం చేస్తూ పలువురికి సహయపడి స్ఫూర్తిగా నిలుస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా గతంలో గ్రంథాలయ అధికారి కోరిక మేరకు గ్రంథాలయానికి కంప్యూటర్ ఉపయోగమని తెలుసుకుని కష్టకాలంలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్‌విఎస్ బ్లడ్ బ్యాంకు నాగేశ్వరరావు, మదర్ థెరిసా సేవా సంఘం త్యాడ ప్రసాద్ పట్నాయక్, శ్రీశ్రీ అంబేడ్కర్ యువజన సేవా సంఘం అధ్యక్షుడు పాండ్రంకి సంతోష్‌కుమార్ గుర్ల యువత తదితరులు పాల్గొన్నారు.

## భగవద్గీత పుస్తకావిష్కరణ



లక్కవరపుకోట, నవంబర్ 3, ప్రభాతవార్త

మండలంలోని ఎల్.కోట తలారి గ్రామ కేంద్రం గా పని చేస్తున్న చేయూత గ్రంథాలయంలో బాలల కోసం భగద్గీత పుస్తకాల ఆవిష్కరణ ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సాయి నాన్న, గుమ్మిడి జగన్నాథరావు తదితరులు పాల్గొని పుస్తకా విష్కరణ చేశారు. అలాగే పుస్తక రచియత డాక్టర్ రామకృష్ణరాజు, పుస్తకాల దాత కందాడై వెంకటట నరసింహ పార్థసారథిల ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భగవద్గీత సారాంశాన్ని ప్రపంచదేశాలకు మన సనాతన దర్మం ఇస్తున్న సందేశాన్ని నైతిక అంశాలపై వద్యార్థులకు విపులంగా వివరించారు. గీతలో శ్రీకృష్ణుడు అర్జునుడికి కురుక్షేత్రంలో గీతోపదేశం చేసి యుద్దానికి సిద్దం చేసినట్లు ఉపాధ్యాయులు కూడా పిల్లలకు పరీక్షలు భయం పోగొట్టే సిద్దం చేస్తున్నట్లు జడ్పీ ఎయిడ్ స్కూల్ అసిస్టెంట్ గంట వెంకటరమణ తెలిపారు. సనాతన హిందూ వైదిక దర్మంను పాటిస్తూ ఇతర మతాలను ద్వేషించకూడదని అన్ని మతాలూ మంచినే బోదిస్తాయని చేయూత సంస్థ కార్యదర్శి గుమ్మిడి శ్రీనివాసరావు అన్నారు. గీతను ఇతర దేశస్తులు, మతాలు వారు కూడా పఠిస్తారని సన్మాన గ్రహీత జగం అన్నారు. విద్యార్థులకు నైతిక విలువలు అలవడాలాలంటే భగవద్గీత చదవడం సారాంశ్యాన్ని అవగాహన చేసుకోవడం ఇప్పటి నుంచే అలవాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అవతారం మాస్టర్ విజయనగరం స్కూల్ గేమ్స్ సెక్రటరీ లక్ష్మణరావు పాల్గొన్నారు.

# పార్వతీపురం మన్యం విజయనగరం వార్త

## బాలికల ఉన్నత పాఠశాలకు సైన్స్ ఫెయిర్‌లో రెండోస్థానం



గజపతినగరం, నవంబర్ 3, ప్రభాతవార్త

జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్‌లో స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థి నులు నుంచి ప్రతిభ కనబరిచారు. వీరు తయారు చేసిన విజ్ఞాన ప్రదర్శన జిల్లాస్థాయిలో రెండవ బహు మతి గెలుచుకుంది. విజయ నగరం కోటలో నవం బరు 1న జిల్లాస్థాయి విజ్ఞాన ప్రదర్శన జరిగింది. యూత్ పెస్టివల్ సందర్భం గా సెట్విజ్ ఆధ్వ ర్యంలో ఈ నెల 1న నిర్వహించిన ఈ విజ్ఞాన ప్రదర్శనలో జిల్లాలోని పలు పాఠశాలల విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించడానికి ఉత్స హంగా పాల్గొన్నారు. ఇందులో గజపతినగరం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు సాయి శృతి, జస్మిత ప్రాజెక్టును తమ గైడ్ సుజాత సహకారంతో సమర్పించి రెండవ బహుమతిని గెలుచుకున్నారు. ఇందుకుగాను ఐదు వేల నగుదు బహుమతి అంద జేశారు. పాఠశాల ప్రదానోపాధ్యాయులు చిప్పాడ రమేష్‌కుమార్, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

## పోలమాంబ ఆలయ హుండీ లెక్కింపు

మక్కువ, నవంబర్ 3, ప్రభాతవార్త

మండలంలో శంబర గ్రామంలో వేంచేసి ఉన్న ప్రముక ఇలవేల్పు ఉత్తరాంధ్ర గిరిజన అరాధ్య దేవత పోలమాంబ అమ్మవారి ఆలయ హుండీలను పార్వతీపురం దేవదాయశాఖ అధికారులు, పోలీస్ రెవెన్యూ, గ్రామ పెద్దలు సమక్షంలో తెరచి లెక్కించడమైంది. చదురుగుడి హుండీల ద్వారా లక్ష పది వేల 28 రూపాయలు, వనంగుడి హుండీల ద్వారా 97 వేల 8వందల 88 రూపాయలు ఆదాయం వచ్చింది. నాలుగు నెలలు కాలానికి ఈ ఆదాయం వచ్చింది. ఈ కార్యక్రమానికి ఆలయ కార్యనిర్వహణ అదికారి వి.వి. సూర్యనారాయణ, సాలూరు గ్రూపు దేవాలయాల కార్యనిర్వహణాధికారి రమేష్, శంబర ఎంపిటిసి తీళ్ల పోలినాయుడు, మాజీ చైర్మన్ పూడి దాలినాయుడు, నైదాన సూర్యయాదవ్, మద్ది రాము, డి.శశిభూషణరావు, మక్కువ పోలీస్టేషన్ సిబ్బంది బి.సుదీర్, క్యాషియర్ ఏపిజీబి బ్యాంకు శంబర తీళ్ల సింహచలం, తఆలయ ఆశాదీలు సిబ్బంది సేవకులు పాల్గొన్నారు.

## విడివికెల ఏర్పాటుకు స్థలాలు గుర్తించండి

పార్వతీపురం, నవంబర్ 3, ప్రభాతవార్త

సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పరిధిలో చేతి వృత్తుల కళాకారుల బజార్లు, గోకులాలు, వన్‌దన్ వికాస కేంద్రాలు, బహుళ ప్రయోజన కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఆశుతోష్ శ్రీవాస్తవ పేర్కొన్నారు. ఇందుకు అవసరమైన స్థలాలను గుర్తించాలని సంబందిత అధికారులును ఆదేశించారు. ఐటిడిఎ కార్యాలయ సమావేశ మందిరంలో చేతివృత్తుల బజార్లు, విడివికెలు, మల్టీపర్పస్ సెంటర్లు, గోకులాలపై సంబందిత అధికారులతో పివో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐటిడిఎ పరిధిలో చేతి వృత్తుల కళాకారులను ప్రోత్స హించే దిశగా ప్రత్యేక బజార్లను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. వన్‌దన్ వికాస్ కేంద్రాలు, బహూళ ప్రయోజన కేంద్రాలను ఏర్పాటు చేసి మహిళలకు ఉపాధి కల్పనతో పాటు ఆర్థికంగా ఎదిగేలా కృషి చేస్తున్నట్లు చెప్పారు. గోకులాలను ఏర్పాటు చేసి వాటితో ఆర్థిక ప్రయోజనం పొందే దిశగా ప్రోత్స హించనున్నట్లు ఆయన వివరించారు. వీటి ఏర్పాటు కోసం అవసరమైన స్థలాలను గుర్తించాలని ఏర్పాటు తదుపరి అని బాగా వినియోగంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులను పివో కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ ఏపిడి వెలుగు, ఏపిఎంలు ట్రైబల్ వెల్ఫేర్ ఈఈలు, డిఈఈలు ఏఈఈలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ప్రాంతం పరిశుభ్రం కావాలి

పార్వతీపురం, నవంబర్ 3, ప్రభాతవార్త

పట్టణంలో మూలమూలలా పరిశుభ్రమైన వాతావరణం నెలకొనాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అన్నారు. స్వచ్ఛ సుందర పార్వతీపురం కార్యక్రమంలో భాగంగా పలు ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ పర్యటించారు. గ్రామీణ పోలీస్టేషన్, దుర్గమ్మ గుడి తదితర ప్రాంతాల్లో ముందుగా ఆహ్లాదకర వాతావరణ నెలకొనాలని ఆయన పేర్కొన్నారు. కార్యాలయాలు వద్ద ఖాళీగా ఉన్న ప్రదేశాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి సుందరంగా తీర్చిదాద్లాని ఆయన చెప్పారు. ప్రతి కార్యాలయంలో మరుగుదొడ్లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఆయన స్పష్టం చేశారు. స్వచ్ఛ సుందర పార్వతీపురం కార్యక్రమంలో ప్రతి పౌరుడు బాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. పలు ముఖ్య కూడళ్లలో అందమైన అకృతులను ఏర్పాటు చేసి పట్టణానికి మరింత శోను చేకూర్చాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ జట్టు పారినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## మన టార్గెట్ యాభైవేలు సభ్యత్వ నమోదు : మంత్రి



సాలూరు, నవంబర్ 3, ప్రభాతవార్త

సాలూరు పట్టణంలో ఆదివారం ఉద యం మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద నియోజకవర్గ నాయకులో సమావేశం ఏర్పాటు చేసి టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలని మంత్రి సంధ్యారాణి దిశానిర్దేశం చేశా రు. ఆమె మాట్లాడుతూ నియోజకవర్గం లో నెల రోజుల పాటు జరిగే కార్యక్రమంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జి సాధికార సారథులు అందరూ పాల్గొని విజయవంతంగా యాభై వేలు సభ్యత్వాలు నమోదు లక్ష్యంగా పూర్తి చేయాలన్నారు. అలాగే ప్రమాదవశాత్తూ చనిపోయిన వారికి రెండు లక్షలు నుంచి ఐదు లక్షలు ప్రమాదబీమా పెంచటం జరిగిందని కాబట్టి వంద చెల్లించి సభ్యత్వం పొందాలన్నారు. అంతే కాకుండా నేను టిడిపి కార్యకర్త అనే గుండెల మీద చేయి వేసుకుని ధైర్యంగా చెప్పలగినటువంటి ఏకైక నీటి నిజాయితీగల పార్టీ మన తెలుగుదేశంపార్టీ అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆముదాల పరమేష్, గుళ్లా వేణు, బాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వత అన్నదానానికి పది వేలు వితరణ



చీపురుపల్లి, నవంబర్ 3, ప్రభాతవార్త

పట్టణంలో రావివలస వద్ద నిర్వహిస్తున్న శ్రీ బాపూజీ వృద్ధాశ్రమానికి పది వేలు రూపాయలు వితరణను స్థానిక విజయరాంపురం గ్రామానికి చెందిన పి.శంకరరావు, ఇందు దంపతులు ఆదివారం నాడు వారి కుమార్తె జన్మదినోత్స వం సందర్భంగా శాశ్వత అన్నదాన పథకం కోసం విరాళంగా అందజేశారు. ఈ మేరకు వృద్ధాశ్రమ నిర్వాహకులు కోట్ల లక్ష్మణరావుకు నగదుని అందజేశారు.

emtpy file:Layout 1 1/1/02 8:35 AM Page 1



# కోడి రామ్మూర్తి స్టేడియంకి పూర్వ వైభవం తీసుకువస్తాం

## క్రీడలతో అత్యున్నత శిఖరాలు అధిరోహించవచ్చు -స్పోర్ట్స్ అథారిటీస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ అనిమిని రావినాయుడు -త్వరలోనే క్రీడాకారులకు స్టేడియం అందుబాటులోకి తెస్తాం : శాసనసభ్యులు గొండు శంకర్




శ్రీకాకుళం, నవంబర్ 3, ప్రభాతవార్త

నగరంలో ఉన్న కోడి రామ్మూర్తి స్టేడియంకు పూర్వ వైభవం తీసుకు వస్తామని రాష్ట్ర క్రీడల శాఖ చైర్మన్ అనిమిని రావినాయుడు అన్నారు. శాప్ చైర్మన్‌గా ఎన్నికైన తర్వాత మొదటిసారిగా ఆదివారం జిల్లా పర్యటనకు విచ్చేసారు. స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మీడియా సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ ప్రతీ నియోజకవర్గంలోనూ క్రీడా వికాశ కేంద్రాలు ఉన్నాయని, వారికి అక్కడే అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. గ్రామస్థాయి నుంచి క్రీడాకారులను జాతీయ క్రీడల్లో పాల్గొనేలా శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు క్రీడల పట్ల ఆసక్తి ఉందని, రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్ చేయాలనే ఆలోచన ఉన్నట్టు చెప్పారు. రాష్ట్రంలో నుంచి క్రీడాకారులు ఒలింపిక్స్ లో పాల్గొనేలా కృషి చేస్తామని చైర్మన్ తెలిపారు. క్రీడాకారులకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని అన్నారు. ప్రభుత్వం, శాప్, విద్యాశాఖల సమన్వయంతో అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేసేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కోడి రామ్మూర్తి స్టేడియంను మల్టీ పర్పస్ స్టేడియంను చేయాలని నిర్ణయించడం జరిగిందని, పనులు కూడా 90 శాతం పూర్తయ్యాయని కానీ గత ప్రభుత్వం పనులను ఆపేయడంతో స్టేడియం నిర్మాణం ఆగిపోయిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలోని క్రీడా స్టేడియంలపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. కోడి రామ్మూర్తి స్టేడియంను మల్టీ పర్పస్ స్టేడియంగా అన్ని సౌకర్యాలతో త్వరలోనే తీర్చిదిద్దుతామని వివరించారు. స్థానిక శాసనసభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎంతో ప్రాముఖ్యత కలిగిన కోడి రామ్మూర్తి స్టేడియంను పూర్తిగా విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శ్రీకాకుళం పర్యటనకు వచ్చినప్పుడు స్టేడియం గురించి ప్రస్తావించడం జరిగిందని, ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి నిధులు విడుదలకు హామీ ఇచ్చారని తెలిపారు. టెండర్లను పిలవడం జరిగిందన్నారు. టెండర్లు ఫైనల్ అయిన తర్వాత పనులు మొదలుపెట్టి సాధ్యమైనంత త్వరగా స్టేడియంను అందుబాటులోకి తీసుకు రావడం జరుగుతుందన్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు, జిల్లా కలెక్టర్ సహకారంతో జిల్లా అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని శాసనసభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# డిఆర్‌హెచ్‌పి దాఖలు చేసిన బ్రిగేడ్ హోటల్ వెంచర్స్

అరసవిల్లి, నవంబర్ 3, ప్రభాతవార్త

బ్రిగేడ్ హోటల్ వెంచర్స్ లిమిటెడ్ మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా సెబి వద్ద తన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ దాఖలు చేసింది. కంపెనీ యొక్క ప్రారంభ పబ్లిక్ ఆఫర్‌లో ఒక్కొక్కటి రూ.10 ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేర్ల యొక్క తాజా ఇష్యూ రూ.900 కోట్ల వరకు ఉంటుంది. బ్రిగేడ్ హోటల్ వెంచర్స్ లిమిటెడ్ అనేది భారతదేశంలోని ప్రధాన నగరాల్లో ప్రధానంగా దక్షిణ భారతదేశంలోని హోటళ్ల యజమాని మరియు డెవలపర్. దక్షిణ భారతదేశంలో (కేరళ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, మరియు కేంద్రపాలిత ప్రాంతాలైన లక్షద్వీప్, అండమాన్ మరియు నికోబార్ దీవులు మరియు పాండిచ్చేరితో కూడిన) గొలుసు అనుబంధ హోటళ్లు మరియు గదులకు రెండవ అతిపెద్ద యజమానులు జేఎం ఫైనాన్షియల్ లిమిటెడ్, ఐసిఐసిఐ సెక్యూరిటీస్‌లిమిటెడ్ ఈ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా ఉన్నాయి.

# మురుగునీటి శుద్ధి ప్లాంట్లు ఏర్పాటుకు భూసమీకరణకు కేటాయించిన 25కోట్లు ఏమైనట్లు?



రాజాం, నవంబర్ 3, ప్రభాతవార్త

ప్రజా ఆరోగ్య పరిరక్షణలో భాగంగా రాజాం మున్సిపాలిటీ పరిధిలో 10మురుగునీటి శుద్ధి ప్లాంట్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు మూడు మురుగునీటి శుద్ధి ప్లాంట్లును (ఎస్‌టిపి) ఏడు నేచరల్ నీటి శుద్ధిప్లాంట్లు (ఎన్ఎస్‌టిపి) ఏర్పాట్లుకు సర్వే చేసింది. వాటి నిర్మాణ భూసేకరణ కోసం అనువైన స్థలాలను ఎంపిక చేయడం కోసం 25 కోట్లు మంజూరు చేసింది. వాటి నిర్మాణ భూసేకరణ కోసం అనువైన స్థలాలను ఎంపిక చేయడం కోసం 25 కోట్లు మంజూరు చేసింది. వాటి నిర్వహణ బాధ్యతలను రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు అప్పజెప్పింది. మరియు వీటి కోసం ఒక ప్రత్యేక అధికారిని కూడా నియమించింది. అయితే ప్రభుత్వం వీటి ఏర్పాట్లుకు అనువైన భూమిని గుర్తించింది. ఆ గుర్తించిన భూములు భూయజమానులకు చెందిన జిరాయితీ కావడంతో వాటి విలువ లక్షల్లో ఉండడంతో ఆ భూములను యజమానులు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు. అయితే వీటి నిర్వహణకు స్థానికంగా ప్రభుత్వ భూములను గుర్తించాలి. లేనియెడల ప్రైవేటు వ్యక్తుల నుంచి భూములు కొనుగోలు చేసి ఏర్పాట్లు చేయాలి. స్థానిక మున్సిపాలిటీలో వాసవి నగర్ సర్వే నెంబర్ 24లో 7లో 1.60 ఎకరాలు, సంత మార్కెట్ సర్వే నెంబర్ 190లో 1.2లో 60 సెంట్లు, మెంటిపేట చెరువు సమీపంలో సర్వేనెంబర్ 105లో 2 సెంట్లు, సారధి రోడ్‌లో సర్వేనెంబర్ 79లో 3లో 28 సెంట్లు, శ్రీకాకుళం రోడ్డు సర్వే నెంబర్ 44లో 37 సెంట్లు, గోపాలపురం సర్వే నెంబర్ 132లోని 19లో 8 సెంట్లు, పొనుగుటవలస సర్వే నెంబర్లు 124లో 28లో 8 సెంట్లు, బుచ్చెంపేట సర్వే నెంబర్ 67లో 9 సెంట్లు, వస్త్రపురి కాలనీ సర్వే నెంబర్ 59లో 7 సెంట్లు, కొత్తవలస సర్వే నెంబర్ 53లో 8సెంట్లు అవసరమని అధికార యంత్రాంగం గుర్తించింది. అయితే వీటి నిర్వహణ కోసం అలాగే భూసేకరణ కోసం స్వచ్ఛభారత్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం రెండేళ్ల క్రితం 25 కోట్లు మంజూరు చేసింది. అలా కేటాయించిన నిధులతో ప్రైవేట్ వ్యక్తుల నుంచి భూమిని కొనుగోలు చేసి వాటి నిర్మాణాలు చేపట్టాలి. అయితే ఆ భూములను కొనుగోలు చేసి శుద్ధ ప్లాంట్లును ఏర్పాటు చేయాలి. అయితే ఇంత వరకు ఎటువంటి పనులు జరగలేదు. వీటి నిర్వహణ భూసేకరణ కోసం కేటాయించిన 25 కోట్లు ఏమైనట్లు ఈ నిధులపై స్థానికంగా చర్చ జరగవల్సి ఉంది.

# లింగమూర్తిని పరామర్శించిన మాజీ కేంద్రమంత్రి



కోటబొమ్మాళి, నవంబర్ 3, ప్రభాతవార్త

కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దాట్ల లింగమూర్తి అనారోగ్యంతో బాధ పడుతుండడంతో కొత్తపేటలోని ఆయన స్వగృహంలో మాజీ కేంద్రమంత్రి, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు డాక్టర్ కిల్లి కృపారాణి, రామ్మోహన్‌నాయుడులు ఆదివారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని కాసేపు ముచ్చటించారు. వీరితో పాటు మండల పరిషత్ ఉపాధ్యక్షులు దుక్క రామకృష్ణ, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ షేక్ రాజు, మాజీ సర్పంచ్ గడ్డవలస నాగభూషణరావు, రమేష్, హరీష్ తదితరులు ఉన్నారు.



మండలంలో గల జలంత్రకోట, గోకర్ణపురం పంచాయతీల పరిధిలో గల ఎంజీఎన్ఆర్‌జీఎస్ నిధులతో చేపడుతున్న సీసీరోడ్డు పనులను ఎంపీడీఓ వి.తిరుమలరావు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామపంచాయతీల ఫీల్డ్ అసిస్టెంట్లు, పెద్దలు పాల్గొన్నారు.
ప్రభాతవార్త-కంచిలి

# మృతుల కుటుంబాలను పరామర్శించిన దువ్వాడ



కోటబొమ్మాళి, నవంబర్ 3, ప్రభాతవార్త

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పలువురు మృతుల కుటుంబాలను ఎమ్మెల్సీ, వైఎస్సార్‌సీపీ నాయకులు దువ్వాడ శ్రీనివాస్ ఆదివారం పరామర్శించారు. మండలం పట్టుపురం గ్రామానికి చెందిన బల్లి లక్ష్మినారాయణ కుటుంబానికి, సోమనాధపురం గ్రామానికి చెందిన పిట్ట వాసు కుటుంబానికి అలాగే కిష్టుపురం గ్రామానికి చెందిన కోనారి వరలక్ష్మి కుటుంబానికి ఆయన పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనతో పాటు కిష్టుపురం ఎంపీటీసీ బొడ్డు చెంచులు, తాటిపర్తి సర్పంచ్ లక్ష్మణ, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పంచరామాల క్షేత్ర దర్శనమునకు ఆర్టీసీ బస్సులు

ఆముదాలవలస, నవంబర్ 3, ప్రభాతవార్త

జిల్లాలో ఉన్న శివభక్తులకు ఏపీఎస్ ఆర్టీసీ వారు సువర్ణ అవకాశాన్ని కల్పించారు. ఇందులో భాగంగా పంచరామాలక్షేత్ర దర్శనంకు భక్తుల కోరిక మేరకు మూడో తేదీ నుంచి ఈ నెల 24 వరకు పంచరామ పుణ్యక్షేత్రాలను దర్శించి క్షేమంగా చేర్చబడునని ఏపీఎస్ ఆర్టీసీ 2వ డిపో మేనేజర్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు బయలుదేరి సోమవారం ఐదు పంచరామ పుణ్య క్షేత్రాల దర్శింపజేసి మంగళవారం ఉదయం 6గంటలకు శ్రీకాకుళం బస్టాండ్‌కు క్షేమంగా చేర్చబడతారని తెలిపారు. పంచరామాలు శ్రీఅమరేశ్వరస్వామి అమరావతి, శ్రీసోమేశ్వరస్వామి భీమవరం, శ్రీక్షీర రామలింగేశ్వరస్వామి పాలకొల్లు, శ్రీభీమేశ్వరస్వామి ద్రాక్షారాం, శ్రీకుమారరామ భీమేశ్వరస్వామి సామర్లకోట క్షేత్రాలను దర్శనం చేస్తే సకల శుభాలు కలుగుతాయని ఈ అవకాశాన్ని శివభక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు. బస్సు పూర్తిగా బుక్ చేసుకున్న వారి ఇంటి వద్దకే బస్సు పంపబడుతుందని అన్నారు. మనిషి ఒక్కింటికి సూపర్ లగ్జరీ రూ.2400, అల్ట్రా డీలక్స్ రూ.2350, ఎక్స్‌ప్రెస్ రూ.2000 చార్జీలుగా నిర్ణయించడం జరిగిందని అన్నారు. శ్రీకాకుళం బస్టాండ్ నందు ఆదివారం సాయంత్రం 4 గంటలకు బయలుదేరి మంగళవారం ఉదయం 6 గంటలకు శ్రీకాకుళం బస్టాండ్‌కు క్షేమంగా చేర్చబడునని తెలిపారు. అలాగే పంబా నది తీరాన వెలసిన శబరిగిరి యాత్రకు శ్రీకాకుళం బయలుదేరి విజయవాడ, మేల్ మరవత్తు రూ.ఎరుమేలి, పంబ, స్వామి సన్నిధానంకు ఏపీఎస్‌ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పించడం జరిగిందని అయ్యప్ప భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. భక్తులు కోరిన విధంగా కూడా ప్రత్యేక ప్యాకేజీలు ఇవ్వబడునని ఆన్‌లైన్ బుకింగ్ కూడా చేసుకోవచ్చని అలాగే మరిన్ని వివరాల కోసం 7382922647, 7382917289 నెంబర్లుకు సంప్రదించాలని కోరారు.

# గణిత మండల స్థాయి ప్రతిభా పరీక్షకు విశేష స్పందన



కొత్తూరు, నవంబర్ 3, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం గణిత ఉపాధ్యాయుల వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయిలో టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ మండలస్థాయి టాలెంట్ టెస్ట్‌కు పాఠశాల స్థాయిలో ప్రతిభ కనబర్చిన ప్రతి తరగతి నుంచి ఆరుగురు విద్యార్థులు చొప్పున హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు మెట్టూరు, కుంటిభద్ర, నివగాం, మాతల, కడుము, ప్రభుత్వ ఉన్నత పాఠశాల కొత్తూరు, కేజీబీవీ కొత్తూరు మరియు ప్రాథమికోన్నత పాఠశాల బలదకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పరీక్షను మండల విద్యాశాఖ అధికారి ఎన్.శ్రీనివాసరావు మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మెట్టూరు ప్రధానోపాధ్యాయులు డి.లక్ష్మీనరసింహం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.గోవిందరావులు ప్రారంభించారు. ఈ పరీక్షకు 10వ తరగతి నుంచి 55, 9వ తరగతి నుంచి 48 మరియు 8వ తరగతి నుంచి 48 మొత్తం 140 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని గణిత ఉపాధ్యాయులు వేదిక కోఆర్డినేటర్ దండు ప్రకాశరావు తెలిపారు. ఈపరీక్షల్లో మండలంలోని గణిత ఉపాధ్యాయులు బాలరాజు మహంతి, ఎల్.గోవర్ధనరావు, జె.తిరుపతిరావు, ఎం.కొండయ్య, కె.మాధవరావు, జి.భాస్కరరావు, టి.కళావతి, పి.రామరాజు,కె.మల్లికార్జునరావు, ఎం.శాంతారావు, పి.రామచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యం ఫుల్... లక్ష్యాలు నిల్

## అటవీ ఉత్పత్తులు కొనుగోలుకు చేతులెత్తేసిన జీసీసీ -రెగ్యులర్ డీఎం లేక కొరవడిన పర్యవేక్షణ



సీతంపేట, నవంబర్ 3, ప్రభాతవార్త

గిరిజనులు సేకరిస్తున్న అటవీ ఉత్పత్తులను కొనుగోలు చేయడానికి జీసీసి పెద్దఎత్తున లక్ష్యాలు నిర్దేశించినప్పటికి కొనుగోళ్లు మాత్రం అధికారులు చేతులెత్తేశారు. సీతంపేట డివిజనల్‌పరిధిలో 57 డిఆర్ డిపోలు ఉన్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 65 లక్షల రూపాయల విలువ గల అటవీ ఉత్పత్తులను కొనుగోలు చేయడానికి లక్ష్యాలు నిర్దేశించినప్పటికి 9 నెలలు కావస్తున్న ఇంత వరకు రూపాయి విలువ చేసే అటవీ ఉత్పత్తులను కొనుగోలు చేయని పరిస్థితి నెలకొంది. వాస్తవానికి జీసీసీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు చేయకపోయినప్పటికీ ప్రతి ఏడాది 52 కోట్ల రూపాయలు విలువ గల ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు లక్ష్యాలు తమ ఖాతాలో వేసుకునే పరిస్థితి నెలకొంది. డిఆర్ డిపోలో నిత్యవసర సరుకులు అమ్మకాలు రూ.3.28 కోట్లు లక్ష్యం విధించినప్పటికీ ఇప్పటి వరకు రూ.1.55 కోట్లు వ్యాపారం మాత్రమే చేపట్టారు. వాస్తవానికి పాతపట్నం, సీతంపేట బ్రాంచ్ నిర్వహణ బాధ్యతలు డివిజనల్ మేనేజర్ పర్యవేక్షించవల్సి ఉన్నా నెలలో నాలుగు రోజులు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. మిగతా సమయం జనరల్ మేనేజర్ బాధ్యతలను అధిక ప్రాధాన్యత కల్పించడం వలన లక్ష్యాలు ఆశించిన స్థాయిలో చేరుకుని పరిస్థితి నెలకొంది. గతంలో జిసిసి సిబ్బందితో సమావేశాలు ఏర్పాటుచేసేవారు గడిచిన ఏడాదిన్నర కాలం నుంచి సమావేశాలు లేకపోవడం లక్ష్యాలపై దృష్టి పెట్టకపోవడం, జీసీసీ వ్యాపార లక్ష్యాలు మందగించాయని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పీఓ దృష్టి సారించి జీసీసీ ద్వారా గిరిజనులు సేకరిస్తున్న అటవీ ఉత్పత్తులను కొనుగోలు చేసి వారికి మద్దతు ధర కల్పించవల్సిన అవసరం ఉందని గిరిజన సంఘం నాయకులు కోరుతున్నారు.

# హెల్మెట్లు వాడండి... వాహనాలు నడపండి..



సీతంపేట, నవంబర్ 3, ప్రభాతవార్త

తరచూ రహదారి ప్రమాదాలు జరుగుతున్నాయని వీటిని దృష్టిలో పెట్టుకుని ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు తప్పనిసరిగా వినియోగించాలని దోనుబాయి ఎస్సై ఎస్.కె.మస్తాన్ స్పష్టం చేశారు. ఆదివారం పోలీస్‌స్టేషన్ నుంచి సచివాలయం వరకు బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఘాట్ రహదారులు, మలుపులు వద్ద రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వాహనదారులు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. మైనర్లుకు వాహనాలు ఇవ్వడం నేరమన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని అన్నారు. రహదారికి ఇరువైపులా పెరిగిపోయిన పిచ్చిమొక్కలను తొలగించడం జరిగిందని సీతంపేట ఎస్సై అమ్మనరావు తెలిపారు. కుసిమి జంక్షన్ నుంచి జెసిబితో జంగిల్ క్లియరెన్స్ చేయించడం జరిగిందన్నారు. వాహనదారులు మలుపులు వద్ద జాగ్రత్తలు పాటించాలన్నారు.



శ్రీకాకుళం వార్త

# మెట్టూరు బిట్-1లో సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న సిఐ



కొత్తూరు, నవంబర్ 3, ప్రభాతవార్త

మండలంలోని వంశధార నిర్వాసిత గ్రామ పంచాయతీ మెట్టూరు బిట్ 1 స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్, ఎస్సైలు చింతాడ ప్రసాద్, ఎం.ఎ. అహ్మద్‌ల ఆధ్వర్యంలో చట్టపరమైన పలు అంశాలపై బిట్ 1 గ్రామస్తులకు సర్పంచ్ అదపాకల శంకరరావు సమక్షంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రధానంగా ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, పేకాట, మత్తుపదార్ధాలు వాడకం వలన జరుగుతున్న అనర్ధాలపై ఇరువురు గ్రామస్తులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్ల బారిన పడి మోసపోవద్దని గుర్తు చేశారు. అలాగే మహిళలు అన్ని వేళలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే పేకాట రాయుళ్లకు ఈ సందర్భంగా హెచ్చరికలు జారీ చేశారు. పేకాట ఆడుతూ పట్టుబడితే ఎంతటి వారైనా విడిచిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ముఖ్యంగా యువత మత్తు పదార్ధాలకు బానిసై బంగారు జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాటుసారా త్రాగి ఆరోగ్యాన్ని, డబ్బును, పరువు మర్యాదలను పోగొట్టుకుంటున్నారని గుర్తుచేశారు. మద్యానికి బానిసలైన వారి కుటుంబాలు ఎన్నో రోడ్డున పడుతున్నాయని వివరించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అదపాకల శంకరరావు, కొత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చింతాడ ప్రసాద్, ఎస్సై ఎం.ఎ.అహ్మద్‌లతో పాటు సిబ్బంది, గ్రామపెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ రైడింగ్ చట్టరీత్యా నేరం : సిఐ మంగరాజు

కంచిలి, నవంబర్ 3, ప్రభాతవార్త



ట్రిపుల్ రైడింగ్ చేస్తే చట్టరీత్యా నేరమని సోంపేట సీఐ మంగరాజు అన్నారు. ఆదివారం సాయంత్రం సోంపేట సర్కిల్ కార్యాలయంలో కంచిలి విలేకర్లతో మాట్లాడారు. ద్విచక్ర వాహనంపై ట్రిపుల్ రైడింగ్, మైనర్ బాలబాలికలకు కుటుంబ సభ్యులు ద్విచక్ర వాహనాలు ఇచ్చినా కూడా చట్టరీత్యా నేరమని ఇలా చేస్తే 25వేల రూపాయలు అపరాధ రుసుం, తల్లిదండ్రులకు వాహనం ఇచ్చినందుకు చట్టరీత్యా చర్యలు తప్పవని అన్నారు. అలాగే రోడ్డుపై ఇష్టానుసారంగా వాహనాలు ఉంచకూడదని, పార్కింగ్ స్థలాల్లో ఉంచాలని ఆటో డ్రైవర్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సోంపేట ఎస్సై హైమావతి కూడా పాల్గొన్నారు.

# స్మశానవాటిక ప్రారంభించాలంటూ గ్రామస్తులు మొర



ఆముదాలవలస, నవంబర్ 3, ప్రభాతవార్త

సరుబుజ్జిలి మండలం విజయరాంపురం పంచా యతీ పరిధిలో గల కూన జమ్మన్నపేట గ్రామం లో ఉన్న స్మశానవాటికను గతంలో సుమారుగా రూ.14లక్షల ప్రభుత్వ నిధులతో నిర్మించారు. అయితే ఆ స్మశాన వాటికను నిర్మించి ఆరేళ్ల గడుస్తున్నా ప్రారంభించక పోవడంతో చెరువు పక్కనే మృతదేహాలు దహనం చేయాల్సి వస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి ఇప్పటికైనా స్మశానవాటికను వినియోగంలోకి తేవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# గిరిజనులకు బంగారు బాటలు : ఎమ్మెల్యే కూన రవికుమార్

బూర్జ, నవంబర్ 3, ప్రభాతవార్త



మారుమూల అటవీ ప్రాంతంలో నివాసం ఉంటూ దుర్భరమైన జీవితాన్ని అనుభవిస్తున్న గిరిజనులకు దారి కల్పించి బంగారు బాటలు వేయడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుందని ఆముదాలవలస నియోజకవర్గం ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. బూర్జ మండలం గోపదేవిపేట నుంచి బూర్జ మానుగూడ వరకు 90 లక్షలతో రోడ్డు నిర్మాణం జేజే రోడ్డు నుంచి అనంతగిరిపేట గ్రామం వరకు 64 లక్షలు బీటీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా స్పీకర్ తమ్మినేని సీతారాం వేసిన శంకుస్థాపన శిలాఫలకాలు దిష్టిబొమ్మల్లా మిగిలాయి. దీంతో ఈ ప్రాంతానికి చెందిన గిరిజనులు రహదారి కరువై తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.చివరికి నడిచి వెళ్లేందుకు కూడా వీల్లేని పరిస్థితి నెలకొంది. ప్రస్తుత ఎమ్మెల్యే రవికుమార్ గిరిజనుల దుస్థితిని గమనించి నిధులు మంజూరు చేయడంతో బీటీ రోడ్డు నిర్మాణానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఈ రెండు రోడ్ల నిర్మాణాలకు కూడా ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులకు, కాంట్రాక్టర్లుకు ఆయన ఆదేశించారు. ఈ రెండు గిరిజన గ్రామాలకు రోడ్డుతో పాటు తాగునీటి సమస్య వేదిస్తుందని, అలాగే పాఠశాల లేకపోవడంతో మదనాపురం జంక్షన్‌లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు ఆటోలో వెళ్లాల్సిన దుస్థితి నెలకొంటుందని స్థానిక సర్పంచ్ కొరికాన వెంకట శివసాయి సీతారామరాజు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లారు. మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ మాజీ జెడ్పీటీసీ అన్నెపు రామకృష్ణనాయుడు, సర్పంచ్ కొరికాన సీతారాంరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు పైడి సత్యప్రసాద్, పీరుకట్ల ప్రభాకరరావు, హనుమంతు గోపి మాస్టర్, దేవాడ శ్రీనివాసరావు, కత్తెర అశోక్‌కుమార్, టీడీపీ మండల ఉపాధ్యక్షుడు పిల్లా కన్నంనాయుడు, కృష్ణ, ఆర్అండ్‌బి ట్రైబల్ జేఈ నాగభూషణరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోనేరులో స్నానం కోసం దిగి ఈత రాక బాలుడు మృతి



రాజాం, నవంబర్ 3, ప్రభాతవార్త

రాజాం మండలం కంచరాం గ్రామా నికి చెందిన పుల్లేటికుర్తి భాస్కరరావు (13) అనే బాలుడు స్నేహితులతో కలిసి రాజీపేట గ్రామం దగ్గరలో రాజుగారి కోనేరులో స్నానం కోసం దిగి ఈత రాక ప్రమాదవశాత్తు మునిగిపోవడంతో అటుగా వెళ్తున్న వారు చూసి భాస్కరరావును బయటకు తీసి తన తల్లి కృష్ణవేణికి సమాచారం అందించగా, వెంటనే చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు చెప్పవడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ విషయంపై మృతుడు తల్లి కృష్ణవేణి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేయగా ఎఎస్సై పి.జనార్ధనరావు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వి.జి.నగర్‌లో కొత్తగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌కు మీటర్‌తో విద్యుత్ సరఫరా

రాజాం, నవంబర్ 3, ప్రభాతవార్త

రాజాం మున్సిపాలిటీ పరిధిలో శ్రీపోలిపల్లి పైడి తల్లమ్మ అమ్మవారి దేవాలయం వెనుక భాగంలో అడ్డుగోలుగా నిర్మాణం చేపట్టిన ఏడు షాపింగ్ కాంప్లెక్స్ విద్యుత్ మీటర్లు లేవు. అయితే ఈ ఏడు షాపింగ్ కాంప్లెక్స్‌లో ఉన్న కొన్ని షాపులను అద్దెకు ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. అందులో కొన్ని షాపులు దసరా నాటికి ప్రారంభోత్సవం కూడా జరిగాయి. ప్రారంభించిన షాపులకు కరెంటు మీటర్లు లేకపోవడంతో షాపుల యజమాని పాతమీటర్ల సహాయంతో విద్యుత్‌ను పంపిణీ చేయడం జరుగుతుంది. వీటిపై విద్యుత్ అధికారులు తెలిసి తెలియనట్లుగా వ్యవహరిస్తున్నారు. తక్షణమే అలాంటి షాపులపై కఠిన చర్యలు తీసుకుని ఆయా షాపు యజమానులపై కేసులు నమోదు చేయాలి.






# సబలెంక శుభారంభం

**ఢిల్లీ:** మహిళల టెన్నిస్ సంఘం (డబ్ల్యూటీఏ) ఫైనల్స్ టోర్నమెంట్‌లో ప్రపంచ నంబర్ వన్, బెలారస్‌కు చెందిన అరైనా సబలెంక శుభారంభం చేసింది. రియాద్‌లో జరిగిన తొలి రౌండ్ పోరులో సబలెంక 6-3, 6-4తో చైనా స్టార్, ఏడో సీడ్ జెంగ్ కిన్‌వెన్‌ను వరుస సెట్లలో ఓడించింది. రెండు సెట్లలోనూ టాప్ సీడ్ జోరుకు ఎదురే లేకుండా పోయింది. చైనా ప్రత్యర్థిపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన సబలెంక 1 గంటా 24 నిముషాల్లో మ్యాచ్‌ను గెలిచింది. నంబర్ వన్ ప్లేయర్ 3 ఏస్‌లు సంధించి ఒకే ఒక్క డబుల్ ఫాల్ట్ చేయగా, జెంగ్ కిన్‌వెన్ 4 డబుల్ ఫాల్ట్‌లు చేసింది. 8 ఏస్‌లు సంధించినప్పటికీ టాప్ సీడ్ జోరుకు చతికిల పడింది. ఓవరాల్‌గా వీళ్లిద్దరూ ముఖాముఖంగా తలపడిన ఐదు సార్లు కూడా బెలారస్ స్టారే విజయం సాధించింది. ఈ ఏడాదే నాలుగు సార్లు చైనా ప్రత్యర్థిని ఓడించింది. ఈ సీజన్‌లో ఆస్ట్రేలియా ఓపెన్ ఫైనల్లో విన్‌వెన్‌ను ఓడించి గ్రాండ్ స్లామ్ గెలిచిన సబలెంక యూఎస్ ఓపెన్ క్వార్టర్ ఫైనల్లో చైనా ప్లేయర్‌కు ఇంటిదారి చూపింది. ఇటీవల సొంతగడ్డ వూహాన్‌లోనూ కిన్‌వెన్‌కు సబలెంక చేతిలో నిరాశే ఎదురైంది. ఈ గ్రూప్‌లోని తర్వాతి రెండు మ్యాచ్‌లలో జాస్మిన్ పావొలిని, ఎలెనా రైబాకీనాలపై గెలిస్తే సబలెంక వరల్డ్ నంబర్ వన్ స్థానానికి ఎలాంటి ఢోకా ఉండదు.





# తొలి టెస్టులో భారత్‌పై ఆస్ట్రేలియా విజయం

**ఢిల్లీ:** ఆస్ట్రేలియా టూర్‌ను భారత్-ఎ జట్టు ఓటమితో ఆరంభించింది. మెకే వేదికగా ఆస్ట్రేలియా-ఎ జట్టుతో జరిగిన తొలి అనధికారిక టెస్టులో 7 వికెట్ల తేడాతో టీమిండియా పరాజయం పాలైంది. 225 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా కేవలం 3 వికెట్లను మాత్రమే కోల్పోయి ఛేదించింది. ఆస్ట్రేలియా బ్యాటర్లలో కెప్టెన్ మెక్‌స్వీనీ 88 పరుగులు, బ్యూ వెబ్‌స్టర్ 61 పరుగులతో అర్ధ సెంచరీ చేసి అజేయంగా నిలిచి మ్యాచ్‌ను ఫినిష్ చేశారు. భారత్ బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ, మానవ్ సుత్తార్, ముఖేష్ కుమార్ తలా వికెట్ మాత్రమే సాధించారు. ఇక సెకండ్ ఇన్నింగ్స్‌ల భారత్-ఎ జట్టు 100 ఓవర్లలో 312 పరుగులకు ఆలౌట్ అయింది. సాయి సుదర్శన్ 200 బంతుల్లో 103 పరుగులు, 9 ఫోర్లు చేసి అద్భుతమైన సెంచరీతో చెలరేగాడు. అలాగే దేవదత్ పడిక్కల్ 199 బంతుల్లో 88 పరుగులు, 6 ఫోర్లుతో రాణించాడు. వీరిద్దరూ క్రీజులో ఉన్నప్పుడు భారత్-ఎ 2 వికెట్లు నష్టానికి 226 పరుగులతో పటిష్ట స్థితిలో కనిపించింది. కానీ ఆ తర్వాత లోయార్డర్ బ్యాటర్లు చేతులెత్తేయడంతో ఆస్ట్రేలియా ముందు భారత్ భారీ స్కోర్‌ను ఉంచ లేకపోయింది. అంతకు ముందు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 107 పరుగులకు ఆలౌట్ కాగా, ఆస్ట్రేలియా జట్టు 195 పరుగులు చేసింది. ఇక ఇరు జట్ల మధ్య రెండో అనధికారిక టెస్టు ఈ నెల 7వ తేదీన మెల్‌బోర్న్ వేదికగా ప్రారంభం కానుంది.

## ఇండియన్ సూపర్ లీగ్‌లో..

# గోవా ఫుట్‌బాల్ క్లబ్ గెలుపు

### బెంగళూరు క్లబ్‌కు భంగపాటు

**ఢిల్లీ:** ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్‌ఎల్)లో తిరుగులేని ఆధిక్యం ప్రదర్శిస్తున్న బెంగుళూరు ఫుట్‌బాల్ క్లబ్‌కు భంగపాటు ఎదురైంది. ఐఎస్‌ఎల్-2024 సీజనులో భాగంగా మార్గవ్‌లో జరుగుతున్న ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో ఓటమి లేకుండా సాగుతున్న బెంగుళూరు జట్టు 0-3తో గోవా ఫుట్‌బాల్ క్లబ్ చేతిలో ఘోర పరాజయం పాలైంది. సీజనులో రెండో విజయం నమోదు చేసుకున్న గోవా జట్టు తరపున అర్మాండో సాడికు 63వ నిముషంలోను, బ్రిసన్ ఫెర్నాండెస్ 72వ నిముషంలోను, డెజాన్ డ్రాజిక్ 90+3వ నిముషంలో తలా ఒక గోల్ చేశారు. భారత్ జాతీయ ఫుట్‌బాల్ జట్టు కోచ్ మనోలో మార్క్వెజ్ శిక్షణలో బరిలోకి దిగిన గోవా ఫుట్‌బాల్ క్లబ్ జట్టు మ్యాచ్‌పై సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శించింది. నిర్ణీత సమయంలో గోవా 19 షాట్లు ఆడగా, బెంగుళూరు బుల్స్ 8 షాట్లు ఆడింది. లక్ష్యంపైకి 5 షాట్లు సంధించిన గోవా ఫుట్‌బాల్ క్లబ్ జట్టు అందులో మూడింటిని గోల్ పోస్ట్‌లోకి పంపించింది. కాగా ఇప్పటి వరకూ 7 మ్యాచ్‌లు ఆడిన బెంగుళూరు ఫుట్‌బాల్ క్లబ్ జట్టు అందులో 5 విజయాలు, ఒక పరాజయం, ఒక డ్రాతో 16 పాయింట్లు ఖాతాలో వేసుకుని పట్టిక అగ్ర స్థానంలో కొనసాగుతోంది. మరోవైపు 7 మ్యాచ్‌ల్లో 2 విజయాలు, 2 పరాజయాలు, 3 డ్రాలు నమోదు చేసుకున్న గోవా ఫుట్‌బాల్ క్లబ్ జట్టు 9 పాయింట్లతో పట్టికలో 5వ స్థానంలో కొనసాగుతోంది.






## టీమిండియాకు ఘోర పరాభవం

# సొంత గడ్డపై వైట్‌వాష్

### సిరీస్‌ను 3-0తో దక్కించుకున్న న్యూజిలాండ్

**ఢిల్లీ:** సొంత గడ్డపై టీమిండియా ఘోర పరాభవాన్ని మూటగట్టుకుంది. న్యూజిలాండ్‌తో మూడో టెస్టులోనూ ఓడి స్వదేశంలో జరిగిన టెస్టుల్లో తొలిసారి వైట్‌వాష్‌కు గురైంది. న్యూజిలాండ్ నిర్దేశించిన 147 పరుగుల లక్ష్య ఛేదనలో భారత్ 121 పరుగులకే కుప్పకూలింది. రిషబ్ పంత్ 64 పరుగులు చేయడం మినహా మిగిలిన వారు ఎవరూ రాణించ లేదు. దీంతో భారత్ 25 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. న్యూజిలాండ్ బౌలర్లలో అజాజ్ పటేల్ 6 వికెట్లు, గ్లెన్ ఫిలిప్ 3 వికెట్లు, మ్యాట్ హెన్రీ 1 వికెట్ పడగొట్టారు. కాగా తొలి రెండు మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించిన న్యూజిలాండ్ 3-0తో ఈ సిరీస్‌ను దక్కించుకుంది. కాగా లక్ష్యం చిన్నదే అయినప్పటికీ పిచ్ పూర్తిగా బౌలర్లకు సహకరించడం వల్ల పరుగులు రావడం కష్టమైంది. ఇన్నింగ్స్ ప్రారంభంలో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ 11 పరుగులు, 2 ఫోర్లు బాది ఊపు మీద కనిపించాడు. ఇక బౌలర్లను ఒత్తిడిలోకి నెట్టే క్రమంలో భారీ షాట్‌కు ప్రయత్నింఇ క్యాచౌట్‌గా వెనుదిరిగాడు. దీంతో 13 పరుగులకే భారత్ తొలి వికెట్‌ను కోల్పోయింది. తర్వాత శుభ్‌మన్ గిల్ 1 బంతిని అంచనా వేయడంలో విఫలమై క్లీన్ బౌల్డ్ అయ్యాడు. కాసేపటికే స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ 1 పరుగు, యశస్వి జైస్వాల్ 5 పరుగులు, సర్ఫరాజ్ ఖాన్ 1 పరుగు చేసి పెవిలియన్‌కు క్యూకట్టారు. దీంతో భారత్ 29 పరుగులకే 5 వికెట్లు కోల్పోయింది.



ఈ సమయంలో పీకల్లోతు కష్టాల్లో ఉన్న టీమిండియాను రిషబ్ పంత్ ఆదుకున్నాడు. జడేజా 64 పరుగులతో కలసి 42 పరుగుల విలువైన భాగస్వామ్యం నిర్మించాడు. దీంతో భారతన కోలుకుందని అనిపించింది. కానీ అజాజ్ పటేల్ బౌలింగ్‌లో జడ్డూ ఔటయ్యాడు. ఆ తర్వాత కాసేపటికి రిషబ్ పంత్ కూడా పెవిలియన్ చేరాడు. ఇక పంత్ ఔటయ్యాక టీమిండియా వికెట్లు టపటపా కూలాయి. దీంతో భారత్ తొలిసారి స్వదేశంలో టెస్టు సిరీస్‌లో వైట్‌వాష్‌కు గురైంది. అంతకు ముందు 9 వికెట్ల నష్టానికి 171 పరుగులతో మూడోరోజు ప్రారంభించిన న్యూజిలాండ్ మరో3 పరుగులకే ఆఖరి వికెట్‌ను కూడా కోల్పోయింది. రెండో ఇన్నింగ్స్‌లో విల్ యంగ్ 51 పరుగులతో ఒక్కడే రాణించాడు. డేవన్ కాన్వే 22 పరుగులు, రచిన్ రవీంద్ర 4 పరుగులు, డారిల్ మిచెల్ 21 పరుగులు, టామ్ బ్లండెల్ 4 పరుగులు, గ్లెన్ ఫిలిప్ 26 పరుగులు, ఇష్ సోథి 8 పరుగులు, మ్యాట్ హెన్రీ 10 పరుగులు చేసి తేలిపోయారు. టీమిండియా బౌలర్లలో జడేజా 5 వికెట్లు, అశ్విన్ 3 వికెట్లు, వాషింగ్టన్ సుందర్, ఆకాశ్ దీప్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు.

# ఈ వారం మార్కెట్‌కు 5 ఐపిఒలు

**ముంబై, నవంబరు 3:** మార్కెట్ స్థితిగతులతో సంబంధం లేకుండా ప్రతివారం కొత్త ఐపిఒలు క్యూ కడుతూనే ఉన్నాయి. ఎన్నో అంచనాల మధ్య వస్తున్న కొన్ని ఐపిఒలు ఇన్వెస్టర్లకు చేదు అనుభవాన్ని మిగిలిస్తుంటే, కొన్ని చిన్న కంపెనీలు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. వచ్చే వారం కూడా మరో 5 ఐపిఒలు ప్రైమరీ మార్కెట్లోకి వచ్చేందుకు సిద్ధమయ్యాయి. అందులో స్విగ్గీ సహా మరో నాలుగు మెయిన్ బోర్డు ఐపిఒలు కాగా, ఎన్ఎంఇ సెగ్మెంట్‌కు చెందిన ఐపిఒ ఒకటి ఉంది. ఆఫ్కాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఈ వారం స్టాక్ ఎక్చేంజీల్లో లిస్ట్ కానుంది. ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ స్విగ్గీ ఐపిఒ రూ.11,327 కోట్ల ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ నవంబరు 6 నుంచి 8 వరకు అందుబాటులో ఉంటుంది. ధరల శ్రేణిని రూ.371-390గా కంపెనీ నిర్ణయించింది. తాజా షేర్ల జారీ ద్వారా రూ.4,499 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా 17.5 కోట్ల షేర్లు కంపెనీ విక్రయించనుంది. ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను అనుబంధ సంస్థలు, టెక్నాలజీ, బ్రాండ్ ప్రమోషన్‌కు పెద్ద మొత్తంలో ఖర్చు చేయనుంది.

పునరుత్పాదక రంగానికి చెందిన ఆక్మే సోలార్ హోల్డింగ్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ నవంబరు 5న ప్రారంభమై 8న ముగియనుంది. ధరల శ్రేణిని రూ.275-389గా నిర్ణయించింది. తాజా షేర్ల జారీ ద్వారా రూ.2,395 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా రూ.505 కోట్లవిలువైన షేర్లు మొత్తం కలిపి రూ.2900 కోట్లు సమీకరించనుంది. ఐపిఒ నిధులను రుణాలు తిరిగి చెల్లింపుల కు, సాధా రణ కార్పొరేట్ అవసరాలకు కంపెనీ వినియోగించనుంది. ఆరోగ్య సేవల రంగంలో టెక్నాలజీ ఆధారిత సేవలందించే సాగిలిటీ ఇండియా ఐపిఒ రూ.2,107 కోట్లు మార్కెట్ల నుంచి సమీకరించనుంది. 5న సబ్‌స్క్రిప్షన్ ప్రారంభంకానుంది. ధరల శ్రేణిని రూ.28-30గా నిర్ణయించింది.

పూర్తి ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లను విక్రయించనున్నారు. ఇష్యూ వల్ల కంపెనీకి ఎలాంటి నిధులూ రావు. ప్రముఖ ప్రైవేటు బీమా సంస్థ నివా బుపా హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ రూ.2,200 కోట్లు సమీకరించాలనే లక్ష్యంతో 7న సబ్‌స్క్రిప్షన్‌కు వస్తోంది. 11న ముగుస్తుంది. రూ.800 కోట్లు తాజా షేర్ల జారీ ద్వారా రూ.1400 కోట్లు ఆఫర్ ఫర్ సేల్ రూపంలో సమీకరించనున్నారు. నాలుగు మెయిన్‌బోర్డు ఐపిఒలతో పాటు నీలమ్ లెనిన్స్ ఎస్ఎంఇ సెగ్మెంట్‌లో ఐపిఒకు రానుంది.




# జివిఎ లక్ష్యసాధనకు భారత్‌లో కొలువులు పెరగాలి

### గోల్డ్‌మ్యాన్‌శాక్స్ నివేదిక

**న్యూఢిల్లీ, నవంబరు 3:** భారత్‌లో స్థూలవిలువల జోడింపు (జివిఎ) పెరిగి 6.5శాతానికి రావాలన్న లక్ష్యం విధిస్తే 2025నుంచి 2030 వరకూ కూడా పది మిలియన్ల కొత్త ఉద్యోగాలు సృష్టించాల్సి ఉంటుందని గోల్డ్‌మ్యాన్‌శాక్స్ వెల్లడించింది. అలాగే సబ్సిడీతో కూడిన పక్కాగృహాలు, రియల్ ఎస్టేట్‌రంగానికి మేలు చేస్తాయని, 80శాతం కార్మికశక్తిని రియాల్టీ రంగమే వినియోగించుకుంటున్నదని, నిర్మాణరంగం పుంజుకుంటే ఉపాధి అవకాశాలు అవే పెరుగుతాయని గోల్డ్ మాన్ శాక్స్ అంచనావేసింది. ద్వితీయ, తృతీయశ్రేణి నగరాల్లో ఐటి హబ్‌లను ఏర్పాటుచేయడం ద్వారా గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు ఏర్పాటు చేసి వృత్తినైపుణ్యాలను పెంచాల్సి న అవసరం ఉందని అభిప్రాయపడింది. చిన్న నగరాల్లో వీటిని ఏర్పాటు చేయడం వల్ల ప్రథమ శ్రేణి అర్బన్ కేంద్రాలపై ఒత్తిడి తగ్గుతుందని, ఇప్పటివరకూ ఉపాధి అవకాశాలు లేని ప్రాంతాల్లోకూడా ఉపాధి లేదా ఉద్యోగావకాశాలు పెరుగుతాయని అంతర్జాతీయ రేటింగ్స్ సంస్థ అభిప్రాయపడింది. కార్మిక అనుసంధానిత ఉత్పత్తిరంగాలకు అంటే టెక్స్‌టైల్స్, ఫుడ్‌ప్రాసెసింగ్, ఫర్నిచర్ రంగాల్లో చేపట్టే కీలక కార్యాచరణతో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. తద్వారా తక్కువ, మధ్యస్థాయి నైపుణ్యాలున్న వర్కర్లకు కూడా ఉద్యోగాలు లభిస్తాయి. అలాగే ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకాలను మూలధన వ్యయం అధికంగా ఉన్న పరిశ్రమలకు అనుసంధానం కూడా చేయాలని, తద్వారాటెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్, టాయ్స్, తోళ్ల ఉత్పత్తులకు కూడా అందిస్తే ఆర్థిక వృద్ధి మరింత వేగవంతం అవుతుందని అంచనావేసింది. భారత్‌లో వాస్తవానికి 67శాతం ఉద్యోగాలు ఉత్పత్తి, కార్మిక అనుసంధానిత రంగాల్లోనే ఉన్నాయి. గడచిన రెండు దశాబ్దాల్లో భారత్ 19.6 కోట్ల ఉద్యోగాలను కల్పించినట్లు ప్రకటించింది. వీటిలో మూడింట రెండొంతులు గత దశాబ్దంలోనే జరిగాయని చెప్పింది. వ్యవసాయరంగం నుంచి నిర్మాణరంగం, సేవా రంగాలకు కార్మికులు ఎక్కువ వలసలు కూడా వెళ్లారు. మొత్తం ఉద్యోగాల్లో 13 శాతం నిర్మాణరంగంలోనే ఉన్నారు. అలాగే రియల్‌ఎస్టేట్, మౌలికవనరులు రంగంలో ఎక్కువ పెట్టుబడులు కూడా పెరుగుతాయని గోల్డ్‌మాన్‌శాక్స్ అంచనావేసింది. కార్మిక భాగస్వామ్యం 50నుంచి 2024నాటికి 60శాతానికి కూడా పెరిగింది. ఎక్కువగా మహిళా కార్మిక భాగస్వామ్యం పెరిగింది. మొత్తంగాచూస్తే స్థూల విలువల జోడింపు పెరగాలంటే అదనపు ఉపాధి అవకాశాలు తప్పనిసరి అని గోల్డ్‌మ్యాన్‌శాక్స్ అంచనా వేసింది.






# భారత్ ఆర్థికవృద్ధి 6.8%


### యుఎన్‌సిటాడ్ అంచనా

**ముంబయి, నవంబరు 3:** భారత్ ఆర్థిక వ్యవస్థ 2024 సంవత్సరంలో 6.8 శాతం వృద్ధి నమోదు చేస్తుందని ఐక్యరాజ్యసమితి వాణిజ్యం, అభివృద్ధి విభాగం గుర్తించింది. 2024లో వెలువరించిన తాజా వాణిజ్య వృద్ధి నివేదికలో భారత్ వివరాలను పొందుపరిచింది. ప్రస్తుతవిస్తరణ అనేది ప్రభుత్వ, ప్రైవేటు పెట్టుబడులు, వినియోగరంగంలో కూడా భారీ వ్యయాలు కనిపిస్తుండటంతో ఆర్థికవృద్ధి పెరిగే అవకాశాలున్నాయని, వీటికితోడు సేవలరంగ ఎగుమతులు కూడా భారీగా వృద్ధి చెందుతున్నందున ఆర్థికవృద్ధి 6.8శాతానికి చేరుతుందని వెల్లడించింది. వచ్చే ఏడాది ఇదే తీరుతో 6.3శాతం వరకూ వెళుతుందని కూడా అంచనావేసింది. ఆ తర్వాత ఉత్పత్తులను అనుసరించి వృద్ధి సూచీలు నమోదవుతాయని వెల్లడించింది. రసాయనాలు, ఫార్మాస్యూటికల్స్ వంటి వాటిలో వృద్ధినమోదవుతుంది. కరెంటుఖాతా లోటు కూడా కొంతమేర కుదించుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. శిలాజ ఇంధనాల దిగుమతి బిల్లులు కొంత మేర పెరిగే అవకాశం ఉందని అంచనా. ఇంధన వినియోగంలోనే ప్రపంచంలో మూడో అతిపెద్ద దేశంగా ఉన్న భారత్ దేశీయ శిలాజ. ఇంధనాలు, ద్రవరూప ఇంధనాలు సరఫరా కారణంగా ఆర్థికవృద్ధి పెరిగే అవకాశం ఉందని అంచనావేసింది. అలాగే ద్రవ్యోల్బణం కూడా ఈ ఏడాది చివరినాటికి నాలుగుశాతంగా ఉంటుందని రిజర్వ్‌బ్యాంకు అంచనాల అంచనాలకు అనుగుణంగానే ద్రవ్యోల్బణం ఉండవచ్చని కూడా యుఎన్‌సిటిఎడి(యుఎన్ సిటాడ్) అంచనావేసింది. తన బాండ్ల కొనుగోలుచేటును కూడా పునఃసమీక్షించి మానిటరీ పాలసీలో కొంత సరళీకృతవిధానాలు అంటే సడలింపులు ఇస్తే వృద్ధి మరింతగా పెరుగుతుందని, అంచనా వేసింది. గత ఏడాది భారత్ ఆర్థికవృద్ధి 7.7శాతంగా ఉంటుందని అంచనావేసింది. ఇటీవలి సంవత్సరానికి సంబంధించి జిడిపి వృద్ధిపరంగా ఆరుశాతంగా ఉంటుందని అలాగే ద్రవ్యోల్బణం నాలుగు శాతానికి మించి ఉండక పోవచ్చని యుఎన్‌సిటాడ్ అంచనా వేసింది.




# ఎన్ఎస్ఇ మొబైల్ యాప్ లాంచ్

**న్యూఢిల్లీ, నవంబరు 3:** నేషనల్ స్టాక్ ఎక్చేంజ్ మొబైల్ యాప్‌ను లాంచ్‌చేసింది. దీంతో పాటు తన వెబ్‌సైట్ సేవల్ని మరింత మెరుగుపర్చింది. ఇప్పటి వరకు కేవలం ఆంగ్లంలోనే అందుబాటులో ఉన్న వెబ్‌సైట్ సేవల్ని మరిన్ని భాషలకు విస్తరించింది. తెలుగు సహా11 ప్రాంతీయ భాషల్లోకి అందుబాటులోకి తెచ్చింది. దీంతో ఇన్వెస్టర్లు సులభంగా డేటాను యాక్సెస్ చేసే సదుపాయం లభించింది. ఎన్ఎస్ఇ మొబైల్ అప్లికేషన్‌ను ఆండ్రాయిడ్, ఐఫోన్ యూజర్లు యాక్సెస్ చేయొచ్చు. పెట్టు బడిదారులు సురక్షితమైన సమాచారాన్ని యాప్ ద్వారా సులభంగా తెలుసుకోవచ్చు. ఇందులోనే ఇండెక్స్ ఓవర్‌వ్యూలు, మార్కెట్ అప్‌డేట్లు, ట్రేడింగ్ వాల్యూమ్‌లు, నిఫ్టీ50 పర్‌ఫార్మెన్స్ ఇండికేటర్లు, స్టాక్ సెర్చ్ క్యాపబులిటీస్, కస్టమైజ్డ్ వాచ్‌లిస్ట్ ఇలా అనేక విషయాలు తెలుసుకోవచ్చు. దీంతో పాటు ఆప్షన్ ట్రేడింగ్‌కు సంబంధించిన కాల్స్, ఫుల్స్ లాంటి మొత్తం డేటా ఉంటుందని ఎన్ఎస్ఇ తెలిపింది. నేషనల్ స్టాక్ ఎక్చేంజ్ వెబ్‌సైట్‌లో తెలుగుతో పాటు అస్సాం, బెంగాలీ, కన్నడ, మలయాళం, ఒడియా, పంజాబీ, తమిళం, హిందీ, మరాఠీ, గుజరాత్ భాషల్లో అందుబాటులోకి వచ్చింది. వివిధ ప్రాంతాల్లోని పెట్టుబడిదారులకు ఎలాంటి భాషాపరమైన సమస్యలు ఎదురవ్వకుండా ఉండేందుకు ఈ మార్పులు సహాయపడనున్నాయి.




# 43% పెరిగిన మెటా ఇండియా నికరలాభాలు

**న్యూఢిల్లీ, నవంబరు 3:** ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా ఇండియా నికరలాభాలు 43శాతం పెరిగాయి. మెటా ఇండియా నికరలాభం 504.93 కోట్ల రూపాయలుగా ఉంది. ఇక రాబడులపరంగా చూస్తే 9.3శాతం పెరిగాయి. 3034.8 కోట్లుగా ఉన్నట్లు వెల్లడించింది. గత ఏడాది మెటా రాబడులు 2775.7 కరోట్లుగా మాత్రమే ఉన్నాయి. వ్యాపార ప్రకటనల ద్వారా రాబడులు 24శాతం పెరిగి 22,730.7 కోట్లకు చేరాయి. అదే గత ఏడాది 18,308 కోట్లు మాత్రమే ఆర్జించింది. ఇక గతేడాది రాబడుల గణాంకాలు 6120 కోట్లుగా ఉన్నాయి. మెటా ఇండియాకు వ్యాపార ప్రకటనల ఆదాయమే వెన్నెముక. 1817.5 కోట్లుగా ఉంది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, మెసెంజర్లలో కూడా వాణిజ్య ప్రకటనల రాబడులు పెరిగాయి. వీటికి అనుబంధంగా ఉన్న థర్డ్‌పార్టీ సైట్లు, మొబైల్ అప్లికేషన్లలో కూడా యాడ్స్ డిస్ప్లే పెరుగుతూ రాబడులు కూడా మాతృసంస్థకు పెంచాయి. ఇక రాయల్టీ చెల్లింపులు 95.1శాతం పెరిగి 17,887 కోట్లుగా ఉన్నాయి. మౌలికనవరులపరంగా కూడా 89శాతం పెరిగి 2922.2 కోట్లుగా ఉన్నట్లు మెటా సంస్థ ప్రకటించింది. అలాగే మెటా ఇండియాకు మొత్తం వ్యయాలు కూడా రెండుశాతం పెరిగాయి. 2349.6 కోట్లుగా ఉన్నాయి. గత ఏడాది మొత్తంగా చూస్తే 2294.3 కోట్లుగా ఉన్నట్లు కంపెనీ ప్రకటించింది. ఉద్యోగుల ప్రయోజనాలు చెల్లింపులు కూడా 7.8శాతం పెరిగి 476.2 కోట్లుగా ఉన్నాయి. భారత్‌లో మరింతగా విస్తరించేందుకు వీలుగా మెటా సంస్థ ఉద్యోగులకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.